

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

18-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 77 పేజీలు : 10+4 వెల : 6.50



అమిత్‌షా 23న తెలంగాణ రాక 2లో

తైవాన్ జలసంధిలో అమెరికా యుద్ధనౌక 5లో


## తెలంగాణ పల్లెల సత్తా

### 13 అవార్డులు అందజేసిన రాష్ట్రపతి ముర్ము

### నాలుగు విభాగాల్లో రాష్ట్రానికి మొదటిస్థానం

### పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి, కలెక్టర్లు, సర్పంచ్‌లు



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము నుండి ఉత్తమ గ్రామ పంచాయతి అవార్డులు అందుకుంటున్న తెలంగాణ సర్పంచ్‌లు. చిత్రంలో మంత్రి ఎరబ్రెల్లి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్17:** జాతీయ స్థాయిలో తెలంగాణ పల్లెలు సత్తా చాటాయి. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ 2023 సంవత్సరానికి ప్రకటించిన జాతీయ అవార్డులను ప్రధానం చేశారు. ఎంపికైన గ్రామ పంచాయతీలకు ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు 46 అవార్డులు ప్రకటించగా... అందులో తెలంగాణకు ఏకంగా 13 అవార్డులు లభించాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కల్లా అగ్రస్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచింది. రాష్ట్రానికి 8 అవార్డులు: దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ

### మన గ్రామాలు దేశంలోనే అత్యున్నతం: సిఎం కెసిఆర్

సతత్ వికాస్ పురస్కారాల్లో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు 27 అవార్డులు ప్రకటిస్తే అందులో ఏకంగా 8 అవార్డులు రాష్ట్రానికి దక్కడం విశేషం. మొత్తం 9 కేటగిరీలు ఉండగా అందులో 4 విభాగాల్లో రాష్ట్రానికి మొదటి స్థానం దక్కింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌతంపూర్, జనగా జిల్లా నెల్లుట్ల,మహబూబ్‌నగర్ జిల్లా కొంగట్‌పల్లి.... సూర్యపేట జిల్లా ఐపూర్, జోగులాంబ గద్వాల జిల్లా మాన్‌దొడ్డి,వికారాబాద్ జిల్లా చీమల్‌దర్రి పంచాయతీలు అవార్డులు దక్కించుకున్నాయి. అలాగే పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌పూర్,రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట,కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ≫2



అవార్డు అందుకుంటున్న కొనగట్టుపల్లి సర్పంచ్ మానస

## నిప్పుల కొలిమిలా సింగరేణి



### భగ్గుమంటున్న బొగ్గు గనులు

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న కార్మికులు


### రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** సింగరేణి కోల్ బెల్ట్ పరిధిలోని బొగ్గు గనులు భగ్గుమంటున్నాయి. రోజు రోజుకూ భానుడు ప్రతాపం పెరుగుతుండటంతో బొగ్గు గనులు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. అధిక ఉష్ణోగ్రతల నుండి కార్మికులను రక్షించేందుకు ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టడంలో సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. ఫలితంగా పనులు చేయలేక సింగరేణి కార్మికులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. బొగ్గు ఉత్పత్తి చేస్తున్న సమయంలో ఒక వైపు అధిక ఎండ వేడి, మరోవైపు కింది నుండి వచ్చే వేడితో సింగరేణి కార్మికులు వడదెబ్బకు గురవుతున్నారు. కొత్తగూడెం ఏరియాలోని బ్లాసింగ్ విభాగంలో పనిచేసే ఒక కార్మికుడు ఇటీవల వడదెబ్బకు గురయ్యారు. ఈ నెలలోనే సింగరేణి పరిధిలోని వివిధ ఓసీ బొగ్గు గనుల్లో ఉష్ణోగ్రతలు 42 నుండి 44 డిగ్రీల వరకూ నమోదవుతున్నాయి. ఇదేవిధంగా కొనసాగితే మే నెలలో బొగ్గును వెలికితీయడం సాధ్యం కాదని అంటున్నారు. సింగరేణి పరిధిలో 18 ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులుఉన్నాయి. మూసివేసిన అండర్ గ్రౌండ్‌లను కొన్ని ప్రాంతాల్లో ఓసీ గనులుగా మార్చారు. ఈగనుల్లో వేడి వాతావరణం మరింత ఎక్కువగా ఉండటంతో కార్మికులు ఇబ్బందులను ≫2

## చంచల్‌గూడ జైల్లో ప్రవీణ్, రాజశేఖర్ విచారణ

### టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) చంచల్‌గూడ జైల్లో వున్న ఇద్దరు కీలక నిందితులు ప్రవీణ్, రాజశేఖర్‌లను మొదటి రోజైన సోమవారం నాడు ఆరు గంటల పాటు సుదీర్ఘంగా విచారిం చింది. వీరిద్దరిని రెండు రోజుల పాటు విచారించేందుకు నాంపల్లి కోర్టు నుంచి అనుమతి పొందిన ఈడీ అధికారులు ఇందులో భాగంగా సోమవారం ఉదయం పదిగంటల సమయంలోనే చంచల్‌గూడ జైలుకు చేరుకున్నారు. అనంతరం జైలు అధికారులతో భేటీ అయి కోర్టు ఉత్తర్వులను వారికి చూపారు. దీని తరువాత జైల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓ గదిలో ప్రవీణ్, రాజశేఖర్‌లను ఈడీ అధికారులు విచారించారు. ఉదయం 11 గంటలకు మొదలైన ఈ విచారణ సాయంత్రం ఐదు గంటల వరకు సాగింది. మధ్యన అరగంట పాటు భోజన విరామం ఇచ్చారని సమాచారం. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో 40 లక్షల రూపాయలు చేతులు మారాయని ఈ కేసు ను విచారిస్తున్న సిట్ అధికారులు తేల్చిన సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో మనీలాండ రింగ్ కోణంలో ఈడీ అధికారులు విచా రణ చేబట్టి ప్రవీణ్, ≫2



## కరోనా తాజా కేసులు 9వేలు పైనే

### మరో 24 మందిమృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** భారత్‌లో కరోనా కేసులు గత 24 గంటల్లో స్వల్పంగా తగ్గాయి. 9111 కొత్తకేసులునమోదుకాగా 24 మంది చనిపోయారు. ముందురోజు 10, 093 కేసులతోపోలిస్తే కొంతమేర తగ్గాయి. ప్రస్తుతం క్రియాశీలకేసుల సంఖ్య 60, 313కి పెరిగింది. మొత్తం కరోనా కేసుల్లో క్రియాశీల కేసులు 0.13శాతంగా ఉన్నాయి. మరణాలు కూడా 24 మందిచనిపోవడంతో మొత్తంమృతుల సంఖ్య 5,31, 141కి పెరిగింది.గత 24 గంటల్లో 6313 మంది రోగులు రికవరీ అయ్యారు. మొత్తం రికవరీ రోగులు సంఖ్య 4.42కోట్లకు పెరిగాయి.జాతీయస్థాయిలో రికవరీరేటు 98. 68శాతంగా ఉంది. మరణాలు 1.19 శాతంగా ఉన్నట్లుఆరోగ్యశాఖప్రకటించింది. ఇక రోజువారి పాజిటివిటీ రేటు 8.40 శాతంగా ఉంది. వారం ప్రాతిపదికనచూస్తే 4.94శాతంగా ఉంది. 220.66 కోట్ల కరోనా టీకాలు వేసినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్‌లో వివరించింది.



## అవినాష్ ముందస్తు బెయిల్‌పై నేడు విచారణ

### సిబిఐ విచారణ కూడా నేటికి వాయిదా

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపై సిబిఐ విచారణ మరింత వేగం పుం జుకుంది. ఈ కేసులో ఆదివారం నాడు కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డిని అరెస్టు చేసినసిబిఐ ఇదే సమయంలో ఈ కేసులో సహ నిందితుడుగా అవి నాష్ రెడ్డిని పేర్కొనడంతో పాటు సోమవారం నాడు హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని ఆదేశించడం తెలిసిందే. అయితే సోమవారం ఉద యం నుంచి ఈ విషయంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇందులో మొదట అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయడంతో పాటు దీనిని అత్యవసరంగా విచారించేలా చూడాలని అభ్యర్థించారు. తన తండ్రి భాప్కర్ రెడ్డిని అరెస్టు చేసినట్లుగానే తనను కూడా విచారణ పేరిట పిలిచి అరెస్టు చేసే ప్రమాదం వుందని అవినాష్ రెడ్డి హైకోర్టును వేడుకున్నారు. ఇదే సమయంలో ఆయన సిబిఐ విచారణకు వెళ్లేందుకు రెడీ అయ్యారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో అవినాష్ రెడ్డి కోఠిలోని సిబిఐ కార్యాలయం వద్దకు వెళ్లగానే సిబిఐ అధికారుల నుంచి ఆయనకు వాట్సాప్‌లో మెసేజ్ వచ్చింది. మీ విచారణను మంగళవారానికి వాయిదా వేసినట్లు అందులో వుంది. మంగళవారం ఉదయం పదిన్నర గంటలకు విచారణకు రావాలని సిబిఐ అధికారులు కోరారు. దీంతో అవినాష్ రెడ్డి సిబిఐ కార్యాలయం నుంచి వెనుదిరిగారు. ఇదే సమయంలో అవినాష్ ≫2



సోమవారం ఎల్లారెడ్డిపేటలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కెటిఆర్

## మీ ఊళ్లకు వచ్చి పోడు పట్టాలిస్తాం

### ఇళ్లులేని పేదలకు గృహాలక్ష్మి మంజూరు: మంత్రి కెటిఆర్

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** స్వయం పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర మంత్రి కేటిఆర్ అన్నారు.“ ఏమావ నాటే మావ రాజ్” - మా తండాలో మా రాజ్యం అనే ఆదివాసీ గిరిజనుల దశాబ్దాల ఆకాంక్షను సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సోమవారం ఎల్లారెడ్డిపేట మండలం దూమాల గ్రామంలో బీరప్ప ఉత్సవాల్లో మంత్రి కేటిఆర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజన్నపేట గ్రామంలో రూ.33 లక్షలతో మన ఊరు మన బడి కార్యక్రమం కింద స్కూల్‌లలో అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాలు అభివృద్ధిపనులను ప్రారంభించారు. అదే గ్రామంలో రూ.37 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకుముందు కిష్టనాయక్ తండాలలో కొద్దిసేపు ఆగిన ≫2

## బిఆర్‌ఎస్‌తో కాంగ్రెస్ పొత్తులేదు

### పార్టీ నేతలకు స్పష్టం చేసిన రాహుల్

### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కలుసుకున్న నేతలు

### దళిత సిఎం అనే చర్చ కూడా లేదు: మాణిక్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్17:** శంషాబాద్ ఎయిర్ పోర్టులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో తెలంగాణ నేతలు భేటీ అయ్యారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఢిల్లీకి తిరిగి వెళ్లే సమయంలో సోమవారం సాయంత్రం రాహుల్ గాంధీ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. ఈ క్రమంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రాహుల్‌గాంధీతో టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఎఐసిసి కీలక నేతలు నదీమ్ జావిద్,రోహిత్ చౌదరి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీలు మధుయాష్కీగౌడ్, వి.హనుమంతరావు తదితరులు భేటీ అయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వ్యూహరచన కోసం మంతనాలు జరిపారు. వీరంతా దాదాపు అరగంట పాటు చర్చించారు. కర్ణాటకలో హుమనాబాద్ నుంచి నేరుగా శంషాబాద్‌లో దిగిన రాహుల్ గాంధీ రాష్ట్ర నేతలతో భేటీ తర్వాత సాయంత్రం 4-30 నిమిషాలకు విమానంలో తిరిగి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు అంశంపై రాహుల్ గాంధీ మరోసారి క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌తో పొత్తు ఎటువంటి పొత్తు ఉండబోదని, ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు సూచించినట్లు సమాచారం.బిజెపి కావాలనే దుష్ప్రచారం చేస్తూ లబ్ది పొందాలని చూస్తోందని పార్టీ నేతలకు చెప్పినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా,



శంషాబాద్ విమానాశ్రయంలో రాహుల్‌తో ఠాకరే, రేవంత్

రాహుల్‌తో భేటీ ముగిసిన తర్వాత రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్‌ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే కాంగ్రెస్ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణలో ఎవరితోనూ పొత్తులు ఉండబోవని రాహుల్ ఇప్పటికే స్పష్టం ఇచ్చిన విషయాన్ని ఠాక్రే గుర్తు చేశారు. పొత్తుల అంశంతో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పింది ఆయన వ్యక్తిగతమన్నారు. దళిత సిఎం అనే చర్చ కాంగ్రెస్‌లో ఎప్పుడూ జరగలేదని,హస్తం పార్టీ అన్ని వర్గాలను ఆదరిస్తుందని చెప్పారు. ఇటీవల పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ తక్కువేం చేయలేదని, ఆయనకు పార్టీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని, ఆయన పార్టీని ఎందుకు వీడారో చెప్పాల్సిన అవసరం ఉందని మాణిక్‌రావు వెల్లడించారు.

## షిండే ఔట్? అజిత్ ఇన్!



### మారుతున్న 'మహా' రాజకీయం!

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో అజిత్ చర్చలు?

### పోర్టుఫోలియోలు కూడా నిర్ణయమైనట్లు సమాచారం?

**ముంబయి, ఏప్రిల్ 17:** మహారాష్ట్రలో రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. తొలినాళ్లలో బిజెపితో చేతులు కలిపి డిప్యూటి సిఎంగా ప్రమాణంచేసిన ఎన్‌సిపి నేత అజిత్‌పవార్ ఇపుడు మళ్లీ తెరపైకి వచ్చారు.ఏక్‌నాథ్‌షిండే స్థానంలో అజిత్‌పవార్‌ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టబోతున్నారన్న వార్తలు ఇపుడు మహారాష్ట్రలో బలంగా వినిపిస్తున్నాయి. సుప్రీంకోర్టు ఫిరాయింపుల తీర్పు ఆధారంగా షిండేకు కొంత ప్రతికూలత ఎదురవుతుందని బిజెపి ముందుగానే అంచనావేస్తోంది. దీనికితోడు షిండే తిరుగుబాటుతోపాటు పార్టీపేరు, గుర్తు విల్లు బాణాన్ని తీసేసుకోవడం అనేది ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నది నిర్వివాదాంశం. ఈనేపథ్యంలో బిజెపి మహారాష్ట్రలో మరాఠా నేతకే మొగ్గుచూపించింది. అందువల్లనే ఇపుడు మళ్లీ శరద్‌పవార్‌ఫేరు తెరపైకి వచ్చింది. శరద్‌పవార్ సమ్మతిలేకుండా పార్టీని చీల్చేందుకు వీలులేదని అజిత్‌తో పార్టీ ఎమ్మెల్యేలు తెగేసి చెప్పినట్లు సమాచారం. ఎవరైనా సరే ఈతరుణంలో ఎంవిఎ కూటమిని వీడి బిజెపికి వెళితే అది రాజకీయ ఆతహత్యాసదృశమని, కేంద్ర ఏజెన్సీలకు భయపడి అటు వెళితే ఇడి, సిబిఐలవద్ద ఉన్న వీరి జాతకాల ఫైళ్లు దర్యాప్తుసంస్థల టేబుళ్లనుంచి గోడౌన్‌లలోకి వెళతాయని భావిస్తే అదిభ్రమ మాత్రమేనని పవార్ తెగేసి చెప్పినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా అజిత్‌పవార్‌కూడా తన వైఖరిని తెలియజేయడంతో పార్టీకి సంబంధం లేకుండా నీ వ్యక్తిగత నిర్ణయం అయితే తీసుకో అని సూచించారని దీనితో ఎమ్మెల్యేలు బిజెపి వైపునకు వెళితే అది పవార్‌జీ సమ్మతితో మాత్రమే జరగాలని పట్టుబడుతున్నట్లు తేలింది. అయితే ఈలోపే అజిత్‌పవార్, ప్రఫుల్‌పటేల్, పార్టీనాయకుడు సునీల్ తత్కారేలతో కలిసి ఛార్టర్డ్ విమానంలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాను కలిసి చర్చలుజరిపారని తెలుస్తోంది. అంతేకాకుండా చర్చలన్నీ కొలిక్కివచ్చి ఎవరెవరికి పోర్టుఫోలియోలు ≫2

## గురుకులాల్లోని జెఎల్, డిఎల్ పోస్టులకు దరఖాస్తులు

### నోటిఫికేషన్ జారీ

### ఇంటర్వ్యూకు 25 మార్కులు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లో 9231 పోస్టులకు ఈ నెల 6న రెసిడెన్షియల్ రిక్రూట్‌మెంట్ బోర్డు 9 నోటిఫికేషన్లను జారీచేయగా.. అందులో రెండు నోటిఫికేషన్లకు సంబంధించిన షెడ్యూల్‌తోపాటు.. పూర్తి నోటిఫికేషన్లను సోమవారం బోర్డు విడుదల చేసింది. జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల్లో జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్లు, ఫిజికల్ డైరక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి సోమవారం రెసిడెన్షియల్ రిక్రూట్‌మెంట్ బోర్డు షెడ్యూల్‌తోపాటు పూర్తి నోటిఫికేషన్‌ను జారీ చేసింది. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల ≫7

## ఎపి ప్రజలను నేనేమీ అనలేదు

### బిఅర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో: మంత్రి హరీష్‌రావు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** అంధ్రప్రదేశ్ ప్రజలను నేను అన్నది ఏమిలేదు కానీ అక్కడి కొందరు మంత్రులు, నాయకులు తనపై ఎగిరెగిరి పడుతున్నారని ఇది సరికాదని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సిద్దిపేట అర్బన్ మండల బిఅర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో అయన పాల్గొనే ముందు రంగధాంపల్లి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి మిట్టపల్లిలో బిఅర్‌ఎస్ జెండాను అవిష్కరించారు. అనంతరం అయన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ ఎపి ప్రజలను నేను ఒక్క మాట అనలేదు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మంచి పనులను మాత్రమే చెప్పానని స్పష్టం చేశారు. అంధ్ర నాయకులు ఉన్నది ఉన్నట్లు అంటే ఎందుకు ఉలుక్కి పడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న గొప్ప పనులు చేబితే తప్పేమిటని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవపట్టిస్తున్న అక్కడి నాయకుల విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. ఎపి మంత్రులు, నాయకులు చేతనైతే ప్రత్యేక హోదా కోసం..విశాఖ ఉక్కు కోసం పోరాటం చేయాలని పోలవరం పనులు ఎందుకు కావడం లేదని ప్రశ్నిస్తే తప్ప అన్నారు. పోలవరం తొందరగా పూర్తి చేసి కాళేశ్వరంలాగా నీళ్లు అందించాలన్నారు. ప్రజల పక్షాన మాట్లాడాను తప్ప..ఎపిపై తప్పుగా మాట్లాడలేదన్నారు. తెలంగాణ అభివృద్ధిలో చెమట చుక్కలు కార్చిన ప్రతి ఒక్కరూ మా బిడ్డలే అన్నానని ≫2





సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా నానాజి దేశముఖ్ పురస్కారం అందుకున్న ములుగు జిల్లా జడ్పీ చైర్మన్, కలెక్టర్

# ములుగు జిల్లాకు నానాజీ దేశముఖ్ పురస్కారం

## ఢిల్లీలో అవార్డు అందుకున్న జడ్పీ చైర్మన్, కలెక్టర్

## అవార్డుతో పాటు రూ.3 కోట్లు నగదు పారితోషికం

**ములుగు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** జాతీయ స్థాయిలో ములుగు జిల్లా పంచాయతీకి నానాజీ దేశముఖ్ సర్వోత్తం పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం అవార్డు దక్కింది. దీనితో దేశ రాజధాని ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి (స్థానిక సంస్థలు) కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి గిరిరాజ్ సింగ్ చేతుల మీదుగా పురస్కారంతో పాటు 3 కోట్లు నగదు పారితోషికం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు డీపీఓ వెంకయ్య, డిఎల్‌పిఓ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు. కాగా ములుగు జిల్లా పంచాయతీకి నానాజీ దేశముఖ్ సర్వోత్తం పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం దక్కడం పట్ల రాష్ట్ర స్త్రీ శిశు, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్ హర్షం వ్యక్తం చేశారు.

# నేనేమీ అనలేదు

≫ తెలిపారు. ఏపి ప్రజలు ఇక్కడ సెటిల్ అయితే చల్లగా ఉండండి..బాగుండాలని అని వ్యాఖ్యానించానని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని బాగున్నాయి ఇక్కడే ఉండండి అన్ననే తప్ప మరోటి అనలేదన్నారు. బిజెపి నాయకులకు బూతులపై ఉన్న ప్రేమ..రైతులపై ప్రజలపై లేదని మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు. బిజెపి పని ఎమ్మెల్యేలను కొనడం ప్రభుత్వాలను పడగొట్టడమే పనిగా పెట్టుకుంది ఇప్పటీ వరకు 8 రాష్ట్రాలలో ప్రభుత్వాలను కూల్చారని అగ్రహం వ్యక్తం చేశారు. గట్టిగా ప్రశ్నిస్తే ఈడీ, సీబీఐ సంస్థల చేత దాడులు చేయించడమే బిజెపి పని అన్నారు. 9 యేండ్ల బిజెపి పాలనలో ఏ ఒక్క మంచి పని చేయలేదని..ధరలు పెంచడం పథకాల్లో కోతలు పెట్టడం చార్జీల మోత మోగించడం ప్రభుత్వ రంగ సంస్థలను అదానికి అమ్మడం వారి పని అన్నారు. బిజెపి రైతుల అదాయం రెట్టింపు చేస్తా అని డీజిల్, పెట్రోల్ ధరలు రెట్టింపు చేసిందన్నారు. భూతద్దంలో పెట్టి వెతికిన బిజెపి చేసిన ఒక్క మంచి పని కనబడదన్నారు. బిజెపివీ అన్ని పడగొట్టే పనులు అయితే కెసిఆర్‌వి నిలబెట్టే పనులన్నారు. బిజెపి చెప్పేటివీ అన్ని అబద్దాలే తప్ప ఎం లేదన్నారు. జిల్లా అత్మీయ సమ్మేళనాల ఇంచార్జి,మాజీ ఎమ్మెల్సీ వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. సమ్మేళనంలో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# షిండే ఔట్? అజిత్ ఇన్!

≫ కేటాయింపువరకూ వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మహారాష్ట్రలో బిజెపి అత్యంత క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నది. ఉద్ధవ్‌థాకరేకు పాపులారిటీపెరుగుతోంది. ఆతని కుమారుడు ఆదిత్యథాకరేకు సైతం ప్రజల్లో పరపతి పెరుగుతోంది. పార్టీపేరు, గుర్తును షిండే చేజిక్కించుకోవడంతోనే వారిపై సానుభూతి పెరిగిపోతోందని తెలుస్తోంది. బిజెపి సర్వేప్రకారం ఎంవిఎకు ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 48 లోక్‌సభ స్థానాల్లో 33కు తగ్గకుండా వస్తాయని అంచనావేస్తున్నారు. మహారాష్ట్రలో పార్టీకి నష్టం జరగడానికి బిజెపి ఎంతమాత్రం సహించలేదు.

అందువల్లనే మరాఠా నేతను తెరపైకి తెచ్చింది. ఓటుబ్యాంకులో కూడా 35శాతం వారే ఉన్నందున ఇకపై మహారాష్ట్రలో మరాఠానేతకే పగ్గాలివ్వాలనిభావించింది. ఇందుకోసమే ఎన్‌సిపి నేత అజిత్‌పవార్‌ను మళ్లీ చేరదీసిందని సమాచారం. 35 లేదదా 40 మంది ఎమ్మెల్యేలను తెచ్చుకుంటే సీఎం పదవిని కట్టబెట్టడంతోపాటు కీలక పోర్టుఫోలియోలు కూడా ఇస్తామన్న ఆశలు కల్పించడంతో ఇపుడు మహారాష్ట్రలో షిండే వర్గానికి బిజెపియే ఎసరుపెడుతోందని తెలుస్తోంది. ఇపుడు షిండే వర్గం ఈ సంక్షోభాన్ని ఎలా ఎదుర్కొంటుదనేది అంతుబట్టని వ్యూహంగా మారుతోంది.

# నిప్పుల కొలిమిలా సింగరేణి

≫ ఎదుర్కొంటున్నారు. చాలా మంది కార్మికులు 50 ఏళ్లకు పైబడి వయస్సు ఉన్న వారే కావడంతో భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తట్టుకునే పరిస్థితి ఉండటం లేదు. ఎండాకాలంలో గనుల్లో వేడిమిని తగ్గించడానికి, కార్మికులు పనిచేసుకునేలా వాతావరణాన్ని కల్పించేందుకు యాజమాన్యం తీసుకోవాల్సిన చర్యలను గూర్చి గాలికివదిలేసినట్లు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బొగ్గు లక్ష్యాలు, అందుకు అనుగుణంగా ఉత్పత్తి పెంపుదలపై మాత్రమే దృష్టి సారిస్తున్న సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకునే సమయం లేకుండా పోయిందని విమర్శిస్తున్నారు. కోల్ బెల్ట్‌లో కంటే ఓపెన్ కాస్టుల్లో, పని ప్రదేశాలోనఅంతకన్నా ఎక్కువగా ఉష్ణోగ్రతలు ఉంటున్నాయి. ఓపెన్ కాస్ట్ గనుల్లో, పనిచేసే చోట్ల ఏసీ సౌకర్యంతో రెస్ట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని మైన్స్ సేఫ్టీ డైరక్టర్ జనరల్ ఆదేశాలు ఉన్నా దాన్ని పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ట్రిప్ కౌంటర్ల వద్ద కూలర్లు ఏర్పాటు చేయాలని అంటు న్నారు. కార్మికులతో పాటు, సర్ఫేస్‌లో పనిచేసే ఎలక్ట్రీషియన్‌లు, సర్వే స్టాఫ్, సెక్యూరిటీ సిబ్బంది కూడా ఎండలో మాడిపోతున్నారు. కంపెనీలో ఎక్కువగా చెక్ పోస్టులు ఐరన్‌తో సేసినవి కావడంతో పెరుగుతున్న ఉష్ణగ్రతలు, వడగాల్పులతో సెక్యూరిటీ సిబ్బంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వర్క్ షాప్ కార్మికుల్లో చాలామంది బయటకు వెళ్లిపనిచేయాల్సి ఉంది. ప్రస్తుతం ఓపెన్‌కాస్ట్ గనుల్లో పనిచేసే కార్మికులకు మాత్రమే మజ్జిగ,ఓఆర్‌ఎస్‌ప్యాకెట్లు అందుబాటులోఉంచింది. సెక్యూరిటీ గార్డులు, వర్క్‌షాప్ కార్మికులకు వాటినికూడా ఇవ్వడం లేదనిపలువురు వాపోతున్నారు.మరోపక్క పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఫస్ట్, సెకండ్ షిఫ్ట్ సమయాలను మార్చాలని కార్మికులు సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# తెలంగాణ పల్లెల సత్తా

≫ అవార్డులకు ఎంపిక అయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా ముఖ్రా-కే,రంగాడ్డి జిల్లా కన్హాతో పాటు మరికొన్ని గ్రామాలు అవార్డులను దక్కించుకున్నాయి. ఈ మేరకు రాష్ట్రపతి చేతుల మీదుగా సర్పంచ్‌లు,కలెక్టర్లు అవార్డులు అందుకున్నారు. మంత్రి ఎర్రబెల్లితో కలిసి వీరంతా అవార్డుల ప్రధానోత్సవంలో పాల్గొన్నారు. ములుగు జిల్లాకు నానాజీ దేశముఖ్ సర్వోత్తం పంచాయతీ సతత్ వికాస్ పురస్కారంలో రెండో స్థానంలో నిలిచింది. దేశంలో ప్రతి అంశంలోనూ అగ్రగామిగా నిలిచి, అత్యధిక అవార్డులు గెలుచుకున్న రాష్ట్రం తెలంగాణ, అత్యధిక అవార్డులు సాధించిన తెలంగాణను భారత రాష్ట్రపతి అభినందించారు. భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు తీసుకోవడం పట్ల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ వల్ల జరుగుతున్న పల్లె ప్రగతి అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ఎర్రబెల్లి వివరించారు.అవార్డులు అందుకున్న అధికారులు,ప్రజాప్ర తినిధులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అవార్డులు ఇచ్చిన కేంద్రానికి, రావడానికి కారణమైన సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్,హరీశ్‌రావులకు మత్రి కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు.

పచ్చదనం,పరిశుభ్రతతో పాటు పలు అభివృద్ధి ఇతివృత్తాలు (థీం) విభాగాల్లో తెలంగాణ పంచాయతీలు దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలిచిన నేపథ్యంలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఢిల్లీలో సోమవారం ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులు అందుకోవడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మొత్తం 46 ఉత్తమ అవార్డుల్లో 13 అవార్డులను తెలంగాణ రాష్ట్రమే కైవసం చేసుకోవడం మనందరికీ గర్వకారణమని సిఎం అన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాల్లో 9 థీం ఆధారిత విభాగాల్లో అవార్డుల ఎంపిక జరగగా, 8 విభాగాల్లో తెలంగాణ రాష్ట్రమే అవార్డులను సాధించడం విశేషమని సిఎం తెలిపారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 2.5 లక్షల గ్రామ పంచాయతీలు ఈ అవార్డుల కోసం పోటీ పడగా అందులో కేవలం 46 గ్రామాలు మాత్రమే అవార్డులు అవార్డులు దక్కించుకున్నాయని, ఇందులో 13 అవార్డులు తెలంగాణకే వచ్చినయి అంటే ప్రకటించిన మొత్తం జాతీయ అవార్డుల్లో 30శాతం తెలంగాణ రాష్ట్రమే కైవసం చేసుకున్నదని తెలిపారు.

ఈ 13 ర్యాంకుల్లోంచి కూడా 4 ఫస్ట్ ర్యాంకులు తెలంగాణకే రావడం గొప్ప విషయమని సిఎం కెసిఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో సోమవారం జరిగిన' పంచాయతీల ప్రోత్సాహకంపై జాతీయ సదస్సు-అవార్డుల ప్రధానోత్సవం' కార్యక్రమంలో ఈ జాతీయ ఉత్తమ అవార్డులను,భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకోవడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును, కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా,కమిషనర్ హనుమంతరావు ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీపీలు, జిల్లా పరిషత్ చైర్మన్లు, పంచాయితీరాజ్ శాఖ అధికారులను సిఎం కెసిఆర్ అభినందించారు. పల్లె ప్రగతి సహా గ్రామీణాభివృద్ధి దిశగా దేశానికే ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి కార్యాచరణకు ఈ అవార్డులు సాక్ష్యంగా నిలిచాయని సిఎం అన్నారు. పంచాయతీల అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ప్రతి అంశంలోనూ అగ్రగామిగా నిలిచి,అత్యధిక అవార్డులు గెలుచుకున్న స్ఫూర్తితో తెలంగాణ ఆదర్శంగా దేశవ్యాప్తంగా పల్లెల అభివృద్ధికోసం తమ కృషి కొనసాగుతుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

**అవార్డు గ్రహీతలకు తేనేటి విందు**

అవార్డు గ్రహీతలకు కేంద్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్,కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ తేనేటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి సునీల్‌కుమార్,ఇతర కేంద్ర,రాష్ట్ర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్టానికి చెందిన జాతీయ అవార్డు గ్రహీతలు,అధికారులు పాల్గొన్నారు.

# పోడు పట్టాలిస్తాం

≫ మంత్రి కేటిఆర్.. మహిళల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాకూరుపల్లి తండా గ్రామపంచాయతీ భవనం, తర్వాత రాచర్ల తిమ్మాపూర్‌లో వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాజన్నపేట, బాకురుపల్లి తండా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణలో 3,416 తండాలను గ్రామపంచాయతీలుగా చేసి 31 వేల మంది గిరిజనులను ప్రజాప్రతినిధులుగా చేసి పరిపాలనలో సీఎం కేసీఆర్ భాగస్వామ్యం చేశారన్నారు. నూతన గ్రామపంచాయతీలలో ఒక్కో గ్రామపంచాయతీ భవనాన్ని రూ.20 లక్షలతో నిర్మిస్తున్నామని తెలిపారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఆరు శాతం ఉన్న గిరిజనుల రిజర్వేషన్‌ను స్వరాష్ట్రంలో 10 శాతం పెంచామని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని పోడు భూములు, లావని భూములకు సంబంధించి విస్తృత అధ్యయనం చేసి అర్హులందరికీ పట్టాలను అందజేస్తామన్నారు. త్వరలోనే రాజన్న సిరిసిల్ల జిల్లాలో క్షేత్ర స్థాయికి వచ్చి పోడు భూములకు పట్టాలిచ్చే కార్యక్రమాలు చపడతామన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రెండెకరాలలో గిరిజన భవన్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్‌ను ఆహ్వానిస్తామని తెలిపారు. ఇండ్లులేని నిరుపేద కుటుంబాలు అందరికీ ప్రాధాన్యత క్రమంలో గృహాలక్ష్మి పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. సమైక్య రాష్ట్రంలో కరెంటు ఉంటే వార్త అని స్వరాష్ట్రంలో కరెంటు పోతే వార్త అయిందన్నారు. రైతుభీమా కార్యక్రమం తెలంగాణ మినహా ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. రైతు చనిపోతే భీమా ఇచ్చే ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఒక లక్ష మంది రైతు కుటుంబాలకు 5 వేల కోట్ల రూపాయలకు పైగా భీమా పరిహారం అందజేశామన్నారు. ఇవి ఆల్కటి పనులే అయితే ఇప్పటి వరకు 68 ఏళ్లలో అప్పటి ప్రభుత్వాలు ఎందుకు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. మనసున్న నాయకుడు సీఎం కేసీఆర్ కాబట్టే ఇన్ని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నారని తెలిపారు. రాజన్నపేట, బాకూరుపల్లి తండా గ్రామపంచాయతీలలో మురుగు కాలువల నిర్మాణం చేపడతామన్నారు. రాజన్నపేట గ్రామంలో కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలకు 90 కుట్టు మిషన్లను వారం రోజుల్లోగా అందజేస్తామని మంత్రి తెలిపారు. 2014 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఒక్క రాజన్నపేట గ్రామంలోనే 20 కోట్ల 38 లక్షల రూపాయల అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేశామన్నారు. దేశంలో ఉన్న ఆదర్శ గ్రామాల్లో ఎక్కువ గ్రామాలు తెలంగాణ రాష్ట్రంలోనివేనని మంత్రి పునుద్ఘాటించారు. అభివృద్ధి సంక్షేమంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దూసుకుపోతుందన్న మంత్రి కేటిఇఆర్ అర్హులై ఉండి ప్రభుత్వ పథకం అందని వారు ఎవరైనా ఉంటే అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల ఎంపీపీ, జడ్పీటీసీ గ్రామపంచాయతీ సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:17/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 645849
2nd Prize Rs.7000/- 18367
3rd Prize Rs.3500/-
00254 01836 19318 55797 64758
82320 83501 87705 90431 91056
4th Prize Rs.200/-
0954 1354 2610 3286 4347 4707 5390
6971 8136 8917
5th Prize Rs.100/-
1171 2208 2403 3662 4075 4151 7807
7810 8360 8925
6th Prize Rs.50/-
0153 2057 2833 4111 6224 7683 9026
0216 2090 2919 4371 6319 7772 9178
0365 2131 2939 4450 6359 7961 9179
0471 2216 3066 4638 6364 8155 9432
0731 2245 3133 4641 6570 8161 9582
0860 2266 3308 4708 6807 8236 9607
0873 2267 3343 4819 6966 8432 9862
0914 2518 3545 4938 7001 8520 9868
1020 2521 3632 5062 7060 8586 9875
1245 2625 3650 5143 7109 8662 9879
1365 2635 3721 5202 7253 8679
1407 2686 3873 5250 7326 8681
1591 2721 3930 5354 7373 8783
1600 2788 3962 5913 7467 8815
1765 2821 4010 6215 7548 8966

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 143563
2nd Prize Rs.7000/- 99444
3rd Prize Rs.3500/-
05214 12312 14418 18713 20730
30580 55697 66187 80676 99429
4th Prize Rs.200/-
0674 0990 2007 2539 3970 4203 4211
5929 7637 7747
5th Prize Rs.100/-
1253 1282 2305 4669 4736 5753 8283
8360 9098 9879
6th Prize Rs.50/-
0021 1055 3156 4503 5552 7371 8893
0074 1206 3172 4706 5653 7427 8912
0119 1495 3370 4820 5762 7479 9195
0145 1529 3375 4835 5863 7604 9601
0236 1536 3469 4887 5881 7726 9630
0270 1807 3480 4915 5949 7784 9792
0297 2116 3557 4952 6117 7821 9832
0353 2164 3671 4975 6233 7872 9906
0372 2390 3848 5092 6495 7913 9907
0540 2489 4114 5332 6517 8039 9956
0566 2581 4157 5341 6548 8057
0627 2823 4189 5425 6653 8250
0856 3018 4338 5506 6853 8398
0964 3033 4452 5530 6964 8493
0972 3078 4453 5534 7290 8648

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:17/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 589952
2nd Prize Rs.7000/- 64777
3rd Prize Rs.3500/-
03913 05669 22710 47331 69767
79080 84887 87308 89921 92307
4th Prize Rs.200/-
3866 4074 4724 5111 5422 5841 6927
7546 8644 8795
5th Prize Rs.100/-
0233 1053 1180 3347 3721 4305 4510
6960 8264 8524
6th Prize Rs.50/-
0018 1390 3452 4257 5529 7138 8377
0059 2068 3471 4313 5648 7166 8421
0083 2109 3571 4532 5719 7279 8711
0208 2122 3623 4538 5867 7317 9050
0332 2131 3630 4766 5869 7326 9163
0342 2137 3800 4773 5966 7376 9428
0344 2224 3821 4901 6457 7419 9457
0366 2228 3845 5038 6466 7445 9593
0375 2570 3900 5072 6554 7620 9597
0467 2844 3998 5102 6619 7722 9815
0489 2952 4031 5125 6726 7860
0556 3187 4039 5273 6846 8029
0732 3205 4123 5277 6894 8196
1181 3260 4181 5364 6943 8204
1364 3300 4184 5487 7100 8359

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 675287
2nd Prize Rs.7000/- 79537
3rd Prize Rs.3500/-
16512 27776 33554 41457 43819
46702 47496 55308 66438 70454
4th Prize Rs.200/-
1149 1481 1820 3461 4098 5015 5774
9437 9691 9872
5th Prize Rs.100/-
0318 0374 0499 0925 3281 4004 5553
6761 7378 8245
6th Prize Rs.50/-
0068 1163 2209 3075 5033 7107 9119
0152 1295 2245 3131 5292 7322 9182
0180 1341 2249 3468 5746 7529 9261
0233 1370 2356 3540 5787 7578 9306
0278 1394 2413 3689 5802 7598 9419
0416 1486 2440 3745 6048 7632 9454
0502 1571 2446 3813 6290 7682 9666
0508 1643 2468 3908 6595 7954 9686
0594 1660 2501 4153 6655 8000 9767
0629 1856 2544 4158 6658 8017 9917
0753 1862 2581 4427 6713 8361
0954 1899 2687 4438 6715 8495
1036 1918 2747 4624 6776 8938
1063 2018 2920 4971 6938 8952
1105 2148 3065 5005 7027 9080

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:17/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 476421
2nd Prize Rs.7000/- 91374
3rd Prize Rs.3500/-
00893 20213 54633 68028 71912
80549 87917 95735 98462 99469
4th Prize Rs.200/-
1731 4325 4768 6405 7319 7567 7781
8559 8686 9216
5th Prize Rs.100/-
0115 0697 0711 2184 2204 2624 3588
4029 5445 7454
6th Prize Rs.50/-
0065 1470 2928 4396 6236 7685 8608
0097 1479 2960 4447 6381 7753 8610
0216 1539 3107 4551 6383 7756 9006
0246 1596 3117 4585 6408 7910 9610
0282 1774 3241 4682 6475 7957 9632
0490 2210 3545 4694 6518 8030 9645
0646 2252 3594 4729 6649 8115 9702
0847 2416 3686 4837 6680 8203 9772
0853 2448 3694 4930 6767 8257 9869
0920 2488 4169 5139 6919 8417 9994
0976 2564 4224 5185 7055 8497
1048 2614 4233 5199 7296 8505
1145 2732 4278 5217 7344 8523
1206 2734 4319 5587 7433 8550
1243 2765 4321 6097 7671 8572

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 328264
2nd Prize Rs.7000/- 66369
3rd Prize Rs.3500/-
01936 35231 40760 55614 59795
61062 62405 66018 74341 87603
4th Prize Rs.200/-
0427 0516 1696 4480 5968 6139 6540
8603 9689 9706
5th Prize Rs.100/-
1011 2668 2691 3560 4831 4997 8026
8702 9390 9969
6th Prize Rs.50/-
0019 1805 3382 4660 6311 7662 8621
0087 1840 3421 4716 6391 7756 8926
0120 1869 3549 4776 6473 7769 8946
0268 2013 3595 4905 6569 7816 9063
0349 2030 3604 4923 6576 7934 9202
0354 2577 3895 4942 6715 7953 9353
0572 2659 3905 5008 6790 7984 9362
0631 2725 4011 5294 6837 8248 9363
0685 2777 4159 5331 6843 8258 9393
0814 2788 4272 5354 6957 8328 9803
1003 2968 4298 5678 7172 8346
1101 3006 4400 6008 7285 8466
1312 3107 4403 6010 7384 8476
1439 3139 4571 6115 7415 8568
1454 3252 4647 6305 7429 8610

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:17/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 117860
2nd Prize Rs.7000/- 95707
3rd Prize Rs.3500/-
15613 33065 46243 56949 69426
70729 79931 88449 92712 98174
4th Prize Rs.200/-
0884 1290 2344 2735 3629 3641 4939
7131 7232 8948
5th Prize Rs.100/-
1723 2212 2316 3714 3887 4406 5497
6110 6198 9108
6th Prize Rs.50/-
0002 1259 2670 4025 5434 6937 8516
0068 1295 2804 4194 5529 6953 8640
0089 1395 2927 4225 5607 7046 8708
0099 1633 2986 4227 5798 7353 9188
0248 1636 3134 4342 5810 7428 9309
0320 1701 3162 4373 5928 7759 9314
0341 1844 3362 4411 5964 7813 9656
0343 2006 3368 4544 6181 7829 9801
0402 2103 3559 4555 6255 7850 9849
0454 2232 3570 4835 6282 7924 9876
0479 2249 3572 5175 6296 7943
0555 2357 3680 5207 6314 7945
0709 2526 3849 5266 6377 8001
0770 2557 3893 5305 6655 8314
1054 2620 3954 5328 6813 8482

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 435767
2nd Prize Rs.7000/- 42073
3rd Prize Rs.3500/-
04730 05118 10302 17537 21024
46144 48654 52056 65745 95186
4th Prize Rs.200/-
0490 1132 2647 2698 3523 4116 4601
7267 8606 9024
5th Prize Rs.100/-
0054 0823 1640 3388 4194 5719 6009
8093 8284 8574
6th Prize Rs.50/-
0019 1290 2677 4325 5402 7379 9040
0061 1638 2804 4549 5423 7386 9146
0150 1728 3049 4565 5479 7583 9373
0381 1843 3070 4646 5490 7684 9478
0502 1927 3114 4722 5794 7844 9610
0503 1977 3146 4837 5858 7919 9629
0581 2036 3193 4857 6062 7959 9646
0630 2124 3210 4895 6350 8127 9695
0637 2143 3281 4907 6585 8184 9710
0935 2234 3644 4945 6591 8331 9987
0946 2388 3736 5123 6954 8333
0980 2416 3835 5129 7002 8412
1082 2442 3950 5153 7033 8677
1099 2446 4261 5161 7122 8769
1199 2660 4320 5294 7202 8779

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:17/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 538124
2nd Prize Rs.7000/- 26655
3rd Prize Rs.3500/-
40749 53080 54186 56502 80759
81239 88016 88242 97492 99279
4th Prize Rs.200/-
1179 2114 2186 3120 6374 6900 7323
7422 9755 9758
5th Prize Rs.100/-
0887 1495 2497 4026 4089 4219 4754
4979 6985 8320
6th Prize Rs.50/-
0160 1557 2491 4117 5358 6701 8639
0212 1652 2515 4184 5449 6975 8938
0362 1700 2549 4437 5479 7102 9164
0414 1841 2651 4463 5555 7111 9176
0473 1842 2751 4484 5767 7298 9341
0490 1938 2916 4502 5772 7493 9509
0585 1977 3091 4508 5997 7519 9592
0663 2004 3106 4604 6101 7526 9609
0693 2039 3264 4861 6116 7644 9644
0770 2072 3275 4921 6143 7740 9802
0861 2188 3280 4926 6162 7824
1025 2235 3342 4974 6409 7931
1269 2277 3370 5225 6431 8120
1464 2315 3967 5249 6472 8481
1478 2330 4061 5348 6626 8532

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 647720
2nd Prize Rs.7000/- 37305
3rd Prize Rs.3500/-
02013 05627 15515 16602 29853
32974 32994 51086 81091 91313
4th Prize Rs.200/-
0082 0145 0646 3458 4238 4622 5068
7191 8615 9464
5th Prize Rs.100/-
0603 1537 2473 4605 4671 7587 8029
8430 8627 9319
6th Prize Rs.50/-
0006 1534 2996 4613 5874 7410 8944
0069 1717 3062 4625 5887 7555 9059
0085 1773 3230 4759 6258 7591 9100
0216 1784 3329 4805 6395 7637 9230
0238 1788 3363 4835 6544 7862 9394
0251 1805 3364 4939 6591 8055 9402
0453 1883 3377 5039 6617 8114 9811
0458 1927 3564 5041 6728 8132 9942
0486 1981 3579 5059 6738 8154 9946
0494 2103 4139 5102 6941 8225 9950
0620 2166 4143 5148 7101 8236
0948 2171 4274 5163 7190 8333
1069 2185 4360 5189 7289 8352
1197 2262 4466 5534 7313 8752
1322 2381 4577 5870 7372 8917

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:17/04/23

DAY - SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 139811
2nd Prize Rs.7000/- 63343
3rd Prize Rs.3500/-
17715 28346 39588 41413 52234
52619 63821 74722 85139 96207
4th Prize Rs.200/-
1214 2026 2061 2556 4840 7716 8525
8925 9515 9903
5th Prize Rs.100/-
0855 1297 2121 3130 4053 5294 5338
6413 7591 7703
6th Prize Rs.50/-
0259 1404 3342 4762 6533 7739 9239
0294 1448 3344 4799 6549 7990 9377
0311 1583 3430 4895 6555 8065 9384
0442 1734 3668 5143 6572 8194 9397
0546 1825 3750 5210 6610 8205 9463
0642 1929 3761 5263 6753 8467 9507
0646 1998 3789 5539 6801 8485 9741
0673 2089 4110 5724 7070 8610 9932
0746 2137 4125 5979 7073 8722 9956
0756 2207 4203 6164 7191 8758 9964
0764 2535 4312 6352 7219 8802
0903 2848 4377 6488 7371 8911
0951 3022 4389 6502 7425 8945
0982 3194 4429 6516 7495 9085
1388 3318 4692 6529 7731 9166

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 638788
2nd Prize Rs.7000/- 73942
3rd Prize Rs.3500/-
16166 16993 27942 38225 49307
51223 51907 62945 84411 95201
4th Prize Rs.200/-
0551 1581 3994 4371 4925 6340 6420
6895 8635 9441
5th Prize Rs.100/-
0469 0751 2482 3181 3305 3702 7361
7519 8351 9628
6th Prize Rs.50/-
0075 1407 2782 3757 5278 6971 8867
0172 1411 2858 3921 5533 7011 8903
0215 1442 2920 4053 5658 7190 8943
0439 1471 2922 4195 5708 7406 9347
0520 1563 3033 4269 5771 7442 9677
0656 1644 3050 4277 5858 7474 9702
0724 2071 3135 4312 5873 7475 9784
0746 2182 3167 4350 5916 7481 9785
0958 2262 3363 4402 5938 7817 9890
0965 2351 3508 4412 5968 7826 9936
1016 2365 3537 4506 5973 8019
1042 2427 3557 4780 6142 8423
1126 2436 3654 4862 6674 8815
1227 2508 3707 4864 6772 8817
1382 2708 3738 5043 6898 8855



సోమవారం గుజరాత్‌లో సోమనాథ్ జ్యోతిర్లింగ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్, గవర్నర్ తమిళిసై

# అవినాష్ ముందస్తు బెయిల్‌పై నేడు విచారణ

≫ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో మంగళవారం ఉదయం నుంచి సాయం త్రం వరకు వాదనలు జరిగాయి. అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వరాదని సిబిఐ తరపు న్యాయవాది హైకోర్టును కోరారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవి నాష్ రెడ్డి సహ నిందితుడని, ఈ కేసులో ఆయనను విచారించాల్సిన అవసరం వుందని సిబిఐ తరపు న్యాయవాది తెలిపారు. సిబిఐ తరపు న్యాయవాది వాదనలతో అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది విబేధించారు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి అమాయకుడని, అయితే సిబిఐ అధికారులు కేవలం కొందరి వాంగ్మూలం ఆధార ంగా నిందితుడుగా చూపుతూ అరెస్టు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ వాదనల్లో జోక్యం చేసుకున్న హైకోర్టు జస్టిస్ సురేందర్ ఒకవేళ అవినాష్ రెడ్డి సిబిఐ విచా రణకు వస్తే అరెస్టు చేస్తారా...? అని శ్నించారు. హైకోర్టు జస్టిస్ సురేందర్ వాదనలను జవాబిచ్చిన సిబిఐ తరపు న్యాయవాది అవసరం అయితే అవినాష్ రెడ్డిని తప్ప కుండా అరెస్టు చేస్తామని తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత అవినాష్ రెడ్డి ముందస్తు బెయిలు పిటిషన్‌పై హైకోర్టు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఇదే సమయంలో అవినాష్ రెడ్డి మంగళవారం నాడు ఉదయం పదిన్నర గంటలకు బదులు సాయంత్రం నాలుగు గంటల తరువాత సిబిఐ విచారణకు హాజర య్యేలా ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్‌పైనా హైకోర్టు విచారణ చేబట్టింది. దీనిపైనా మ ంగళవారం విచారిస్తామని ప్రకటించింది.

## వారం - వర్జ్యం

18-4-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తె అశ్వని
త్రయోదశి మ.12-45; ఉత్తరాభాద్ర రా.12-37
వర్జ్యం ఉ.10-55 ల 12-26
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. మానసిక సంఘర్షణకు లోనవుతారు.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆకస్మిక ధన యోగం.

**మిథునం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఉద్యోగులకు పని వత్తిడి ఉంటుంది.

**కర్కాటకం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి యథాతథంగా ఉంటుంది.

**తుల:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. విద్యార్థులకు విజయం.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగంలో ప్రతికూలతలుంటాయి. వృథా ఖర్చులను నియంత్రించడం మంచిది.

**మకరం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ముఖ్యమైన పనులు పూర్తి అవుతాయి.

**కుంభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది.

**మీనం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగులు సంయమనంతో వ్యవహరించడం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఈనెల 23న తెలంగాణకు అమిత్ షా రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్17:** తెలంగాణలో బిజెపి స్పీడ్ పెంచింది. కేంద్ర మంత్రి అమిత్ షా ఏప్రిల్ 23వ తేదీన హైదరాబాద్‌కు రానున్నారు. పార్లమెంట్ ప్రవాస్ యోజనలో భాగంగా చేవెళ్ల లేదా వికారాబాద్‌లో పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేయాలని బిజెపి నేతలు ప్లాన్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే సభ నిర్వహించే ప్రాంతం ఎంపిక, ఏర్పాట్లపై బిజెపి నేతలు కసరత్తు చేస్తున్నారు. అమిత్ షా పర్యటన తేదీ ఖరారుపై డిస్కషన్ చేస్తున్నారు. ఈ క్రమంలో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో భారీ బహిరంగ సభకు రాష్ట్ర నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఇంట్లో రంగారెడ్డి జిల్లా రూరల్‌కు చెందిన బిజెపి నాయకులు సమావేశమయ్యారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో అమిత్‌షా సభ ఎక్కడ నిర్వహించాలనే దానిపై వారంతా సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. ఈ సభలో అమిత్ షా కీలకమైన ప్రకటనలు చేస్తారని తెలుస్తోంది. అంతేకాకుండా భారీ స్థాయిలో చేరికలు ఉంటాయని పార్టీ వర్గాల ద్వారా ప్రచారం నడుస్తోంది. బిఆర్‌ఎస్ నుంచి ఇటీవల సస్పెండ్ అయిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు బిజెపిలో చేరనున్నారన్న ప్రచారం సాగుతోంది. కర్ణాటక ఎన్నికల తర్వాత అమిత్ షా తెలంగాణపై పూర్తి ఫోకస్ పెడతారని రాష్ట్రబిజెపి నేతలు చెబుతున్నారు.

# ప్రవీణ్, రాజశేఖర్ విచారణ

≫ రాజశేఖర్‌లను భిన్న అంశాలపై ప్రశ్నించారు. ఇదే కేసులో మంగళవారం నాడు ప్రవీణ్, రాజశేఖర్‌ల నుంచి ఈడీ అధికారులు వాంగ్మూలం తీసుకోనున్నారు. కాగా ఇదే కేసులో టిఎస్‌పిఎస్ సి సెక్షన్ ఆఫీసర్‌గా వున్న శంకర లక్ష్మితో పాటు ఈ కేసుపై ఫిర్యాదు చేసిన సత్యనారాయణలను ఈడీ ఇంతకు ముందు విచారించడం తెలిసిందే. ఈ కేసులో శంకరల క్ష్మిని సిట్ అధికారులు సాక్షిగా పరిగణించారు. వీరిని ఈడీ అధికారులు సుధీర్ఘంగా విచారించి అనేక అంశంలపై సమాధానాలు రాబట్టారు. ఈ వివరాల ఆధారంగా సో మవారం నాడు ప్రవీణ్, రాజ శేఖర్‌లను ఈడీ అధికారులు విచారించారని తెలిసింది. మరోవైపు ఈ కేసులో డిఎఓ పేపర్ లీక్ కేసులో చివరగా అరెస్టయిన ఖమ్మం జి ల్లాకు చెందిన సాయి లౌకిక్, అతని భార్య సుస్మితలను సిట్ అధికారులు కస్టడీ ముగియడంతో ఆదివారం నాడుతిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన 17 మందిని సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారించినట్లయ్యింది. ఇదే కేసులో ఈ నెల 11వ తేదీన సిట్ అధికారులు హైకోర్టుకు మొదటి నివేదికను సమర్పించారు. ఈ కేసులో ఇప్పటి వరకు వెలుగు చూసిన వివరాలు, అరెస్టయిన నిందితుల వివరాలను ఇందులో పొందుపరిచారు.



## వచ్చే నెల నుండి అందుబాటులోకి ఎలక్ట్రిక్ బస్సులు

### ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** వచ్చే నెల నుండి ఎలక్ట్రిక్ ఎసి బస్సులు అందుబాటులోకి రానున్నట్లు ఆర్టీసీ ఎండి సజ్జనర్ తెలిపారు. తొలుత విజయవాడ మార్గంలో 50 బస్సులను నడపబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు సోమవారం ఎలక్ట్రిక్ బస్సులను పరిశీలించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఒక ప్రకటనను విడుదల చేశారు. పర్యావరణ హితం, కాలుష్య నివారణకు వీటిని వాడకంలోకి తీసుకురాబోతున్నట్లు చెప్పారు. ప్రయాణీకుల సౌకర్యాల విషయంలో రాజీ పడొద్దని పేర్కొన్నారు. 41 సీట్ల సామర్థ్యం కలిగిన ఇవి ఒకసారి చార్జింగ్ చేస్తే 325 కిలోమీటర్ల పైబడి ప్రయాణించవచ్చున్నారు. మొబైల్ చార్జింగ్, రీడింగ్ ల్యాంప్, వెహికల్ ట్రాకింగ్ సిస్టం, పానిక్ బటన్ సదుపాయం ఉంటాయని వివరించారు. దీన్ని కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేస్తామన్నారు. రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా, ఎల్ఈడీ బోర్డులు, అగ్ని ప్రమాదం గుర్తించే, నివారించేందుకు బస్సుల్లో ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఉంటుందని పేర్కొన్నారు.

### ఢిల్లీ లిక్కర్ స్కాం..

## ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం సిసోడియా, ఎఆర్ పిళ్లై కస్టడీ పొడిగింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌంటంట్ అరుణ్ రామచంద్ర పిళ్లై జుడిషియల్ రిమాండును రౌస్‌అవెన్యూ కోర్టు మరోమారు పొడిగించింది. వీరి రిమాండు సోమవారంతో ముగియడంతో సిబిఐ అధికారులు తీహార్ జైలు నుంచి రౌస్‌అవెన్యూ కోర్టులో హాజరుపరిచి, రిమాండును పొడిగించాలని కోరారు. సిబిఐ వినతిని మన్నించిన కోర్టు సిసోడియాను సిబిఐ కేసులో ఈ నెల 27వ తేదీ వరకు ఇడి కేసులో ఈ నెల 29వ తేదీ వరకు రిమాండును పొడిగించింది. అరుణ్‌రామచంద్ర పిళ్లై రిమాండును వచ్చే నెల ఒకటవ తేదీ వరకు పొడిగించింది.

మరోవైపు లిక్కర్ స్కాంలో ఇడి అధికారులు మరో ఛార్జిషీట్ దాఖలు చేయనున్నారని తెలిసింది. ఇందులో సిసోడియా, అరుణ్ రామచంద్ర పిళ్లై, అమన్‌దీప్‌దాల్‌లపై ఈ ఛార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు తెలిసింది. కాగా ఈ స్కాంలో గత ఫిబ్రవరి నెల 26న సిసోడియాను ఇడి అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. మనీలాండరింగ్ కేసులో సిసోడియాను ఇడి అధికారులు అరెస్టు చేయడం విదితమే.

అప్పటి నుంచి ఆయన తీహార్ జైల్లో ఉన్నారు. ఆయన దాఖలు చేసిన రెండు బెయిలు పిటిషన్లను కోర్టు తిరస్కరచించింది. కాగా ఇదే కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను సిబిఐ అధికారులు ఆదివారం తొమ్మిది గంటలపాటు విచారించడం తెలిసిందే. కేజ్రీవాల్‌ను సిబిఐ అధికారులు సాక్షిగానే విచారించారని వార్తలు వస్తున్నా సౌత్ గ్రూప్ నుంచి ఆప్ నేతలకు వంద కోట్ల రూపాయలు అందినట్లు సిబిఐ, ఇడికి గట్టి ఆధారాలు లభించడంతో కేజ్రీవాల్‌ను కూడా అరెస్టుచేసే వీలుందని ఢిల్లీలో ప్రచారం జరుగుతోంది.

## నేడు జగ్‌నేకి రాత్.. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** ముస్లింలకు పవిత్రమైన రంజాన్ నెలలో భాగంగా మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు భక్తి శ్రద్ధలతో నిర్వహించే జగ్‌నేకి రాత్ పురస్కరించుకుని జంట నగరాలలోని కీలక రహదారులపై ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పివి నరసింహా రావు ఎక్స్‌ప్రెస్ హైవేతో పా టు లంగర్ హౌజ్ ఫ్లై ఓవర్, గ్రీన్‌లాండ్ ఫ్లై ఓవర్ మినహా మిగతా ఫ్లై ఓవర్లను రాత్రి పది గంటల తరువాత మూసివేస్తారు. నెక్లెస్ రోడ్‌తోపాటు ఇదే మార్గంలోని పివి నరసింహారావు మార్గాన్ని కూడా మూసివేస్తారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ ఆంక్షలు విధించినట్లు సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్‌బాబు సోమవారం నాడు ఒక ప్ర కటనలో తెలిపారు. కాగా వాహనదారులకు లేదా సాధారణ ప్రజలకు ఎక్కడైనా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తితే ట్రాఫిక్ హెల్ప్‌లైన్ 9010203626కు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

# ద.మ.రైల్వేకు అత్యధికంగా రూ.18973.14 కోట్ల స్థూల ఆదాయం

- జిఎం అరుణ్‌కుమార్ జైన్
- సరకు రవాణా ప్యాసింజర్ విభాగాల్లో జోన్ అత్యుత్తమ పనితీరు

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే రూ.18973.14 కోట్ల అత్యధిక స్థూల ఆదాయం నమోదు చేసిందని దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రైల్వే సాధించి వివిధ అంశాలగురించి వివరించారు. సరుకు రవాణా ప్యాసింజర్ రెండు విభాగాల్లో జోన్ అత్తుత్తమ పనితీరు సాధించండంతో పాటు అత్యుత్తమ మౌలిక సదుపాయా పనితీరు నమోదు చేసిందన్నారు. జోన్ రికార్డు స్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వార రైల్వే ఈ వృద్ధి సాధించిందని జీఎం అరుణ్‌కుమార్ జైన్ పేర్కొ న్నారు. ప్రయాణికుల, సరుకు రవాణా విభాగంలో క్రీయాశీలమైన చర్యలు కూడా అత్తుత్తమ ఆదాయాన్ని ఆర్జించడానిక దోహదపడ్డాయని చెప్పారు. ముఖ్యంగా 2022..23లో రూ.18,973.14 కోట్ల అత్యుత్తమమైన స్థూల ఆదాయాన్ని నమోదు చేసిందన్నారు. 2018..19లో రూ.15,708.88 కోట్లు నమోదు చేసిందని,2021..22లో రూ.14,266 కోట్ల ఆదాయం చేకూరిందని జీఎం పేర్కొన్నారు. జోన్ మొక్క నిర్వాహణ నిష్పత్తి కూడా 2021..22లో 98.25 శాతం నుంచి 2022..23లో 88.23 శాతం మెరుగుపడిందన్నారు. గూడ్స్ షెడ్ అభివృద్ధి, టారిఫ్, నాన్..టారిఫ్ ప్రోత్సహక చర్యల అమలు చేయడం వల్ల సరుకు రవాణా వినియోగదారుల అవసరాలను పరిష్కరించడానికి జోన్ విభిన్న కార్యక్రమాలను చేపట్టిందన్నారు. దీని ఫలితంగా కొత్తగా రైల్వేల ద్వార రవాణా చేసేందకు వినియోగదారులు ఆసక్తి చూపారని జీఎం చెప్పారు. దీంతో రైల్వేకు 131.854 మిలియన్ టన్నుల అత్యుత్తమ సరుకు రవాణా రూ. 13,051.10 కోట్ల సరుకు రవాణ ఆదాయాన్ని సాధించిందన్నారు. దీంతో పాటు దక్షిణ మధ్యరైల్వే పరిధిలో వంద శాతం మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి ప్రవేశపెట్టిన మొదటి రైల్వేగా నిలిచిందన్నారు. వివిధ చర్యల వల్ల ప్రయాణికుల రవాణాలో అత్యుత్తమ ఆదాయాన్ని సాధించడంలో దోహదపడిందన్నారు. 2022..23లో 5,140.70 కోట్లు సాధించిందన్నారు. 2021..22లో 127.4 మిలియన్లతో పోలీస్తే 2022లో 255.59 మిలియన్ల మంది ప్రయాణికులు రైల్వేద్వార ప్రయాణించారని వెల్లడించారు. 2022..23లో రికార్డు స్థాయిలో 1,0169 రూట్ కి.మాలు విద్యుదీకరణ చేయడం జరిగిందన్నారు. అదేవిదంగా 1,743.42 రూట్ కి.మీలు రైలు ట్రాక్ గరిష్టంగా గంటకు 130కి.మీ వేగంతో రైళ్లను నడిపేందుకు అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని, 66 ఎలక్ట్రానిక్ ఇంచర్‌లాకింగ్ సిస్టమ్‌లను ప్రారంభించామని చెప్పారు. భారతీయ రైల్వేలో మెటీరియల్ మేనేజ్ మెంట్‌లో జోన్ అగ్రగామిగా నిలిచిందన్నారు. స్ర్కాప్ అమ్మకాలను రూ. 2022..23లో 391 కోట్ల ఆదాయం ఆర్జించిందని జీఎం వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు జీఎం ఆర్. దనంజయులు, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ బి. నాగ్య, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కె.ఆర్, ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సి.హెచ్.రాకేష్, కె.రెడ్డి, చీఫ్ అడ్మినిస్రేటీవ్ ఆఫీసర్ కన్‌స్ట్రక్షన్స్ నీరబ్ అగ్రవాల్, ప్రిన్సిపల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ పి.డి.మిశ్రా తదితరులు పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న జిఎం అరుణ్‌కుమార్ జైన్

### తిరుమల, షిర్డీ ప్రయాణికులకు

# పర్యాటక శాఖ ఎసి స్లీపర్ బస్సులు

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుండి దైవదర్శనార్థం తిరుమల, షిర్డీ పుణ్యక్షేత్రాలకు వెళ్లే ప్రయాణీకుల కోసం తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ హైదరాబాద్–తిరుపతి–తిరుమల; హైదరాబాద్–షిర్డీల మధ్య సరికొత్త ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు, దీనిలో భాగంగా ప్రభుత్వం నూతనంగా కొనుగోలు చేసిన రెండు ఏసి స్లీపర్ బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ రోజు రవీంద్రభారతి ప్రాంగణంలో ఆయన తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఎండి మనోహర్‌లతో కలిసి ఈ బస్సులకు పచ్చజెండా ఊపి లాంఛనంగా ప్రారంభించి బస్సుల్లోని సదుపాయాలను నిశితంగా పరిశీలించారు. ఒక్కో బస్సుకు 59లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసినట్లు, ఈ బస్సులు 30 సీట్ల సామర్థ్యం కలిగి ఉంటాయని, ప్రయాణీకులకు ఎంతో ఉపయోగకరంతోపాటు మంచి ఆహ్లాద వాతావరణాన్ని అందిస్తాయని మంత్రి వివరించారు. తిరుపతి వెళ్లే వారికి పెద్దలకు 4200 రూపాయలు; పిల్లలకు 3360 రూపాయలుగా రెండు రోజుల ప్యాకేజీ నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అలాగే షిర్డీ వెళ్లే వారికి పెద్దలకు 3700 రూపాయలు, పిల్లలకు 3010 రూపాయలుగా రెండు రోజుల ప్యాకేజీని అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ ప్యాకేజీలలో ప్రయాణీకులకు వసతి, దర్శన సౌకర్యాలు కూడా కల్పిస్తున్నట్లు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఇండియా టూరిజం రీజినల్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, ఓఎస్‌డి సత్యనారాయణ, రాజలింగం, మల్లికార్జునరాజు, అంజిరెడ్డి, శాంతి, జ్యోతి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



టూరిజంశాఖ ఏసీ బస్సులను పచ్చజెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఛైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, ఎండి మనోహర్ తదితరులు

## బేగంపేట నుంచి యుఎస్ కాన్సులేట్ నానక్‌రాంగూడకు మార్పు

**హైదరాబాద్ (బేగంపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** బేగంపేట కేంద్రంగా ఇప్పటి వరకు సేవలు అందించిన యూఎస్ కాన్సులేట్ ఇక ముందు నుంచి నానక్‌రాంగూడా నుంచి సేవలను అందించనుంది. సుమారు 2009 మార్చి 10 లో బేగంపేట పైగా ప్యాలెస్‌లో యూఎస్‌కాన్సులేట్ ప్రారంభించారు. అప్పటి నుంచి 2023మార్చి 21వరకు వీసా సేవలు అందించింది. ఆతరువాత నానక్‌రాంగూడకు కాన్సులేట్‌ను తరలించారు. 2023 ఏప్రిల్ 17న కార్యాలయాన్ని పూర్తిగా ఖాళీ చేయడంతో బేగంపేట నుంచి కాన్సులేట్ సేవలు పూర్తిగా నిల్చిపోయినట్లైంది. అయితే నానక్ రాం గూడా లోని అమెరికన్ కాన్సులేట్‌లో ఇక ముందు ఇంటర్వ్యూలను మాత్రమే నిర్వహించనున్నారు. మిగిలిన సేవలైన ఫింగర్‌ప్రి ంట్స్, డ్రాప్‌బాక్స్‌లతో పాటు పెండింగ్ పనులన్నింటినీ హైటెక్ సిటీ మెట్రో స్టేషన్ నుంచి కొనసాగించనున్నారు. కాన్సులేట్ బేగంపేట నుంచి తరలి వెళ్లడంతో పైగా ప్యాలెస్ మార్గం బోసిపోయింది.

## కొనగట్టుపల్లికి రూ.కోటి నజరానా

### రాష్ట్రపతి ముర్ము చేతులమీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్, కార్యదర్శి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని కొనగట్టుపల్లి గ్రామపంచాయతీకి రూపాయలు కోటి నజరానా అందింది. ఇటీవల కేంద్రం ప్రకటించిన అవార్డుల్లో సామాజిక భద్రతలో జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా కొనగట్టుపల్లి నిలిచిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డుతోపాటు రూ.కోటి నజరానాను అదనపు కలెక్టర్ సీతారామారావు, గ్రామ సర్పంచ్ మానసాబసిరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రవినాయక్ బృందాన్ని అభినందించారు. కొనగట్టుపల్లిని ఆదర్శంగా తీసుకొని మిగతా పంచాయతీలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయిలో అవార్డు రావడంతో తన జన్మధన్యమైందని సర్పంచ్ తెలిపారు. గ్రామస్తులు, మండల, జిల్లా అధికారుల సమిష్టి కృషి, సహకారంతోనే ఇది సాధ్యమైనదనాన్నరు. కార్యక్రమంలో డీపీవో వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ఉన్నారు.

# కిడ్నాప్ అయిన వ్యక్తి దారుణ హత్య

### కాంటినెంటల్ వద్ద శవాన్ని వదిలివెళ్లిన దుండగులు.. పరారీలో నిందితులు

### ప్రతిపక్షాల ఆధ్వర్యంలో ధర్నా.. భారీగా ట్రాఫిక్‌జామ్



కాంగ్రెస్ నేత వీర్లపల్లి శంకర్‌ను, బిజెపి నేత పాలమూరు విష్ణువర్దన్‌రెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు

**కొత్తూర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలం మల్లాపూర్‌లో విషాదం చోటుచేసుకుంది. మల్లాపూర్‌కు చెందిన కరుణాకర్‌రెడ్డిని ఆదివారం సాయంత్రం సినీఫక్కిలో కిడ్నాప్ చేసిన సంగతి విదితమే. తాజాగా అతను హత్యకు గురైనట్టు తెలిపారు. కొత్తూర్ మండల ప్రజాప్రతినిధి పిన్నింటి మధుసూదన్‌రెడ్డి సోదరులు పిన్నింటి విక్రమ్‌రెడ్డి, పిన్నింటి విష్ణువర్ధన్‌రెడ్డి, డ్రైవర్ ఆరిఫ్ మరో వ్యక్తి అరుణ్‌కుమార్‌రెడ్డి నలుగురు కలిసి ఆదివారం సాయంత్రం కిడ్నాప్ చేశారు. కిడ్నాపర్లు ఇద్దరు కరుణాకర్‌రెడ్డికి స్వయాన బంధువు కూడా కావడం గమనార్హం. ఇరువర్గాల మధ్య కొంతకాలంగా విబేధాలు కొనసాగుతున్నాయని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పేర్కొం టున్నారు.

ఈక్రమంలో కరుణాకర్‌రెడ్డి, కిడ్నాప్, హత్యకు గురికావడం పట్ల గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఆదివారం నుండి ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ విషయమై సీఐ బాల్‌రాజ్ వివరణ కోరగా కిడ్నాప్ విషయాన్ని రాత్రి మీడియాకు ధ్రువీకరించారు. పోలీసులు అన్ని రూట్లలో నిఘా పెట్టారు. పథకం ప్రకారం కరుణాకర్‌రెడ్డిని హత్య చేశారు అని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

**పోలీసులను నిలదీసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**

కొత్తూర్ మండలం మల్లాపూర్‌కు చెందిన కరుణాకర్‌రెడ్డి హత్యోదంతంలో కొత్తూర్ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డిని, అతని సోదరులను వెంటనే ఎందుకు అరెస్టు చేయడం లేదంటూ కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పోలీసులను ప్రశ్నించారు. కరుణాకర్‌రెడ్డి హత్యోదంతంపై స్పందించిన బీజేపీ నేత పాలమూరు విష్ణువర్దన్‌రెడ్డి కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. స్థానిక సీఐ బాల్‌రాజ్‌ను ఈ వ్యవహారంపై అడిగి తెలుసుకున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధితులకు అండగా రోడ్డుపై బైటాయించారు. ధర్నాలో కిలో మీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. బీజేపీ నేత పాలమూరు విష్ణువర్దన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్‌తో పాటు స్థానిక కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్ ముదిరాజ్ తన అనుచరులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ

**ఫారం-6**
సూర్యాపేట జిల్లా
**(ప్రాథమిక ప్రకటన)**
(కేంద్ర చట్టము 30/2013 యొక్క సెక్షన్ 11(1) రూల్ 19(1) ననుసరించి)
కలెక్టర్/అదనపు కలెక్టర్/రాజస్వ మండలాధికారి హుజూర్‌నగర్

జిల్లా కలెక్టర్ సూర్యాపేట ఫైల్ నం.జి/340/2023 తేదీ: 31.03.2023
రెవిన్యూ డివిజినల్ అధికారి హుజూర్‌నగర్ ఫైల్‌సం.యఫ్/489/2020 తేదీ: 08.03.2023
గజిట్ నెంబర్: 17/2023 తేదీ: 31.03.2023

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, సూర్యాపేటగారు కార్యనిర్వాహక ఇంజనీర్ పులిచింతల ప్రాజెక్ట్, డివిజన్-2 జగ్గయ్యపేట గారు లేఖ నెంబర్: ఇ.ఇ.పి.పి.డి సంఖ్య నెం.2 జగ్గయ్యపేట/198-యమ్ తేది: 18.08.2022లో ఇచ్చిన రిక్విజేషన్ ప్రకారం ఈ దిగువ షెడ్యూల్‌లో నిర్దిష్టపరిచిన సూర్యాపేట జిల్లా: చింతలపాలెం మండలం, చింత్రియాల గ్రామ శివారులో లావుని పట్టా మంజూరు చేయబడిన ప్రభుత్వ భూమిలోని సర్వే నెంబర్ 552/10లో ఉన్న ప్రభుత్వ భూమి విస్తీర్ణం: ఎ.1.09 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తము అనగా డాక్టర్ కె.యల్.రావు. ప్రాజెక్ట్ (పి.సి.పి.) ప్రాజెక్ట్ ముంపులో చేర్చబడినందున. అవసరమైనదని భావించినందున, భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013లోని సెక్షన్ 11(1) అనుసరించి భూసేకరణ నిమిత్తము ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

కావున సూర్యాపేట జిల్లా: చింతలపాలెం మండలం, చింత్రియాల గ్రామ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 552/10లో ఉండబడి లావుని పట్టా మంజూర్ చేయబడిన ప్రభుత్వ భూమి విస్తీర్ణం: ఎ.1.09 గుంటలు గల భూమి డాక్టర్ కె.యల్.రావు. ప్రాజెక్ట్ (పి.సి.పి.) ప్రాజెక్ట్ ముంపులో చేర్చబడినందున, అవసరమైనదని ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

గ్రామం: చింత్రియాల మండలం: చింతలపాలెం జిల్లా : సూర్యాపేట

| క్రమ. సంఖ్య | సర్వే నెంబరు | యాజమాన్యపు రకము | భూమి రకం | భూసేకరణకు సేకరించబడు భూమి | పట్టాదారు పేరు / | ఖబ్జాదారు పేరు / చిరునామా | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు/ నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | 8 | | | 9 |
| 1 | 552/10 | లావుని పట్టా | మెట్ట | 1.09 | యర్రమళ్ల రాములు తండ్రి : యోహాన్ | యర్రమళ్ల సైదారావు తండ్రి : రాములు | 552 | 552 | రేబల్లె సరిహద్దు | 553 | లేవు |
| | | మొత్తం | | 1.09 | | | | | | | |

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013లోని సెక్షన్ 11(1) అనుసరించి భూసేకరణ నిమిత్తము ప్రకటన జారీ చేయనైనది. నియమంలోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్ట పరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, సూర్యాపేట మరియు భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండల అధికారి, హుజూర్‌నగర్ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, సూర్యాపేట మరియు రాజస్వ మండల అధికారి, హుజూర్‌నగర్ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారము పై తెలిపిన భూములలో ఏదైన ప్రదేశంలోకి ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

భూసేకరణ విషయంలో సంబంధించిన భూ యజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, సూర్యాపేట మరియు రాజస్వ మండల అధికారి, హుజూర్‌నగర్‌గార్లకు లిఖిత పూర్వకముగా తెలియజేయవలసి యున్నది. ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైన అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసియున్నది.

సం/- భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజినల్ అధికారి హుజూర్‌నగర్ | సం/- అదనపు కలెక్టర్ సూర్యాపేట | సం/- జిల్లా కలెక్టర్ సూర్యాపేట

DIPR.NO: 59/LA/PP/Advt/Pub/2023-24


## ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులపై స్టే వెకేట్ చేయించాలి

### విద్యా శాఖ కార్యదర్శికి యుఎస్‌పిసి విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సంబంధించిన పదోన్నతులు, బదలీలకేసులో స్టే వెకెట్ చేయించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పిసి) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీల సమస్యను పరిష్కరించాలని కోరుతూ యుఎస్‌పిసి నాయకులు సోమవారం విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణకు విజ్ఞప్తి చేశారు. స్టే వెకెట్ చేయించడంలో ప్రభుత్వ పక్షాన ప్రత్యేక ప్రాతినిధ్యం చేయాలని కోరారు. ప్రభుత్వ వాదనలు సమర్థవంతంగా చేసేటట్టు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

తీర్పులో జాప్యం అయితే కనీసం పదోన్నతులు ఇవ్వడానికి సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని యుఎస్‌పిసి నాయకులు కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఒకటి, రెండు రోజుల్లో ముందస్తు విచారణ కోసం అప్పీల్ చేస్తామని, ఆ మేరకు ముసాయిదా పత్రం కూడా సిద్ధం చేశామని చెప్పారని యుఎస్‌పిసి నేతలు తెలిపారు. ఆశావహుల పరస్పర బదలీలను.. పదోన్నతులు, బదలీల ప్రాసెస్ పూర్తయ్యాకే చేస్తామని చెప్పారని. మోడల్ స్కూళ్ల కామన్ సీనియారిటీని వారి జాయినింగ్ తేదినిబట్టి నిర్ణయిస్తామని, కేజీబీవీల్లో పనిచేస్తున్న పీఈటీల వేతనాలను మిగతా సీఆర్టీల వేతనాలతో సమానంగా వేసవి సెలవుల్లో పెంచుతామని హామీ ఇచ్చినట్టు నాయకులు చెప్పారు.

## లోపభూయిష్టంగా మారిన పంచాయతీరాజ్ వ్యవస్థ

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** తెలంగాణాలో పంచాయతీరాజ్ వ్యవస్థ లోపభూయిష్టంగా మారిందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ధ్వజమెత్తారు. సోమవారం ఇందిరాభవన్‌లో టిపిసిసి రాష్ట్ర రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ సమావేశం చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ అధ్యక్షతన జరిగింది.

ఈసమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ కిరణ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమేష్‌కుమార్‌గౌడ్, చామలకిరణ్‌కుమార్‌రెడ్డి లు మాట్లాడుతూ పంచాయతీరాజ్ సంఘటన్ బలోపేతం చేసేందుకు నాయకులు గ్రామస్థాయి నుంచి పనులు చేయాలన్నారు. సర్పంచ్‌లు నిధులు లేక అల్లాడిపోతున్నారన్నారు.

చేసిన పనులకు డబ్బులు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఈ విషయంలో స్థానిక సంస్థలు, ప్రజాప్రతినిధులు సమస్యలపై పోరాటం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో గ్రామాలకు విలువ ఉందన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాంగ్రెస్ పెంచిందన్నారు.

## గార్లలో 18 కరోనా పాజిటివ్ కేసులు నమోదు

### ఒకేపాఠశాలలో 14మంది విద్యార్థులు నలుగురు సిబ్బంది



కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

**గార్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** ఈమధ్య కాలంలో రాష్ట్రంలో అక్కడక్కడా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయని వార్తలు వినడమే కాని ఒక్కసారిగా మండల కేంద్రంలో ఒకేచోట 18కరోనా పాజిటివ్ నమోదు కావడం ప్రజలను భయాందోళలకు గురిచేసింది. మండల కేంద్రంలోని బంజరా సేవాసమితి పాఠశాలలో 14మంది విద్యార్థులు, పనిచేస్తున్న 4గురు సిబ్బందికి కరోనా పాజిటివ్‌గా నమోదైనట్లు ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ అవినాష్ తెలిపారు. ఆ పాఠశాలలోని కొంతమంది విద్యార్థులు సోమవారం స్థానిక సిహెచ్‌సికి రాగా పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి పాజిటివ్ రావడంతో వెంటనే పిహెచ్‌సి ఆద్వర్యంలో పాఠశాలలో క్యాంపు నిర్వహించి పరీక్షలు నిర్వహించనట్లు ఆయన తెలిపారు. మొత్తం 73మందికి పరీక్షలు నిర్వహించగా అందులో ఒకేసారి 18పాజిటివ్ కేసులు నమోదు కావడం జరిగిందని వెంటనే వారిని క్యారంటైన్‌లో ఉంచి మందులు అందించడం జరిగిందని ఆయన పెర్కోన్నారు. మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, తహశీల్దార్ ఈ.రాము పాఠశాలను సందర్శించి సోడియం హైపోక్లోరైడ్ ద్రావణం స్ప్రే చేయించి శానిటేషన్ చేయించారు. కరోనా వైరస్ పోయిందిలే అని గత రెండు సంవత్సరాలుగా మరిచిపోయి ఎటువంటి ఆందోళన లేకుండా జీవిస్తుండగా ఒక్కసారిగా పదుల సంఖ్యలో కేసులు నమోదు కావడం భయాందోళనలకు గురిచేస్తుందని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు మాస్కులు ధరించి భౌతికదూరం పాటించాలని వైద్యాధికారి కోరారు. ఈకార్యక్రమంలో వైద్యులు, వైద్యసిబ్బంది శ్రీహరి, ఇస్మాయిల్‌బేగ్, పద్మ, అనిలా, పార్వతి, ఆశావర్కర్లు, తదితరులున్నారు.

## పులి భయానికి 25 గ్రామాల్లో కర్ఫ్యూ

### 3 రోజుల్లో ఇద్దరిని చంపిన పులి

**కోట్ద్వార్, ఏప్రిల్ 17:** ఉత్తరాఖండ్‌లోని పౌరి జిల్లాలో పెద్దపులి హడలెత్తిస్తోంది. ఇప్పటికే ఇద్దరిని చంపడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. పౌరి జిల్లాలోని 25 గ్రామాల్లో కర్ఫ్యూ విధించారు. రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుందని జిల్లా మెజిస్ట్రేట్ అశీష్‌కుమార్ చౌహాన్ తెలిపారు. మంగళవారం వరకు అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు మూసి వేయాలని ఆదేశించారు. సగం తిని వదిలి వెళ్లిన ఓ మృతదేహాన్ని గ్రామస్థులు ఆదివారం గుర్తించారు. ఆ మృతదేహం సిమ్లీ గ్రామానికి చెందిన రణ్‌వీర్‌సింగ్ నేగిదని తెలిపారు. కార్బెట్ టైగర్ రిజర్వ్‌కు సమీపంలోని సిమ్లీ గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న రణ్‌వీర్‌సింగ్‌కు డెహ్రాడూన్‌లోని బంధువులు శనివారం నుంచి ఫోన్ చేస్తున్నా స్పందించడంలేదు. దాంతో, ఆ గ్రామస్థులకు సమాచారమిచ్చిన బంధువులు ఇంటికి వెళ్లి చూడాలని కోరారు. రణ్‌వీర్‌సింగ్ ఇంటికి వెళ్తున్న గ్రామస్థులకు దారిలో రక్తపు మరకలు కనిపించాయి. దాంతో, అతడి ఆచూకీ కోసం గాలించారు. ఇంటికి 150 మీటర్ల దూరంలో మృతదేహాన్ని గుర్తించారు. మూడు రోజుల వ్యవధిలో ఇది రెండో ఘటన కావడంతో స్థానిక ప్రజలు ఆందోళనకు గురయ్యారు. పులుల దాడిలో మరణించినవారి కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని అటవీశాఖ అధికారి తెలిపారు. మనుషుల్ని తింటున్న ఆ పులిని వేటాడే జంతువుగా ప్రకటించాలని కోట్‌ద్వార్ ఎమ్మెల్యే దిలీప్‌సింగ్ కునర్వార్ ఆ రాష్ట్ర సిఎం పుష్కర్‌సింగ్‌ధామీకి విజ్ఞప్తి చేశారు. ఆ పులిని పట్టుకునేందుకు గ్రామంలో ఓ బోనును ఏర్పాటు చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. పశువుల మేత కోసం అడవిలోకి పోవద్దని గ్రామస్థులకు వారు సూచించారు.


తెలంగాణ ప్రభుత్వం
**నీటిపారుదల శాఖ**
కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయం, ఇరిగేషన్ విభాగము, నెం.4, అంగడిపేట, పి.ఏ.పల్లి (మండలం), నల్గొండ జిల్లా

ఇ–ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీస్ నెం.01EE to 04EE/2023-24, తేదీ: 15.04.2023

(క్ర.సం.1), పని పేరు: AMR SLBC ప్రాజెక్టు యొక్క కిమీ.0.000 నుండి కిమీ 7.000కు D14 డిస్ట్రిబ్యూటరీపై జాలిఫ్లోరా పొదలు నరికి తొలగింపు మరియు దట్టమైన అడవి తొలగింపు పని. **2)** అదే పై ప్రాజెక్టు యొక్క డిస్ట్రిబ్యూటరీ D14 కెనాల్ పై 7.000 కిమీ నుండి 14.525కు జాలీఫ్లోరా పొదల నరికి తొలగింపు మరియు దట్టమైన అడవి తొలగింపు పని. **3)** అదే పై ప్రాజెక్టు యొక్క 2R మైనర్ 5L మైనర్ డిస్ట్రిబ్యూటరీ D14 కెనాల్ పై జాలీఫ్లోరా పొదల నరికి తొలగింపు మరియు దట్టమైన అడవి తొలగింపు పని. **4)** అదే పై ప్రాజెక్టు యొక్క 6R మైనర్ 12AR మైనర్ డిస్ట్రిబ్యూటరీ D14 కెనాల్ పై జాలీఫ్లోరా పొదల నరికి తొలగింపు మరియు దట్టమైన అడవి తొలగింపు పని. **పని అంచనా విలువ:** **1)** రూ.3.61 లక్షలు, **2)** రూ.3.43 లక్షలు, **3)** రూ.4.85 లక్షలు, **4)** రూ.4.61 లక్షలు, **పని పూర్తి చేయు కాలము:** 30 రోజులు (ప్రతిదానికి). టెండర్ స్వీకరించు చివరి తేదీ & సమయం: 21.04.2023 సా.5.00 గం. వరకు. **గమనిక:** మిగతా వివరాలకు www.tender.telangana.gov.in వెబ్‌సైట్ నందు చూడగలరు.

సం/– కార్యనిర్వాహక ఇంజనీరు, ఇరిగేషన్ విభాగము, నెం.4, అంగడిపేట

DIPR.No.435-PP/CL/Advt/1/2023-24, తేదీ: 17.04.2023

వార్త

పొగడ్తలకు పొంగిపోయేవాడు
అవమానాలకు సులభంగా
కుంగిపోతాడు.
-బార్బడోస్ అడ్వకేట్

# ముప్పుతెస్తున్న కల్తీ మందులు!

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. ఆ ఆశయం, లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా, ఇప్పటివరకు ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా ఆశించిన ఫలితాలు చేకూర లేదు.దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందనిచెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి వైద్యం అనేది కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఈనాటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే చెబుతున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టేఖర్చుల్లో దాదాపు డెబ్బైశాతం పైగా వైద్యం ఖర్చులకే వెచ్చిస్తున్నారు. మందుల్లో నాసిరకం, నకిలీ జనారోగ్యాన్ని పతనాంచుకు తీసుకోవడమే కాక ఆర్థికంగా కోలుకోలేకుండా చేస్తున్నాయి.నకిలీ, నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి.భారత్‌లో ఈ నకిలీ మందుల వ్యాపారం విలువ దాదాపు ఇరవైవేల కోట్ల రూపాయలకుపైగా ఉండొచ్చని అంచనా. నకిలీ మందులు యేటా అమ్మకాల్లో ఇరవై శాతం ఉండవచ్చునని ఏనాడో 'అసోచామ్' వెల్లడించింది. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న నకిలీ మందులు మార్కెట్లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు.గతంలో ఒకసారి ముంబాయిలోని ఒక ఆస్పత్రిలో 'మానిటాల్' అనే మెదడువాపు వ్యాధికివాడే మందులో కల్తీ జరగడంతో ఏకంగా పధ్నాలుగు మంది మరణించారు.అప్పుడు దేశంలో పెద్దఎత్తున నిరసనలు ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను విచారణకు నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలుకొని దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను అన్నింటిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను, సిఫార్సులను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. వాస్తవంగా చూస్తే మందుల ఉత్పత్తుల్లో, చికిత్సలో భారతదేశం ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చుకున్నదనే చెప్పొచ్చు. కానీ అదే సమయంలో ఈ నకిలీ, నాసిరకం మందుల ఉత్పత్తులు చేయడమేకాక విదేశాలకు ఎగుమతులు చేస్తుండడంతో దేశప్రతిష్టకు కూడా దెబ్బతగులుతున్నది. ఇటీవల తమిళనాడుకు చెందిన ఫార్మసీకంపెనీ ఒకటి ఎగుమతి చేసిన కంటిచుక్కల మందు కల్తీయో, లేక నాసిరకమో కావడంతో ఆ మందును కళ్లల్లో వేసుకున్నవారిలో ఒకరు మరణించగా,మరో యాభై నాలుగు మందికి కంటి సమస్యలు వచ్చి అందులో కొందరికి చూపుపోయింది. దీంతో అమెరికా ఆ మందును మార్కెట్ నుంచి ఉపసంహరించింది.గతయేడాది ఉజ్బికిస్థాన్,గాంబియా దేశాల్లో భారతీయ కంపెనీలు విక్రయించిన దగ్గుమందుల కారణంగా ఉజ్బికిస్థాన్‌లో పంతొమ్మిది మంది, గాంబియాలో అరవైతొమ్మిది మంది చిన్నారులు మరణించారు.మృతుల్లో గాంబియా ఆరోగ్య శాఖామంత్రి సమీప బంధువులు కూడా ఉండడంతో చర్చకు దారితీసి చర్యలకు శ్రీకారం చుట్టారు. హర్యానాకు చెందిన ఒక ఫార్మాసుటికల్‌సంస్థ గాంబియాకు దగ్గు మందు ఎగుమతి చేయగా ఢిల్లీ సమీపంలో ఉన్న మరొక బయోటెక్ కంపెనీ ఉజ్బికిస్థాన్‌లో అమ్ముకున్నది. ఈ రెండు మందుల్లో డైఇథలిన్ గ్లైకాల్, ఇథలిన్ గ్లైకాల్‌తో కలుషితమైనట్లు ఆ దేశాల పరిశోధనల్లో వెల్లడయింది. ఈకేసుకు సంబంధించి ఆ కంపెనీలకు చెందిన ముగ్గురు అధికారులను పోలీసులు అరెస్టు కూడాచేశారు. గాంబియాకు దగ్గుమందు సరఫరాచేసిన ఫార్మసీకంపెనీ ఉత్పత్తులను నిలిపివేయాలని ఆదేశించారు. ఆఫ్రికా దేశాలకు ఎగుమతి అవుతున్న జనరిక్ మందుల్లో సగానికిపైగా భారత్ నుంచే ఎగుమతి అవుతున్నాయి.ఆఫ్రికా మార్కెట్లో భారతీయ ఔషధాల నాణ్యత రానురాను ప్రశ్నార్థకం కావడంతో పరిశ్రమకు రాబోయేరోజుల్లో దెబ్బతగిలే అవకాశం ఉన్నట్లు ఆరోగ్యరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆఫ్రికాలోనే కాదు అమెరికాలోనూ భారతీయ మందులను పదేపదే మార్కెట్ నుంచి ఉపసంహరిస్తున్నారు. పలు చర్మవ్యాధుల నియంత్రణకు వాడే ఆయింట్‌మెంట్‌ను అమెరికా ఇటీవల ఉపసంహరించింది. మధ్యప్రదేశ్‌లో తయారవుతున్న ఈ మందులు అంత ప్రభావవంతమైనవి కావని, అమెరికా ఆహార ఔషధ నియంత్రణ సంస్థ నిర్ధారించింది.క్షయ చికిత్సకు వాడే రిఫాంపిన్ మందులో మలినాలున్నాయంటూ మొన్న జనవరిలో పదహారువేలకు పైగా సీసాలను వెనక్కి తీసుకోవాల్సినపరిస్థితి ఏర్పడింది. చివరకు మధుమేహం నియంత్రణకు వినియోగించే మందుల్లో నకిలీవి ఉన్నాయని బయటపడడంతో ఆ కంపెనీ అంగీకరించి యాభైకోట్లడాలర్ల నష్టపరిహారం చెల్లించేందుకు అమెరికా న్యాయశాఖతో ఒప్పందం కుదుర్చుకున్నది.ఇటీవల కాలంలో దేశంలో అనేక ప్రాంతాల్లో నకిలీ, నాసిరకం మందులు భారీఎత్తున పట్టుబడుతున్నాయి. కేసులు పెడుతున్నారు. అయినా ఈ వ్యాపారం ఆగడం లేదు. నకిలీ మందులవల్ల కలిగే దుష్ప్రభావాల గురించి జబ్బు తగ్గకపోగా వైద్యుల వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక రోగులు మళ్లీ పరీక్షల మీదపరీక్షలు చేయించుకుంటూ ఇతర మందులతో ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్యఆరోగ్య విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ముందుచూపు లేకపోవడంతో ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి.ప్రజలఆరోగ్యం, ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ నకిలీ, నాసిరకం మందుల వ్యాపారంపై ఉక్కుపాదం మోపాల్సిన సమయమిది.

> పుస్తక పఠనానికి మించిన చౌకైన వినోదం, కలకాలం నిలిచే ఆనందం మరొకటి లేదు.



రవీంద్రనాథ్ ఠాగూర్

> ఒకరిని పొగడటానికి ముందు ఆ పొగడ్తకు అతను అర్హుడో కాదో తెలుసుకోవాలి.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### కట్టిన పన్నులు తిరిగిస్తారా?

పథకాల డబ్బులు తిరిగిస్తే రోడ్లు బాగు చేస్తామని చింతలపూడి శాసనసభ్యులు ఎలీజా గారు తేల్చి చెప్పారు. మరి రాష్ట్ర ప్రజలందరూ కడుతున్న పన్నులుమాటేమిటి? పథకాలు ఇస్తున్నది కొంత మందికే కదా? గత ప్రభుత్వంలో కూడా సంక్షేమ పథకాలు అమలు జరిగాయి. అప్పుడు రోడ్ల పరిస్థితి ఇంత దయనీయంగా లేదు. అధికార పార్టీ నేతలు దురహంకారంతో తమ చేతకాని తనాన్ని బయట పెట్టుకుంటున్నారు. ప్రజలు ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చారు. ప్రజలు పన్నులు కడుతుంటే పథకాలు అమలు చేయగలుగుతున్నారు. వారి భాషలో చెప్పాలంటే ఎవడబ్బ సొమ్ము ఇస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తే మొహం ఎక్కడ పెట్టుకుంటారు.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### మంత్రి తీరు బాధ్యతారాహిత్యం!

ఎండిపోతున్న పంటలకు నీరు అడిగితే రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు రైతులను పంటలు వేసుకోమని చెప్పలేదని చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. రైతులు పంటలు వేసే తరుణంలో జలాశయాల్లో పూర్తిస్థాయిలో నీటి మట్టాలు ఉన్నాయి. నీరంతా విద్యుత్ ఉత్పత్తికి వినియోగించి రైతుల నోట్లో మట్టి కొట్టారు. పోనీ రైతులను పంటలు వేసుకోవద్దని చెప్పారా? గత ప్రభుత్వం ఇలాంటి సమస్య వచ్చిన సందర్భంలో పక్క రాష్ట్రం వారిని ఒప్పించి నీటిని అందించిన సందర్భాలు ఉన్నాయి. చేతగాని వారి మాటలతో రైతులను మరింత క్షోభకు గురి చేయడం ఈ పాలకులకే చెల్లింది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఇతిహాసాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి

ఇటీవల కాలంలో మనదేశంలో ప్రజల్లో పాపభీతి, దైవభక్తి లేకుండా తిరుగుతున్నారు. ప్రజల్లో నేరశాతం పెరగడానికి ఇదొక కారణం. మన ప్రాచీన భారతావని కర్మసిద్ధాంతముతో ముడి వేసుకున్నది. పురాణాలు, ఇతిహాసాలు మనదేశ ఔన్నత్యాన్ని పెంపొందింప చేస్తున్నాయి. మన పౌరులకు బాల్యం నుంచే ఉన్నత విలువలు నేర్పవలసిన అవసరం ప్రభుత్వాలకు ఉంది.మన తెలుగు పాఠ్యాంశాలలో మహాభారత, రామాయణ గాథలకు సంబంధించిన పాఠ్యాంశాలను చేర్చాలి. అలాగే యోగి వేమన నీతి పద్యాలను విధిగా బోధించాలి. యువతను సన్మార్గంలో ప్రయాణింపచేసినప్పుడే మనదేశం అభివృద్ధి చెందుతుంది. కావున పాలకులు వీలైనంత వరకు పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టి అమలు చేయాలి.

-సరికొండ రవిప్రకాశ్ రాజు,సూర్యాపేట జిల్లా

### మొదటికే మోసం!

లోకేష్ వ్యాఖ్యలపై అధికార వైకాపాకుచెందిన సోషల్ మీడియా కార్యకర్తలు మార్ఫింగ్ చేసిన వీడియోలు ప్రచారం చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన తెలుగుదేశం పార్టీ వారు అసలు వీడియోని ప్రసార మాధ్యమాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ వైకాపా దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతున్నారు. లోకేష్, జగన్మోహన్‌రెడ్డి దళితులకు చేసింది ఏమీ లేదని అంటే వైకాపా వాళ్లు లోకేష్ దళితులను కించపరిచినట్లు మార్ఫింగ్ చేసి ప్రచారం చేయడం దుర్మార్గం. గతంలో ఇలాంటి తప్పుడు ప్రచారాలతో లబ్ధిపొందారు. కానీ ఇప్పుడు బెడిసి కొడుతుంది. ఇప్పుడు వైకాపా వాళ్లు నిజం చెప్పినా జనం నమ్మే పరిస్థితి లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### దళితులు సమిధలు!

రాష్ట్రంలో గత ఎన్నికల్లో దళితులంతా ఏకపక్షంగా వైకాపాకి ఓట్లువేసి వైకాపా అధికారంలోకి రావడానికి ఎంతగానో తోడ్పడ్డారు. మరి వారికి ఒనగూరిన ప్రయోజనాలు ఏమీ లేకపోగా పలు విధాలవివక్షకు గురవుతున్నారు.మాస్క్ అడిగిన పాపానికి సుధాకరరావు ఉదంతం నుంచి కోడికత్తి శీను వరకు పాలకుల దుర్మార్గం బయటపడింది.అభిమానంతో కోడికత్తి డ్రామా ఆడితే బెయిల్ లభ్యంకాక నాలుగు సంవత్సరాలుగా జైల్లో మగ్గటం చూస్తున్నాం.ఇంకా ఆకేసును సాగదీయాలని కుయుక్తులు దేనికో సామాన్యులకు అర్థంకాదు. మరోవైపు ఓ దళిత డ్రైవరును హత్య చేసి డోర్ డెలివరీ చేసిన అధికార పార్టీ నాయకునికి బెయిల్ లభ్యమవటం, భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలకడం చూశాం.వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో కూడా నిందితులు చట్టానికి దొరక్కుండా ఆడిన విన్యాసాలు చివరకు న్యాయస్థానం ఒత్తిడితో సిబిఐ దర్యాప్తు వేగవంతం చేసి అరెస్ట్‌చేస్తే మరల అరెస్ట్‌కు వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అసలు సిబిఐ దర్యాప్తుకుఅడుగడుగునా ఆటంకాలు కల్పించారు. ఏమి ఆశించి ఓట్లు వేశారు దళితులంతా ఓసారి సమీక్షించుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయాలి

వేసవి రద్దీ దృష్ట్యా ప్రధాన నగరాల మధ్య ప్రత్యేక రైళ్లు తిరిగే విధంగా ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం ఉంది. కానీ ఇవి కేవలం వారం రోజులముందు మాత్రమే రైల్వే అధికారులు ప్రకటిస్తున్న కారణంగా కొంత మందికి మాత్రమే తెలియడం వలన బెర్తులు పూర్తిగా నిండకుండానే ప్రయాణిస్తున్నాయి. కావున సంబంధిత అధికారులు నెల రోజుల ముందే ప్రత్యేక రైళ్ల వివరాలు ప్రకటించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉపాధ్యాయులు నూతన నైపుణ్యాలను ఒడిసిపట్టాలి!

**ఉపాధ్యాయులు తమ వృత్తి నిర్వహణలో వారికున్న జ్ఞానాన్ని, వారి బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవడం అనేది ప్రధానమైనది. ఉపాధ్యాయుల వృత్తినైపుణ్య ప్రతిభలు విద్యార్థులకు మెరుగైన బోధనను అందించడానికి, వారు లేవనెత్తు ప్రశ్నలకు, సబ్జెక్టుపరమైన సందేహాలను చాలా సులభంగా నివృత్తి చేయడానికి టీచర్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అనే అంశం ఒక ప్రధాన భూమిక వహిస్తుంది. ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ నిరంతర విద్యార్థిగా కొంగ్రొత్త విషయాలను నేర్చుకోవడం, అధ్యయనం చేయడం, అవగాహన చేసుకోవడం, తద్వారా విద్యార్థి మేధో సంపత్తికి తోడ్పడు పదునైన విజ్ఞానాన్ని జోడించడం ఈ నూతన విద్యావిధాన ప్రధానాంశం.**

మల్లాడి శ్రీనగేష్

విద్యార్థులు 21వ శతాబ్దాన్ని అనుకరించేలా అవసరమైన సామర్థ్యాలను తదనుగుణమైన నైపుణ్యాలను పొందడానికి పాఠశాలలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ శిక్షణ నిర్వహించే గురువుల నైపుణ్యాలు తప్పక పెరగాలని, మారుతున్న కాలం, విద్యార్థుల అవసరాలు, ప్రపంచీకరణతో ఎదురొడ్డి పోరాడాల్సిన విద్యానైపుణ్యాల అవశ్యకతను గుర్తెరిగి ఉపాధ్యాయులు తమ బోధనా పటిమను పెంచుకోవాలన్నదేనూతన విద్యావిధానం ప్రధాన భూమిక. నూతన విద్యావిధానం ఉపాధ్యాయులను విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాల సాధనలో ప్రధాన కర్తగా అభివర్ణించింది.వారి వృత్తి విద్యానైపుణ్యాలను మెరుగుపరచి నిరంతర వృత్తి విద్యానైపుణ్యాల మెరుగుదల కోసం ప్రత్యేక సిపిడి (కంటిన్యూస్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్) అనగా నిరంతరం వృత్తి విద్యా శిక్షణల ద్వారా ఉపాధ్యాయులను ఒక పరిపూర్ణ నైపుణ్య వేత్తలుగా తయారుచేసి విద్యావ్యవస్థలో ఒక సమూలమైన సంస్కరణలు తీసుకురావడానికి 21వ శతాబ్దపు నైపుణ్యాలతో నాణ్యమైన విద్యా ఫలాలను అందరికీ అందించాలని నూతన విద్యావిధాన రూపకర్తలు, ప్రభుత్వం భావించి ఈ విధాన అమలుకు వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ ప్రక్రియలో ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం 50 గంటల నిడివి గల నిరంతర వృత్తి విద్యా అభివృద్ధికి ఒక ప్రణాళిక ద్వారా ఎన్.సి.ఆర్.టి ద్వారా ప్రత్యేక శిక్షణలు అందించడానికి విద్యావిధానంలో వెలుసుబాటు కల్పించింది. ఈ విధానం ద్వారా ఉపాధ్యాయుల్లో ఒక నూతన ఉత్సాహాన్ని నింపడానికి, అభ్యసనఅనేది నిరంతర ప్రక్రిగా అందరిలోనూ చొచ్చుకునేలా చేయడం కూడా సిపిడి ప్రధాన ఉద్దేశ్యం.21వ శతాబ్దపు నైపుణ్యాలలో ప్రధానంగా వినూత్న బోధనా పద్ధతులు, కృత్యాధార బోధన, కళల ద్వారా, ఆటలు పాటలు, కథలు వల్లించడం వంటి వివిధ ప్రక్రియలను బోధనలో జోడించి విద్యార్థుల అవసరాలను, ఆసక్తిని స్థానికతను, ప్రాంతీయంగా ఉన్న సాంఘిక విషయాలను జోడించి బోధనా ప్రక్రియలుండాలని నూతన విద్యావిధానం నొక్కి వక్కాణించింది. అంతేగాక ఈ రంగాల ద్వారా విద్యాబోధన జరగడానికి ఉపాధ్యాయులకు తగిన శిక్షణ, ఉపాధ్యాయులు అవసరాలను, ఆసక్తిని పరిశీలించి శిక్షణా కార్యక్రమాలు రూపొందించబడేలా విధాన కల్పన జరిగింది.ఈ దిశగా ఎన్.సి.ఆర్.టి ఒక ప్రత్యేక మార్గదర్శకాన్ని తయారు చేసి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాలు ఈ మార్గదర్శకాల ద్వారా ఉపాధ్యాయులందరికీ బ్లైండెడ్ పద్ధతిలో అనగా ప్రత్యక్ష, ఆన్‌లైన్ పద్ధతుల ద్వారా నిరంతర శిక్షణా తరగతులను నిర్వహించి విద్యావ్యవస్థకు ఆయువుపట్టు అయిన ఉపాధ్యాయులను అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం తలపెట్టింది. ఈ ప్రక్రియలో ప్రధానోపాధ్యాయుల, సబ్జెక్టు సంబంధిత ఉపాధ్యాయులు అందరికీ ప్రత్యేక శిక్షణ తప్పనిసరి గనుక ప్రస్తుతం పిల్లలు ఎదుర్కొంటున్న అభ్యసనా సామర్థ్యలోపాలను సరిదిద్దడం రాబోవు విద్యాసంవత్సరానికి మరిన్ని వ్యూహాలతో ముందుకు సాగడానికి ఉపాధ్యాయులకు ఓ సువర్ణావకాశమని చెప్పొచ్చు.ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అనగా ఉపాధ్యాయులు తమ వృత్తి నిర్వహణలో వారికున్న జ్ఞానాన్ని, వారి బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవడం అనేది ప్రధానమైనది. ఉపాధ్యాయుల వృత్తినైపుణ్య ప్రతిభలు విద్యార్థులకు మెరుగైన బోధనను అందించడానికి, వారు లేవనెత్తు ప్రశ్నలకు, సబ్జెక్టుపరమైన సందేహాలను చాలా సులభంగా నివృత్తి చేయడానికి టీచర్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అనే అంశంఒక ప్రధాన భూమిక వహిస్తుంది.



ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ నిరంతర విద్యార్థిగా కొంగ్రొత్త విషయాలను నేర్చుకోవడం, అధ్యయనం చేయడం, అవగాహన చేసుకోవడం, తద్వారా విద్యార్థి మేధో సంపత్తికి తోడ్పడు పదునైన విజ్ఞానాన్ని జోడించడం ఈ నూతన విద్యావిధాన ప్రధానాంశం. అందుకే ఒకఅంశం ఉపాధ్యాయుల గురించి ఎప్పుడూ చాలామంది ప్రస్తావిస్తారు. 'నేను బోధించను నా విద్యార్థులను ఆలోచింపచేస్తాను' అని ఉపాధ్యాయుల తమ బోధనాప్రక్రియలతో నిరూపించేలా ప్రయత్నించాలనేది ప్రధాన నినాదం. ఉపాధ్యాయ వృత్తి ఒక నోబెల్ వృత్తియని అందరికీ తెలుసు.ఎందుకనగా ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి పునాదులు వేస్తారు. నవసమాజ నిర్మాణానికి కావలసిన ప్రతిభాపాటవాలు కలిగిన భావితరాలను నిర్మించే విద్యార్థులను ఒక ఉపాధ్యాయుడే తయారు చేయగలరు.అందుకు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తమకుతాము తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఒక ప్రణాళిక ప్రకారం తమ బాధ్యతలను తాము నిర్వహిస్తూనే ప్రొఫెషనల్‌గా ఎదగడానికినిర్విరామకృషి చేయాలి.తద్వారా తాను ఎదుగుతూ తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి వారు సాధించే విజయాలతో పొంగిపోవడం ఉత్తమ ఉపాధ్యాయుని సహజతత్వమని అందరికీ విదితమే. ఉపాధ్యాయులు తమ వృత్తిలో పరిణతి సాధించాలంటే ప్రధానంగా విద్యార్థుల నేపథ్యాలను గ్రహించి ఆయా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించడానికి సరిపడు బోధనా పద్ధతులను సమీకరించుకోవడం తప్పనిసరి. ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తాను ఉద్యోగ బాధ్యతలను నిర్వహించే ప్రాంతంలో అందరితో మంచి సత్సంబంధాలను ఏర్పరచుకొని విద్యార్థుల కుటుంబ నేపథ్యాలను అవగాహన చేసుకోవాలి. తద్వారా తాను పనిచేయు ప్రాంత సాంఘిక పరిస్థితులను పూర్తిఅవగతం చేసుకో వడం, విద్యార్థుల నేపథ్యాలకనుగుణంగా తన బోధనా వ్యూహాలు రచించి అమలుచేయడానికి వెసులుబాటు కలుగుతుంది. ఎందుకనగా పాఠశాల యాజమాన్యం పాఠశాల నిర్వహణలో బహుళ పాత్రలను కనబరచి పనిచేయాల్సి ఉంటుంది. అనగా పాఠశాల నాణ్యమైన, సమ్మిళిత విద్యాలక్ష్యంతో ఉపాధ్యాయుడు తనబాధ్యతలను నిబద్ధతతో ఆయా పాత్రలను ఒకదానికొకటి పరస్పరం అనుసంధానం చేసుకుంటూ పనిచేయాల్సిన సందర్భాలెన్నో గోచరిస్తాయి. అంతేకాక పాఠశాల ప్రాంత ప్రజలతో, తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి చేయాల్సిన అవశ్యకత చాలాఉన్నది.అనగా అక్కడఉన్న సంస్కృతి, అలవాట్లు, భాష, ఆచారాలు,వారి సాంఘిక, ఆర్థిక నేపథ్యాలను అవగాహనతో తన అనుభవాలను పోల్చుకుంటూ ఆ ప్రాంత ప్రజలతో,తల్లిదండ్రులతో మమేకమై వృత్తినిర్వహించాల్సి ఉంటుంది. పాఠశాల అనేది సామాజికతను నేర్పించే ఒకసంస్థగా విద్యార్థులకు పాఠ్యపుస్తక విషయాలే కాకుండా స్థానికతను నేర్పించే నేపథ్యంతో పాఠశాలఉపాధ్యాయుడు తోటివిద్యార్థులతో స్నేహపూర్వక వాతావరణంలో అభ్యసనను నిర్వహిస్తూ తమ పాఠశాలను ఓ స్థానిక సంస్కృతీ సారస్వత కేంద్రంగా రూపొందించడం ఓప్రధాన లక్ష్యమని చెప్పవచ్చు.ఈ దిశగా ఉపాధ్యాయులు తమవంతు కృషితో అనేక పాఠశాలలను మెరుగుపరచడమే కాదు కరోనా లాంటి కష్ట సమయాల్లో కూడా తమ విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ ప్రాణాలు సైతం అడ్డుపెట్టి ఇంటింటికి తిరిగి విద్యార్థులకు చదువు ఆటంకం లేకుండా కృషిచేసిన గురువులెందరినో మనం ప్రత్యక్షంగా చూశాం,విన్నాం.ఈ దిశగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అనే వ్యత్యాసంలేకుండా విద్యార్థులపట్ల ఎటువంటి వివక్ష లేకుండా విద్యార్థుల నేపథ్యాలను బట్టికొత్త నైపుణ్యాలను అలవరుచుకుంటూ విద్యార్థుల ప్రతిభాపాటవాలను, అభ్యసనాల సామర్థ్యాలను పెంపొందించడమేకాకుండా ఒక ఉత్తమ పౌరుడిగా ప్రతి విద్యార్థిని చక్కదిద్దడం నూతన విద్యావిధాన లక్ష్యంగా మనం వింటూనే ఉన్నాం.దీనికి ఉపాధ్యాయుడు తనవంతు ప్రయత్నాన్ని నిరంతర ప్రక్రియగా గుర్తించి తగినకృషి చేపట్టడం వలన నూతన విద్యా లక్ష్యాలు ఉపాధ్యాయుల నిరంతర వృత్తి నైపుణ్యాల ప్రణాళికలకు ఒకకొత్త ఊపిరి పోసినట్టవుతుంది. బాలలకు 21వ శతాబ్దపు నైపుణ్యాలనుఅందించడంలో కృతకృత్యులు కావడానికిఈ ప్రక్రియలు ఓచక్కని తార్కాణమై ఎందరికో స్ఫూర్తిదాయకమవుతుంది.●

# జలవనరులే ఆహార ఉత్పత్తి కేంద్రాలు!

బి.మధుసూదన్‌రెడ్డి

ప్రకృతికి సవినయ ప్రణతులు. ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులతోనే ప్రాణికోటి మనుగడ సుసాధ్యం అయింది. ఏమీ ఆడగకుండా అన్నీ అందుబాటులో ఉంచింది భూమాత. గాలి, నేల, నీరు అనే మూడు అత్యుత్తమ వనరులను దేవతలుగా పూజించే సంస్కృతి మనది. నేలతల్లి, వాయుదేవుడు, గంగామాతలను ఆరాధిస్తూ మానవ జీవితాలు సుసంపన్నం అవుతున్నాయి. నీరు ప్రాణాధారమయింది. నీటి నిల్వల్లో సాగరాలు, సరస్సులు, చెరువులు, ఆనకట్టలు, భూగర్భజలాలు, ఉపరితల జలాలు, మంచు కొండలు, గ్లేసియర్లు, లాంటివి ప్రముఖంగా వస్తాయి. ఉపరితల జలనిధులు, భూగర్భజల సంపదలతోనే సకల జీవరాశులు మనుగడను సాగిస్తున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. భూ ఉపరితల జలాలతో పాటు భూగర్భజల వనరులను కాపాడుకోవడానికి వేర్వేరు మార్గాలను అనుసరించాల్సి ఉంటుంది. ఉపరితల జల నిధులు పెరిగితే భూగర్భజలాలు సమృద్ధిగా లభిస్తాయనే విషయం మనకు తెలుసు. ఊరి చెరువు మత్తడి దునికితే ఆ ఊరి వ్యవసాయ బావుల్లో భూగర్భజలవనరులు పొంగిపొర్లుతూ గ్రామ దేవత సస్యశ్యామలంగా హరిత తివాచీలను పరిచినట్లు ఆనందాల విందును చేస్తుంది.కానీ నానాటికీ తరిగిపోతున్న ఉపరితల జలరాసులను కళ్లారా చూస్తున్న మానవ సమాజం తగుముందు జాగ్రత్తలను తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. పారిశుద్ధ్య వ్యవస్థలు, పరిశ్రమలు, వ్యవసాయం, పర్యావరణ వ్యవస్థలు, వాతావరణ మార్పులకు భూగర్భ ఉపరితల జలాలు ఆధారమని తెలుసుకోవాలి. భూగర్భజలనిధులు తరిగిన కొలదీ నీటి కొరత, నీటి నాణ్యతకు తూట్లుపడటం జరుగుతున్నది. మే 2022లో నిర్వహించిన 'గ్రౌండ్ వాటర్ కీ టు ది సస్టేనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్' అనబడే అంతర్జాతీయ సదస్సుతోపాటు 08 డిసెంబరు 2022న జరిగిన 'యూయన్-వాటర్ సమ్మిట్ ఆన్ గ్రౌండ్ వాటర్'తోపాటు మార్చి 23-24లో నిర్వహించిన యూయన్ వాటర్ కాన్ఫరెన్స్ 2023 నేపథ్యంలో భూగర్భజల అంశానికి మరోసారి ప్రాధాన్యం సంతరించుకున్నది. ప్రపంచ దేశాల్లో భూగర్భజలాల మీద ఇండియా అత్యధికంగా ఆధారపడి ఉన్నది. 2017లో 248.69 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు అందుబాటులో ఉండగా, ఇండియాలో వాడబడే భూగర్భ నీటి




నిధుల్లో 89శాతం వ్యవసాయ రంగానికి, 9శాతం గృహ అవసరాలకు, రెండు శాతం పారిశ్రామిక అవసరాలకు వాడుతున్నాం. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు అంచనాల ప్రకారం వార్షికంగా అందుబాటులోఉండే భూగర్భజలాల్లో 70శాతం వరకు మాత్రమే వాడుకోవచ్చని నిర్ణయించారు.భారతదేశం 2004లో 58శాతం, 2017లో 63 శాతం వరకు భూగర్భజలాలను వినియోగించడం గమనించారు. దేశంలోని పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, చండీఘర్, హిమాచల్, తమిళనాడు,పుదుచ్చేరి రాష్ట్రాలుదాదాపు 70శాతం వరకు వాడడం జరిగింది. భారతంలోని 22 రాష్ట్రాలు యూటీల్లోని 534 జిల్లాల్లోని 202 జిల్లాలు దాదాపు 71నుంచి 385 శాతం వరకు వినియోగించుకోవడం మరింత భయానికి కారణమవుతున్నది. 2030నాటికి దేశంలోని అన్ని జిల్లాలు 70 శాతంవరకు మాత్రమే వాడుకునేలా చర్యలు తీసుకోవడం ప్రారంభమైంది. భూగర్భజలాలను అధికంగా తోడినప్పుడు జలంలో ప్రమాదకర ఫ్లోరైడ్, ఐరన్, లవణ ధర్మం, నైట్రేట్స్, ఆర్సెనిక్ పరిమాణాలు పెరిగి ప్రజారోగ్యం సంక్షోభంలో పడవచ్చని హెచ్చరిస్తున్నారు. 2006లోనే 109 జిల్లాల్లో నైట్రేట్ సమస్యలను ఎదుర్కోగా నేడు 335 జిల్లాల నీటి నాణ్యతలు ప్రమాదపు అంచున నిలబడడం గమనించారు. ప్రస్తుత సెంట్రల్ వాటర్ కమిషన్‌తోపాటు సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డులను ఏకంచేస్తూ భూగర్భ, ఉపరితల జలాల నియంత్రణకు నడుం బిగించాలని 2016లోనే మిహిర్ షా కమిటీ సిఫార్సు చేయడం కూడా గుర్తుచేసుకోవాలి.స్థానిక వనరులను దృష్టిలో ఉంచుకొని వర్షం నీరు, ఉపరితల జలం, నేలలో నీరు (సాయిల్ వాటర్), భూగర్భజల లభ్యతలను పరిగణనలోకి తీసుకొని అవసరప్రణాళికలు రూపొందించాల్సి ఉంటుంది. భూగర్భజలాలతో ఉపరితల జలాలను అనుసంధానం చేయడానికి ప్రాంతాల వారీగా చొరవ తీసుకోవాలి.ఉపరితల, భూగర్భజలాల లభ్యతల ఆధారంగానే వ్యవసాయ పంటలను,పంటల సాంద్రతలను నిర్ణయించుకోవాలి. నేడు పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత కరెంట్ అందుబాటులో ఉంచడంతో రైతులు విచక్షణారహితంగా వేయి మీటర్లలోతు వరకు బోర్లను వేసి భూగర్భజలాలను పాతాళంలోంచి పైకి లాగడంతో భవిష్యత్తుతరాలు ప్రమాదంలో పడనున్నాయని గమనించాలి. భూగర్భజలాలతో నీటిఎద్దడి, శుష్క భూములు, పాక్షిక శుష్క ప్రాంతాల అవసరాలు తీరడానికి ప్రభుత్వ చట్టాలకు మరింత పదును పెట్టాల్సిన అగత్యం ఏర్పడుతున్నది. భూగర్భ జలాల లభ్యతతో సామాజిక, పర్యావరణ సవాళ్లు ముడిపడి ఉన్నాయి. ప్రభుత్వాలు సాంకేతిక, ఆర్థిక,న్యాయపరమైన, పాలన పరమైన మధ్యవర్తిత్వాలు సకాలంలో జరిగితేరాబోయే తరాలకు నీటిలభ్యత సమస్యలు ఉండవని గమనించాలి.జలంతో జీవనం, జీవనంతోనేఆరోగ్యం సిద్ధిస్తాయని ఆశిద్దాం. భూగర్భ,ఉపరితల జల వనరులను అమూల్యజాతి సంపదగాగుర్తించి కాపాడుకోవాలి.●

# ప్రపంచ ఆరోగ్యసంస్థ ముందు ఎన్నో సవాళ్లు!

కనుమ ఎల్లారెడ్డి

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) 1948 ఏప్రిల్ ఏడున ప్రారంభమైనది. వివిధ దేశాలలో ప్రజలకు ఆరోగ్యమే లక్ష్యంగా, అంటువ్యాధుల నిరోధానికి, ప్రపంచ దేశాల మధ్య సమన్వయం, సహకారం పెంపొందించడం దాని లక్ష్యం, ఆశయంగా ఏర్పడింది. దీని ప్రధాన కార్యాలయం జెనీవాలో ఉంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఏర్పడి దాదాపు 75 సంవత్సరాలు అవుతోంది. ఇటీవలే 75వ వార్షికోత్సవం కూడా జరుపుకుంది. కేవలం వార్షికోత్సవం జరుపుకోవడమే కాదు ఆ దిశలో ఎన్నో చర్యలుచేపట్టి ప్రజలకు ఆరోగ్యం అందించింది.ముఖ్యంగా అంతుపట్టని వ్యాధుల నుంచి ప్రజలను కాపాడటం, వాటి నుంచి ప్రజలను బయట పడవేయడం, వ్యాధుల నుంచి ప్రజలకు అవగాహన కల్పించడం ప్రపంచ ఆరోగ్య సంస్థ సాధించిన పురోగతి. ఇవే కాకుండా అనేక వ్యాధుల నిర్మూలనకు తీవ్రమైన కృషి సల్పింది. దానితో ముఖ్యంగా 99 శాతం పోలీయో నిర్మూలన, స్మాల్ ఫాక్స్ నిరోధం వీటి మహమ్మారి నుంచి బయట పడి సంపూర్ణ ఆరోగ్యం సాధించడం గొప్ప సంగతి. గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారం అందించడం, ఇందులో భాగంగా ప్రసూతి మరణాలు తగ్గించడం ముఖ్య పరిణామం. ప్రతి గర్భిణీ స్త్రీకి బలవర్ధకమైన ఆహారం అందించడం ముఖ్య లక్ష్యంగా పెట్టుకుంది. గత మూడు సంవత్సరాల నుంచి ప్రపంచ ప్రజలను పీడించిన కొవిడ్, దానిని అంతం చేయడానికి ప్రపంచ ఆరోగ్యసంస్థ కొవిడ్ వ్యాక్సిన్ విశ్వంలోని అన్ని దేశాలకు వ్యాక్సిన్ అందించి సహకరించింది. ప్రజల ప్రాణాలు కాపాడింది. కొవిడ్‌తో ప్రజలు భయాందోళనలు పడుతున్న దృష్ట్యా అపోహలు, భయాలు తొలగించి ప్రపంచ ఆరోగ్యసంస్థ దాని విశ్వసనీయతను చాటుకుంది. ఏదో మొక్కుబడిగా కాకుండా ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం కోసం తీవ్రమైన కృషి చేస్తోంది. ఆరోగ్య సేవలో అసమానతలు ఉండకూడదు. అందరికీ ఆరోగ్యం ఇవ్వడమే దీని ప్రధాన లక్ష్యం.ఆరోగ్యంలో అసమానతలు పాటిస్తే దానికి విలువ ఉండదు.సంస్థ పేరు దెబ్బతింటుంది. దానికి మనుగడ కూడా ఉండదు. మానవ వికాసానికి హాని కలిగించే వాటిని నిర్మూలన చేయడం, వాటి ఉత్పత్తులను నిషేధించడం, వాతావరణాన్ని కాపాడటం దీని ప్రథమ కర్తవ్యం. వాతావరణంలో వస్తున్న మార్పులు కూడా హాని కలిగించేవే. అధిక ఎండ వేడిమి నుంచి




ప్రజలను కాపాడుకోవాలి. కొన్ని దేశాల్లో తీవ్రమైన ఎండవేడిమి వల్ల ప్రజలకు ముప్పు వాటిల్లుతోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లాలో ఓ పెద్ద కొండశిల తీవ్రమైన వేడిమికి పెద్ద శబ్దంతో పగుళ్లు వచ్చింది. ఆ కొండ శిలనుంచి పొగ రావడం రాళ్లు చిన్నచిన్న తునకలుగా ఉండటం అక్కడి ప్రజలకు ఆందోళన, ఒకింత భయం కలిగించింది. ఇటువంటివి ఎందుకు సంభవిస్తున్నాయో తెలుసుకొని వాటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించడం కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ బాధ్యత. వర్షాలు సకాలంలో కురవక, పశువులకు గ్రాసం లభించక సంక్షోభం ఏర్పడినప్పుడు కూడా తగిన చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ ట్రేడోస్ అధనోమ్ ఘెబ్రె మెసెన్ మాట్లాడుతూ నేడు విశ్వంలో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడానికి మేము ఎప్పుడూ ముందు ఉంటాం. అయితే కొన్ని సవాళ్లు ముందున్నాయి.ఇంకా పరిష్కారం కాని సమస్యలున్నాయి. దానికి తగిన కార్యాచరణ రూపొందించుకోవాలి. ఒక విధానంతో పనిచేస్తే ఇవన్నీ సరిదిద్దుకోవచ్చు ముఖ్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థలో ఆరోగ్య కార్యకర్తల కొరత తీవ్రంగాఉంది. అందునిమిత్తం ఆరోగ్యసిబ్బందిని పెంచుకోవడం, వారికి ఉత్తమ శిక్షణ ఇవ్వడం చేయాలి. 2030 నాటికి అంతర్జాతీయపరంగా ఆరోగ్య కార్యకర్తల కొరత అధిగమించాలి. అందరికీ నాణ్యమైన ఆరోగ్యం అందించడమే ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆశయం కావాలి అని ట్రేడోస్ పేర్కొన్నారు. పేద, వర్తమాన దేశాలలో నర్సుల కొరత వేధిస్తోంది. 2025 నాటికి ఈ నర్సులకు ప్రాథమిక అత్యవసర సంరక్షణపై ఒక అవగాహన ఉండాలి. అందుకు ఒక కార్యక్రమం ఏర్పాటు చేయాలి. ఆ దిశలోనే గ్లోబల్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ శ్రీకారం చుట్టింది. ఇది నెరవేరితే విశ్వంలోని అన్ని దేశాల ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అనే ఆశయం నెరవేరినట్లు అవుతుంది. ఒక సంస్థ ఏర్పడి 75 ఏళ్ల పూర్తి అయిన దరిమిలా ఎంతవరకు ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాం అని మననం చేసుకుంటే చేయవలసినది ఇంకా చాలా ఉందనిపిస్తోంది. కేవలం ప్రపంచ ప్రజల ఆరోగ్యం కోసమే ఈసంస్థ పాటుపడుతుంది. ఎన్ని వైరస్‌లు వచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టినా సంస్థ అందించిన సహకారంతో చాలావరకు ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి బయటపడి తన ఉనికిని కాపాడుకుంది. 75 ఏళ్ల ఈ ప్రస్థానంలో ఎన్నో విజయాలు వచ్చాయి.దానికి వివిధ దేశాధినేతల ప్రోత్సహం ఉంది. అదే స్ఫూర్తితోనే ప్రపంచ దేశాల ప్రజలకు ఎప్పుడు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆరోగ్య దర్పిగా ఉంటుంది. ●

# తైవాన్ జలసంధిలో అమెరికా యుద్ధనౌక

**తైపేయి, ఏప్రిల్ 17:** అమెరికా నావికాదళం యుద్ధనౌకలు యుఎస్‌ఎస్ మిలియస్ తైవాన్ జలసంధిగుండా ప్రయాణించింది. ఇప్పటికే తైవాన్‌పై యుద్ధానికి సన్నద్ధం అవుతున్న చైనా,



తైవాన్‌చుట్టూ విమానాల విన్యాసాలు, సైనిక చర్యలకు సిద్ధం అవుతున్నతరుణంలో అమెరికా యుద్ధనౌక తైవాన్‌జలసంధిగుండా ప్రయాణించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తైవాన్ తమ ప్రాదేశిక ప్రాంతమని చైనా వాదనలు ఇప్పటికీ వినిపిస్తూనే ఉంది. తైవాన్‌లో మూడురోజులపాటు విన్యాసాలుకూడా జరిపి దేశప్రజల్లో ఆందోళనలను రేకెత్తించింది. ద్వీపకల్పదేశాన్ని స్తంభింపచేసే లక్ష్యంతోనే చైనా యుద్ధ విన్యాసాలుచేస్తుందని అమెరికా ఇప్పటికీ ఆరోపిస్తూనే ఉంది. తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ ఇన్‌వెన్ ఇటీవలే అమెరికాప్రతినిధులసభ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీని కలిసి చర్చలుజరపడం కూడా చైనాకు సుతరామూ ఇష్టంలేదు. అయితే అమెరికా యుద్ధనౌక నిత్యం నిర్వహించే కసరత్తులో భాగంగానే తైవాన్ జలసంధిలోప్రయాణించిందని, అక్కడ లోతైన సముద్రం కావడంతో ఆప్రాంతం గుండా వెళుతుందని అంతర్జాతీయ చట్టాలకు లోబడే తమనౌక ఆప్రాంతంలో సంచరించిందని అమెరికా నావికాదళం ప్రకటించింది.

ఇండోపసిఫిక్‌ప్రాంతంలో స్వేచ్ఛా వాణిజ్య విస్తరణ, జలరవాణాకు ఆటంకాలు ఎదురుకాకుండాచూసేందుకు అమెరికా కట్టుబడి ఉందని ఇప్పటికేప్రకటించింది. అందులోభాగంగానే ఇపుడు తైవాన్ జలసంధిగుండా యుద్ధనౌక ప్రయాణించిందని తైవాన్ పాలకులు పేర్కొంటున్నారు.

# బాంబుల తయారీదిట్ట 'గుడ్డుముస్లిం' పై యుపి పోలీస్ ఫోకస్

**లక్నో,ఏప్రిల్ 17:** గ్యాంగ్‌స్టర్ రాజకీయ నేత ఆతిక్ అహ్మద్ సోదరుల హత్యతర్వాత ఆనాటి ఉమేష్‌పాల్ హత్యకేసుకు సంబంధించి గుడ్డుముస్లిం అనే వ్యక్తిపైనే ఇపుడు యుపి పోలీసులు ఫోకస్‌పెంచారు. గ్యాంగ్‌స్టర్ ఆతిక్ మహ్మద్‌కు కీలకంగా పనిచేసిన గుడ్డుముస్లిం ఉమేష్‌పాల్ ఎఫ్‌ఐఆర్‌లో ఉన్న నిందితులు పది మందిపేర్లలో ఈతని పేరుకూడా ఉంది. వారిలో ఆరుగురు చనిపోగా గుడ్డ ముస్లింతోపాటు నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఉమేష్‌పాల్‌ను ప్రయాగరాజ్‌లోనే కాల్చి చంపారు. సిసిటివి కేమేరాల్లో ఈ హత్య కూడా రికార్డు అయింది. రెండు రోజుల క్రితం ఆతిక్ సోదరులను హత్యచేసిన తర్వాత ఇపుడు గుడ్డుముస్లిం పేరు తెరపైకి వచ్చింది. ఆతిక్‌సోదరుడు అష్రాప్ అసలు బాంబుల తయారీ గుడ్డుముస్లిం అని చెపుతుండగానే ఆతనిపై బుల్లెట్ల వర్షం కురిసింది. ఇద్దరు చనిపోవడం ఆపై విచారణకమిటీ ఏర్పాటుచేయడం అంతా తెలిసిందే. అయితే వారినోట వినిపించిన గుడ్డుముస్లిం చిన్ననాటినుంచే నేరాల్లో ఆరితేరినట్లు తేలింది. 1977 బ్యాచ్ పోలీస్ అధికారి మాజీ డిజిపి బ్రిజ్‌లాల్ గుడ్డుముస్లిం చరిత్ర మొత్తం వెల్లడించారు. బాంబులు చేయడంలో సిద్ధహస్తుడు, బైక్‌పై వెళుతుండగానే అప్పటికప్పుడు బాంబులు తయారుచేసి గురిచూసి విసిరేయ గల సమర్ధుడు. ఉత్తరప్రదేశ్‌లో ఉన్న అనేక క్రిమినల్ గ్యాంగులతో సంబంధాలున్నాయి. ఆతిక్‌సోదరుల హత్యలో గుడ్డుఇపుడు స్థావరాలు మారుస్తున్నాడు. తాజాగా ఆతడు కర్ణాటకలో ఉన్నట్లు తేలింది. అలహాబాద్‌లో పుట్టిన గుడ్డు ముస్లిం లక్నోకు వెళ్లాడు. పిన్న వయసులోనే నేర గాళ్లతో సంబంధాలున్నాయి. 1997లో ఒక పిఇటిని హత్యచేసిన కేసులో అరెస్టు అయ్యాడు. అయితే సాక్ష్యాలు లేక విడుదలయ్యాడు. రకరకాల నేరాలతో సంబంధం ఉండటంతో గుడ్డూ బీహార్‌కు పరార్ అయ్యాడు. తర్వాత 2001లో పోలీసులు అరెస్టుచేసారు. జైలులో ఉన్న గుడ్డును ఆతిక్ అహ్మద్ విడిపించడంతో ఆతడికి విధేయుడిగా మారాడు. ఉమేష్‌పాల్ హత్యకేసులో కూడా గుడ్డుపాల్గొన్నాడు. గుడ్డు అనారోగ్యం పాలయిన కాలంలో ఆతిక్ ఆతడికి ఎనిమిది లక్షలుసాయంచేసాడు. ఆ సాయంతో మరువలేని కృతజ్ఞతను పెంచుకున్న గుడ్డుముస్లిం ఉమేష్‌పాల్ హత్యకు పేలుడు సామగ్రిని తయారుచేసి ఇచ్చాడు. గ్యాంగ్‌స్టర్ల వ్యూహాలు ఎలా ఉంటాయన్నది గుడ్డుకు మొత్తం తెలుసు. ఆతిక్‌కోసం మారణాయుధాలను పంజాబ్ మీదుగా రవాణాచేసి అందచేసే వాడని అంచనా. ఆతిక్ భార్య షైం ఇష్టాప్రవీణ్‌ను కూడా అరెస్టుచేసేందుకు యోచిస్తున్నారు. గుడ్డుముస్లింను అరెస్టుచేస్తే ఆతిక్ భార్య ఆచూకీ తెలుసుకోవచ్చని అంచనా. బాంబుల తయారీలో దిట్ట అయిన గుడ్డుముస్లిం బుల్లెట్లతో కాకుండా బాంబులు గురిపెట్టి విసిరి హత్యలు చేయడంలో అందెవేసిన చేయిగా మారాడు. అనేక మాఫియాడాన్లకోసం పనిచేసాడు. వారిలో ధనంజయ్‌సింగ్, అభయ్‌సింగ్;



ముక్తార్ అన్సారిలకు కూడ ఆపనిచేసాడు. గడచిన పదేళ్లగా ఆతిక్ అహ్మద్‌కు పనిచేస్తున్నాడు. లక్నోలో సంచలనం కలిగించిన పీటర్‌గోమ్స్ హత్యకేసులో కూడా గుడ్డుముస్లిం పేరు ఉంది. గత ఫిబ్రవరిలో జరిగిన ఉమేష్‌పాల్, ఆయన గన్‌మెన్ల హత్యకేసు తర్వాత రెండు నెలల్లోపే కేసులో నిందితులుగా ఉన్న ఆతిక్ గ్యాంగ్ మెజార్టీ సభ్యులు హతమయ్యారు. ఆతిక్ అహ్మద్, సోదరుడు అష్రాప్, కుమారుడు అసద్, సహచరులు అర్బాజ్, విజయ్‌చౌదరి అలియాస్ ఉస్మాన్, గులామ్ హసన్‌లు ఎన్‌కౌంటర్లలో హతులయిన సంగతి తెలిసిందే.



# ఆ నలుగురు జవాన్లను కాల్చింది సైనికుడే
## బఠిండా ఘటనలో నిందితుడి అరెస్టు

**ఛండీగఢ్, ఏప్రిల్ 17:** పంజాబ్‌లోని అత్యంత కీలకమైన బఠిండా సైనిక స్థావరంలో ఇటీవల చోటు చేసుకున్న కాల్పుల ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో దర్యాప్తు చేపట్టిన పంజాబ్ పోలీసులు, సోమవారం ఓ జవానును అరెస్టు చేశారు. ఈ మేరకు బఠిండా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గుల్నీత్ సింగ్ ఖురానా వెల్లడించారు. ఈ కేసులో తొలుత తమను తప్పుదోవ పట్టించిన సైనికుడే అసలు నిందితుడని, అతడే కాల్పులకు పాల్పడినట్లు ఖురానా తెలిపారు. ఈ మేరకు సైనిక స్థావరంలో గన్నర్‌గా విధులు నిర్వహిస్తున్న మోహన్ దేశాయ్ అనే సైనికుడిని ఈ కేసులో అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వ్యక్తిగత కారణాలతోనే నిందితుడు ఈ కాల్పులకు పాల్పడ్డారు. మృతి చెందిన జవాన్లతో ఇతడికి వ్యక్తిగత వైరం ఉంది అని ఎస్‌ఎస్పీ పేర్కొన్నారు. ఏప్రిల్ 12వ తేదీ తెల్లవారుజామున బఠిండా సైనిక స్థావరంలో చోటు చేసుకున్న కాల్పుల ఘటనలో నలుగురు జవాన్ల ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ ఘటనపై పంజాబ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో సాక్షిగా ఉన్న మేజర్ అషుతోశ్ శుక్లా వాంగ్మూలం ఆధారంగా పంజాబ్ పోలీసులు ఇద్దరు వ్యక్తులపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. నలుగురు అనుమానిత జవాన్లను అదుపులోకి తీసుకుని విచారించారు. ఈక్రమంలోనే మోహన్ దేశాయ్‌ను విచారించగా, అతడు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. వ్యక్తిగత తగాదాల కారణంగానే తన సహోద్యోగులను కాల్చినట్లు మోహన్ విచారణలో అంగీకరించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. మిలిటరీ స్టేషన్‌లోని శతఘ్ని విభాగానికి చెందిన బ్యారెక్స్‌లో నలుగురు జవాన్లు నిద్రిస్తుండగా, ఈ కాల్పు ఘటన చోటు చేసుకుంది. కాగా కాల్పుల తర్వాత బ్యారెక్స్ నుంచి కుర్తా-పైజామా ధరించి, ముఖానికి మాస్కులు పెట్టుకుని ఇద్దరు వ్యక్తులు బయటకు వచ్చినట్లు చెప్పింది మోహనే. నిందితుల్లో ఒకరి చేతిలో ఇన్సాస్ రైఫిల్, మరొకరి చేతిలో గొడ్డలి ఉండడం తాను చూశానని మోహన్ ఆర్మీ అధికారులకు చెప్పడం విశేషం. ఈ కాల్పుల ఘటనలో సాగర్ బన్నె (25), కమలేశ్ (24), యోగేశ్ కుమార్.జె(24), సంతోష్ ఎం.నగరాల్(25) ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరిది కర్ణాటక కాగా, మరో ఇద్దరిది తమిళనాడు. బఠిండా స్థావరం దేశంలోనే అతిపెద్ద సైనిక స్థావరాల్లో ఒకటి. ఇక్కడ 10వ కోర్ కమాండ్‌కు చెందిన దళాలున్నాయి.

# ప్రపంచంలో అతి పొడవైన మహిళ
## ఐదు గిన్నిస్ రికార్డులు, వెబ్ డిజైనర్‌గా ఉద్యోగం

**అంకారా, ఏప్రిల్ 17:** టర్కీకి చెందిన రుమేసాగెల్గీ(26) ప్రపంచంలోనే అతి పొడవైన మహిళగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు దక్కించుకున్నారు. టర్కీలోని సఫ్రన్‌బోలు జిల్లాలో 1997, జనవరి 1న జన్మించిన ఆమె ఎత్తు 7 అడుగుల 7 అంగుళాలు. కేవలం ఎత్తయిన మహిళగానే కాకుండా పొడవైన చేతులు, పొడవైన వేళ్లు, పొడవైన వెన్నెముకలాంటి ఐదు ప్రపంచ రికార్డులు ఆమె పేరిట నమోదయ్యాయి. నాలుగు నెలల చిన్నారిగా ఉండగానే ఆమె వీవర్స్ సింద్రోమ్ బారిన పడ్డారు. ఈ జన్యుపరమైన సమస్య వల్ల ఆమె ఎముకల్లో విపరీతమైన పెరుగుదల కనిపించింది. ఈ సింద్రోమ్ బారిన పడ్డవారిలో ముఖం, పాదాలు ఎక్కువగా సాగిపోతాయి. గొంతు బొంగురుగా వినిపిస్తుంది.



మెదడుపైనా ప్రభావం చూపుతుంది. కండరాలు వదులుగా ఉంటాయి. రుమేసాకు ఆరేళ్లు వచ్చేసరికి 5.8 అడుగుల ఎత్తు పెరిగింది. ప్రపంచంలో ఈ వ్యాధిన పడినవారు 50మంది మాత్రమే ఉన్నారు. అధిక ఎత్తు కారణంగా రుమేసా వెన్నెముక ఓవైపు వంగిపోయింది. దాంతో, ఆమె నడవడం కూడా కష్టంగా మారింది. వైద్యులు ఆమెకు కొన్నిచోట్ల రాడ్లు, స్క్రూలు అమర్చారు. ఆమె విద్యాభ్యాసమంతా ఇంటి వద్దే సాగింది. దాంతో, స్నేహితులతో ఆడుకోలేకపోయింది. అయితే, ఆమె తన మంచితనంతో ఎందరినో స్నేహితులుగా చేసుకున్నారు. ఆమె ఎక్కువసేపు కూర్చోవడమూ ఇబ్బందికరమే. దాంతో, ఆమె కోసం ప్రత్యేకంగా ఓ వ్యాన్‌ను ఆమె కుటుంబసభ్యులు తయారు చేయించారు. అందులోనే పడక ఏర్పాట్లూ చేశారు. టర్కిష్ ఎయిర్‌లైన్స్ రుమేసా ప్రయాణం కోసం 6 సీట్లను ఓ స్ట్రెచర్‌లా తయారు చేసింది. ఆరోగ్య సమస్యలు ఎన్ని ఉన్నా రుమేసా తన చదువును నిర్లక్ష్యం చేయలేదు

# జనాభా సర్వేతో పాటు కులగణన కూడా తక్షణమే చేపట్టాలి
## ప్రధాని మోడీకి ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే లేఖ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** దశాబ్దానికి ఒకపర్యాయంజరిగే జనాభా సర్వేతోపాటు కులగణనను కూడా తక్షణమే నిర్వహించాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ప్రధాని నరేంద్రమోడీకి లేఖరాసారు. ఇప్పటివరకూ కులగణన సర్వే జరక్కపోవడంతో క్షేత్రస్థాయికి ప్రభుత్వం అందించే వివిధ సామాజిక ఫలాలు చేరడంలేదని, అందువల్ల సామాజిక న్యాయం కూడా వారికి చేరువ కావడంలేదని ప్రత్యేకించి ఒబిసి కులాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఖర్గే పేర్కొన్నారు. కులాల వారీగా జనాభా వివరాలను అప్‌డేట్‌చేయాలని, అంతకుముందు ఉభయసభల్లో కూడా ఈ డిమాండ్‌ను లేవనెత్తానని ఆయన తన లేఖలో గుర్తుచేసారు. ఇతర విపక్ష పార్టీల నాయకులుసైతం ఈ అంశాన్ని ప్రస్తావించారని, కాంగ్రెస్ అధ్యక్ష హోదాలో ఈ లేఖను రాస్తున్నట్లు ఖర్గే తెలిపారు. యుపి ప్రభుత్వం సామాజిక ఆర్థిక కుల గణను 2011: 12 సంవత్సరంలో నిర్వహించిందని,ఈ సర్వేలో 25 కోట్ల కుటుంబాలు లబ్దిపొందాయన్నారు. అనేక కారణాలకారణంగా ఈ కులాల జనాభా వివరాలను అధికారికంగా ప్రకటించలేక పోతున్నారని, కాంగ్రెస్, ఇతర ఎంపిలు కూడా ఈ జనాభా వివరాలను ప్రకటించాలని కోరుతున్నా ఇప్పటికీ వెలుగులోకి రాలేదన్నారు. 2014నుంచి కులగణన కులాల జనాభా వివరాలు వెలుగులోకి రావాలనిసూచించినట్లు తెలిపారు. సమగ్ర కుల జాబితాలవల్ల ప్రత్యేకించి ఒబిసిలకు ఎంతో మేలుజరుగుతుందని, ఈ సర్వే చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనని ఖర్గే గుర్తుచేసారు. అలాగే పదేళ్లకోసారి జరిగే జనాభాసర్వేను కూడా 2021లో నిర్వహించాల్సి ఉందని, అయినా ఇప్పటికీ నిర్వహించలేదన్నారు. వెంటనే సమగ్ర కుల సర్వేను నిర్వహించాలని, జనాభా సర్వేలో అంతర్భాగంగా ఈ సర్వేకూడా వెంటనే నిర్వహించాలనికోరారు.

అలాగే కోలార్‌లో రాహుల్‌గాంధీ తన ప్రసంగంలో 2011లో నిర్వహించిన కుల సర్వే వివరాలనుకూడా వెల్లడించాలని, అలాగే రిజర్వేషన్లపై ఉన్న 50శాతం పరిమితిని కూడా ఎత్తివేయాలని డిమాండ్‌చేసారు. 2011లో యుపి ప్రభుత్వం కులాల సర్వే నిర్వహించిందని అన్ని కులాలకు చెందిన వివరాలను సమీకరించిందని ఆయన చెపుతూ ఒబిసిలపై ప్రేమను ఒలకబోస్తున్న ప్రధాని మోడీ వెంటనే ఆ డేటాను బహిరంగపరచాలని డిమాండ్‌చేసారు. ఒబిసిలు ఎంతమంది ఉన్నారనేది దేశాలనికికూడా తెలియాని దళితులు, గిరిజనులు ఉన్నట్లే ఒబిసిలు ఎంతమంది ఉన్నారన్నది కూడా జాతిమొత్తానికి తెలియాల్సి ఉందన్నారు. కర్ణాటకకు సంబంధించిన ఎన్నికల ప్రచారాన్ని రాహుల్ కోలార్‌నుంచే ప్రారంభించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9108, మృతులు 24
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,27,226

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్17: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9,108కేసులు నమోదయ్యాయి. మృతి 24 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,27,226కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,35,772మంది కోలుకోగా 60,313మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,141కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నవారి(రికవరీ రేటు) 98.68 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,55,839కి చేరగా,80,01,444మంది వరకు కోలుకున్నారు.1,48,479మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,68,970కి చేరింది.అందులో 67,77,433మంది కోలుకున్నారు.71,689మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,82,067కి చేరింది.అందులో 40,39,656 మంది కోలుకున్నారు.40,335మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,02,215కి చేరింది.అందులో 35,60,964 మంది కోలుకున్నారు.

# దీదీకి మరోసారి షాకిచ్చిన సిబిఐ.. ఎమ్మెల్యే అరెస్ట్

**కోల్‌కతా, ఏప్రిల్ 17:** పశ్చిమ బెంగాల్‌లో మరోసారి రాజకీయం వేడెక్కింది. బెంగాల్‌లో టీచర్స్ రిక్రూట్‌మెంట్ కుంభకోణంలో సిబిఐ విచారణలో భాగంగా టిఎంసి ఎమ్మెల్యే జిబాన్ కృష్ణ సాహాను అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు ముగ్గురు టిఎంసి నేతలు అరెస్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే అరెస్ట్ ఘటన రాష్ట్రంలో హాట్‌టాఫిక్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. బెంగాల్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో సిబిఐ కేసు నమోదు చేసింది. ఈక్రమంలో బుర్వాన్‌లోని టిఎంసి ఎమ్మెల్యే జిబాన్ కృష్ణ సాహా నివాసాలపై సిబిఐ ప్రత్యేక బృందం దాడులు చేసింది. అనంతరం జిబాన్‌ను సిబిఐ స్పెషల్ టీమ్ దాదాపు 65 గంటలు అంటే ఏప్రిల్ 14 నుంచి మూడు రోజుల పాటు విచారించింది. విచారణ తర్వాత జిబాన్ కృష్ణను అరెస్ట్ చేస్తున్నట్లు సిబిఐ స్పష్టం చేసింది. అయితే విచారణ సందర్భంగా జిబాన్ తమకు సహకరించలేదని అధికారులు తెలిపారు. అంతకుముందు కేంద్ర భద్రతా



బలగాలతో పాటు సిబిఐ బృందం ముర్షిదాబాద్ జిల్లాలోని ఆయన నివాసానికి చేరుకుంది. అభ్యర్థుల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన అనేక నేరారోపణ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడిలో ప్రభుత్వ పాఠశాలల్లో రెండు సెక్షన్ల రిక్రూట్‌మెంట్ కోసం రాత పరీక్షల అడ్మిట్ కార్డులతో సహా అనేక నేరారోపణ పత్రాలను సిబిఐ అధికారులు సీజ్ చేశారు. దీనికి సంబంధించిన రికార్డులను కలిగి ఉన్న డైరీని కూడా స్వాధీనం చేసుకున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా, సిబిఐ దాడుల సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. తన ఇంట్లో విచారణ సందర్భంగా జిబాన్ వాష్‌రూమ్‌కు వెళ్లడానికి అనుమతి తీసుకున్నాడు. తర్వాత అతను అకస్మాత్తుగా తన నివాసం పక్కనే ఉన్న చెరువు వైపునకు వెళ్లి తన ఫోన్లను అందులోకి విసిరేశాడు. దీంతో అధికారులు షాకయ్యారు. ఇక బెంగాల్‌లో టీచర్స్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో ఇప్పటికే సిఎం మమతా బెనర్జీకి షాక్ తగిలింది. టిఎంసి నేతలు సాహ మాణిక్ భట్టాచార్య, పార్థా చటర్జీ అరెస్ట్ అయిన విషయం విదితమే. తాజాగా ఆ లిస్ట్‌లోకి మరో ఎమ్మెల్యే జిబాన్ కూడా చేరారు.



# 130 మంది ఉక్రెయిన్ యుద్ధఖైదీల విడుదల

**కీవ్, ఏప్రిల్ 17:** సంప్రదాయిక ఈస్టర్ పండుగను పురస్కరించుకొని 130మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలను రష్యా విడుదల చేసింది. ఈ విషయాన్ని ఉక్రెయిన్ అధికారులు ధ్రువీకరించారు. వీరిలో చాలామంది బఖ్‌ముత్ ముట్టడి సందర్భంగా రష్యా సైన్యానికి చిక్కినవారే. ఇందుకు బదులుగా రష్యాకు చెందిన ఎంతమంది యుద్ధ ఖైదీలను ఉక్రెయిన్ విడుదల చేసిందన్నది వెల్లడించలేదు.

కాగా, ఇటీవల జరిగిన యుద్ధ ఖైదీల మార్పిడిలో ఇదే భారీ సంఖ్య అంటున్నారు. గత వారం 106మంది యుద్ధ ఖైదీలను ఉక్రెయిన్ విడుదల చేయగా, అందుకు బదులుగా 100మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలను రష్యా విడుదల చేసింది.

శుక్రవారం తమ సైన్యానికి చెందిన 82 మృతదేహాలను కూడా రష్యా అప్పగించిందని ఉక్రెయిన్ వెల్లడించింది.

# కాంగ్రెస్ గూటికి మాజీ సిఎం జగదీశ్ శెట్టర్

**బెంగళూరు, ఏప్రిల్ 17:** బిజెపి సీనియర్ నేత, కర్ణాటక మాజీ సిఎం జగదీశ్ శెట్టర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ కేటాయించలేదని బిజెపికి ఆదివారం రాజీనామా చేశారు. ఆ మరునాడే కాంగ్రెస్ తీర్థం పుచుకున్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్, సిద్ధరామయ్య, రణ్‌దీప్ సుర్జేవాలా సమక్షంలో హస్తం కండువా కప్పుకున్నారు. బెంగళూరులో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కర్ణాటకలో క్షేత్రస్థాయిలో బిజెపి బలోపేతం కోసం చాలా ఏళ్లపాటు కృషి చేసిన తనకు, ఈ సారి టిక్కెట్ ఇవ్వకుండా దారుణంగా అవమానించడం షాక్‌కు గురిచేసిందిన జగదీశ్ శెట్టర్ పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత, మాజీ సిఎం, పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన తాను కాంగ్రెస్‌లో చేరడం చూసి చాలా మంది ఆశ్చర్యపోతున్నారని తెలిపారు. అలాగే తనను రాజీనామ చేయకుండా బిజెపిలో ఎవరూ బుజ్జగించే ప్రయత్నం కూడా చేయలేదని జగదీశ్ తెలిపారు. ఎలాంటి పదవి ఇస్తామని గానీ, పార్టీలో ఉండాలని గానీ ఏ స్థాయి నేత కూడా తనను సంప్రదించలేదని చెప్పారు. కాగా కర్ణాటకలో బిజెపికి వరుస షాక్‌లు తగులుతున్నాయి. టిక్కెట్ ఆశించి భంగపడ్డ సీనియర్ నేతలు పార్టీకి రాజీనామా చేస్తున్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్, జేడిఎస్‌లో చేరారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 10న ఒకే విడతలో జరగనుంది. 13న కౌంటింగ్, ఫలితాలు ప్రకటిస్తారు.



# మెక్సికో రిసార్టులో కాల్పులు, ఏడుగురి మృతి


**మెక్సికో సిటీ, ఏప్రిల్ 17:** మెక్సికోలోని ఓ రిసార్టులో సాయుధ దుండగులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు చనిపోయారు. మృతుల్లో ఓ ఏడేళ్ల చిన్నారి, ముగ్గురు మహిళలున్నారు. మృతులంతా సెలవు రోజుల్ని సంతోషంగా గడిపేందుకు రిసార్టుకు వచ్చినవారే. సెంట్రల్ మెక్సికోలోని హువానాజువాటో రాష్ట్రం కోర్టాజార్‌లోని లాపాల్మా రిసార్టులో ఈ ఘటన జరిగింది. రిసార్టులోకి వచ్చినవారు సరదాగా గడుపుతుండగా.. తుపాకులతో ప్రవేశించిన దుండగులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఏడుగురు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మిగతావారు భయంతో అక్కడి నుంచి పరుగుతీశారు. దుండగులు రిసార్టులోని ఓ స్పా దుకాణాన్ని ధ్వంసం చేశారు. మెక్సికోలో అప్పుడప్పుడూ డ్రగ్స్ ముఠాల మధ్య ఆధిపత్యం కోసం కాల్పుల ఘటనలు జరగడం తెలిసిందే. తాజా ఘటనలో దుండగులు ఎవరు..? ఎందుకు ఈ కాల్పులకు పాల్పడ్డారన్నదానిపై స్పష్టత లేదు.

# ప్రపంచదేశాల్లో 68.57 కోట్లకు చేరిన వైరస్ కేసులు
## 68.42 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఏప్రిల్ 17:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు ఇప్పటికీ నమోదవుతూనే ఉన్నాయి. ఓపక్క వ్యాక్సిన్‌కార్యాచరణ కొనసాగుతున్నా కొత్త కొత్తఉపవేరియంట్లుపుట్టుకువస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో సోమవారం నాటికి 68.57 కోట్లమందికి వైరస్ సోకి వారిలో 68.42 లక్షలమంది చనిపోయారు. మరో 39,547 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 65.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.83 కోట్లమందికికరోనాసోకి 20.35 లక్షలమంది చనిపోయారు. మరో 6410 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.87 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6802 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా నమోదుకాగామరో 26.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.60 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.23 లక్షలమంది చనిపోయారు. మరో 15,550 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆందోళనకం పరిస్థితుల్లోనే కొట్టుమిట్టాడు తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్కోల మొత్తం 6.84 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# కరోనాతో చనిపోయాడనుకున్న వ్యక్తి రెండేళ్ల తర్వాత ఇంటికి!

**భోపాల్, ఏప్రిల్ 17:** మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాకు చెందిన కమలేశ్‌పాటిదార్(35) రెండేళ్ల క్రితం కరోనాతో చనిపోయినట్లు ఆస్పత్రిలోని వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దాంతో, కుటుంబసభ్యులు ఆస్పత్రి నుంచి స్వీకరించిన మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. చనిపోయాడనుకున్న కమలేశ్ రెండేళ్ల తర్వాత తిరిగి ఇంటికి చేరుకున్నాడు. దాంతో, కుటుంబ సభ్యులు ఆశ్చర్యపోయారు. 2021లో కరోనా రెండో ఉధృతి సమయంలో కమలేశ్ కరోనా బారిన పడటంతో ఆయన్ని కుటుంబ సభ్యులు గుజరాత్‌లోని వడోదర ఆస్పత్రిలో చేర్చారు. ఆ తర్వాత కొన్నిరోజులకు కమలేశ్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అప్పటి నిబంధనల ప్రకారం మృతదేహానికి అక్కడే అంత్యక్రియలు నిర్వహించిన కుటుంబసభ్యులు.. ఆ తర్వాత తమ స్వస్థలానికి తిరిగి వెళ్లారు. ఈ సంఘటన జరిగిన రెండేళ్లకు కమలేశ్ తన సొంత గ్రామమైన కరోడ్క ఇంటికి వచ్చాడు.




# కల్తీమద్యం మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలచొప్పన పరిహారం
## ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వెల్లడి



**పాట్నా,ఏప్రిల్ 17:** రాష్ట్రంలోని తూర్పు చంపారన్‌జిల్లా మోతిహారివద్ద జరిగిన కల్తీ మద్యం సేవించి చనిపోయిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నాలుగు లక్షల రూపాయలు చొప్పున పరిహారం చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారానికి ఈప్రాంతంలో మృతుల సంఖ్య 26కి పెరిగింది. వీరంతా కూడా ప్రమాదకరమైన కల్తీమద్యం సేవించినట్లు పోలీసులు తెలిపారు. గడచిన పదిగంటల్లోనే మరో నలుగురు మృతిచెందడంతో మృతులసంఖ్య 26కి పెరిగింది. ఈ ప్రాంత పరిధిలోని స్టేషన్ హౌస్ అధికారులను సస్పెండ్‌చేసినట్లు కూడా ప్రభుత్వంప్రకటించింది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందినవారే ఇలాంటి మరణాలకు లోనవుతున్నట్లు గుర్తించామని, ఇలాంటి కల్తీమద్యం సేవించకుండా ఉండేందుకే తాము మద్యనిషేధంప్రకటించినట్లు కుమార్ తెలిపారు. కుటుంబసభ్యులు లిఃతపూర్వకంగా అక్రమ మద్యంసేవించడంవల్లనే చనిపోయాడని జిల్లా మేజిస్ట్రేట్‌కు లేఖలు ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే వారు ఈకల్తీమద్యం ఎక్కడినుంచి కొనుగోలుచేసారన్న సమాచారం కూడా అందచేయాల్సి ఉంటుందని నితీష్ వెల్లడించారు. అలాగే కుటుంబసభ్యులుకూడా తాము మద్యం సేవించకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా మద్యానికి బానిసలు కాకుండా చైతన్యపరుస్తామని ప్రతిజ్ఞచేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో మద్యం తయారీ, వినియోగం రెండింటిపైనా 2016 ఏప్రిల్‌నుంచి నిషేధం అమలవుతోంది. ముఖ్యమంత్రి సహాయనిధినుంచి ఈ పరిహారాల మొత్తం చెల్లించడం జరుగుతుందని నితీష్‌కుమార్ తెలిపారు. అలాగే తూర్పుచంపారన్‌పోలీసులు కూడా ఇప్పటివరకూ అక్రమ మద్యం విక్రయాలకు సంబంధించి 80 మందిని అరెస్టుచేసినట్లుప్రకటించారు. అక్రమ మద్యం, సంబంధిత రసాయనాలను కూడా స్వాధీనంచేసుకుని ధ్వంసంచేసారు. మోతిహారి పరిసరాల్లోని 600 చోట్ల ఈ దాడులునిర్వహించారు. 370 లీటర్ల మద్యం, 50 లీటర్ల స్పిరిట్, 1150 లీటర్ల ఇతర రసాయనాలు స్వాధీనంచేసుకున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖప్రకటించింది.

# కారు బానెట్‌పై ఓ పోలీస్‌ను 20 కిలోమీటర్లు తీసుకెళ్లిన నిందితుడు, హత్యాయత్నం కింద అరెస్ట్

**ముంబయి, ఏప్రిల్ 17:** మాదకద్రవ్యాలు తీసుకున్నాడన్న అనుమానంతో పట్టుకునేందుకు యత్నించిన ఓ ట్రాఫిక్ పోలీస్‌ను ఓ డ్రైవర్ తన కారు బానెట్‌పై 20 కిలోమీటర్లు తీసుకెళ్లాడు. ఈ ఘటన మహారాష్ట్రలోని నవీ ముంబయిలో జరిగింది. శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటన సందర్భంగా పోలీసులు కోపర్‌ఖైరాణె..వాశీ మార్గంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఓ డ్రైవర్ డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానం రావడంతో సిద్ధేశ్వర్‌మాలి(37) అనే ట్రాఫిక్ పోలీస్ మరో పోలీస్‌తో కలిసి ఓ కారును అడ్డుకునేందుకు యత్నించారు. డ్రైవర్ ఆపకుండా ముందుకు పోనిచ్చాడు. దాంతో, సిద్ధేశ్వర్‌మాలి కారు బానెట్‌పై పడిపోయారు. ఆ సమయంలో డ్రైవర్ కారు వేగం పెంచాడు. ట్రాఫిక్ పోలీస్ కారును గట్టిగా పట్టుకున్నారు. 20 కిలోమీటర్ల తర్వాత గవ్హాన్‌ఫాటా ప్రాంతంలో కింద పడిపోయారు. మరోవైపున ఆ కారును వెంబడిస్తూ వచ్చిన పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని 22 యేళ్ల ఆదిత్య బెంద్రేగా గుర్తించారు. అతడు మాదకద్రవ్యాలు సేవించినట్లు వైద్య పరీక్షల్లో తేలిందని పోలీసులు తెలిపారు. హత్యాయత్నం, నిర్లక్ష్య డ్రైవింగ్, మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం కింద ఆదిత్యపై కేసు నమోదైంది.



# తాళాలు లేవని లక్ష్మణ్‌కుమార్ హైకోర్టులో పిటిషన్


పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** తాళాలు లేకపోవడం వల్ల స్ట్రాంగ్ రూం తెరవకపోవడంపై హైకోర్టులో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పిటిషన్ వేశారు. దీంతో ఎన్నికల కమిషన్ స్ట్రాంగ్ రూమ్ తాళాలు మాయమవడంపై ఎన్నికల అధికారితోపాటు పాత కలెక్టర్లను అధికారులను విచారించాలని హైకోర్టు ఆదేశించిది. సోమవారం కొండగట్టు సమీపంలోని జెఎన్టీయూ కాలేజీలో కేంద్ర ఎన్నికల అధికారి ముగ్గురు కలెక్టర్లను అధికారులను విచారించారు. కాగా

## ● విచారణకు హైకోర్టు ఆదేశం.. పాల్గొన్న ముగ్గురు కలెక్టర్లు

విఆర్‌కె కళాశాల స్ట్రాంగ్ రూం వద్ద జరిగిన విషయాన్నంతా వ్రాతపూర్వకంగా కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ కోర్టుకు సమర్పించడం జరిగింది. తాళాలు మాయమవ్వడంపై హైకోర్టు ఆగ్రహించి స్ట్రాంగ్ రూం తాళాలు లేకపోవడం పైన పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా చీఫ్ ఎలక్షన్ కమిషన్‌ను హైకోర్టు ఆదేశించింది.

ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఢిల్లీ నుండి అధికారుల బృందాన్ని జగిత్యాలకు పంపించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ అవినాష్‌కుమార్, సెక్రటరీ మధుసూదన్ గుప్తా, అండర్ సెక్రెటరీ సంజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ రవికుమార్‌లతో కూడిన అధికారుల బృందం ఈనెల 17 సోమవారం జెఎన్టీయు యూనివర్సిటీ కాలేజి (నాచుపల్లి, కొడిమ్యాల మండలం)లో మధ్యాహ్నం 12 గంటలకు విచారణ ప్రారంభించడం జరిగింది. ఈ విచారణకు ఎన్నికల సమయంలో పనిచేసిన కలెక్టర్ శరత్, తరువాత వచ్చిన కలెక్టర్ రవి, ప్రస్తుత కలెక్టర్ యాస్మిన్ బాషలను విచారణకు హాజరు కావాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయడంతో వారు విచారణకు హాజరైయ్యారు.

వారితో పాటు అప్పటి అడిషనల్ కలెక్టర్లుగా పనిచేసిన అరుణశ్రీ, రాజేశం, ఎన్నికల రిటర్నింగ్ అధికారి బిక్షపతిలు కూడా ఎన్నికల అధికారుల బృందం ముందు విచారణకు హాజరయ్యారు. ఎన్నికల కమిషన్ అధికారులు రాత్రి వరకు స్ట్రాంగ్ రూమ్ తాళాలు లేకపోవడం విషయమై సుమారు 40 మంది అధికారులను విచారించి నివేదికలు తయారుచేసి హైకోర్టులో సమర్పించనున్నారు.

ఈ విచారణకు జిల్లా అధికారులకు తప్పా ఇతరులను ఎవరిని అనుమతించలేదు. ఈ సందర్భంగా విఆర్‌కె కళాశాల స్ట్రాంగ్ రూం వద్ద జరిగిన విషయమంత వ్రాత పూర్వకంగా ఎన్నికల కమిషన్ అధికారులను నివేదించడానికి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జెఎన్టీయు యూనివర్సిటీ కాలేజి వద్దకు చేరుకొని ఎన్నికల అధికారులను కలిసేందుకు అనుమతి కోరడం జరిగింది. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ విఆర్‌కె కళాశాలలో భద్రపరిచిన ఎన్నికల పత్రాలు ఈవీఎంలకు సంబంధించి రూముల యొక్క తాళపు చెవులు పోవడం మంత్రి కొప్పుల ఈశ్వర్ బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలని పేర్కొన్నారు. కోర్టుపై నాకు పూర్తి నమ్మకం ఉందని నాకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని పేర్కొన్నారు.

## కొత్త సచివాలయం ఏసి ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి వేముల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 17:** కొత్తగా నిర్మితమైన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సచివాలయ భవనానికి సంబంధించిన ఏపీ ప్లాంట్‌ను రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సోమవారం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొత్తం సచివాలయ భవనానికి ఎయిర్ కండిషనింగ్ సౌకర్యాన్ని అందించడానికి 540 టన్నుల సామర్థ్యం గల నాలుగు ఏసీ ప్లాంట్లు(3వర్కింగ్ అండ్ 1 స్టాండ్ బై) ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు.

ఈ ఏసీ ప్లాంట్లు అధిక సామర్థ్యం గల చిల్లర్‌లను కలిగి ఉంటాయని, విద్యుత్ ఆదా చేసేందుకుగాను అత్యాధునిక టెక్నాలజీ కలిగిన చిల్లర్లు విఎఫ్‌డి పంపులతో అమర్చబడ్డాయని మంత్రి వెల్లడించారు. ఏసీ ప్లాంట్ ప్రారంభం అనంతరం సెక్రెటేరియట్ ఫినిషింగ్ పనులపై అధికారులు, ఏజెన్సీతో మంత్రి అక్కడే సమీక్ష నిర్వహించారు. సిఎం కెసిఆర్ నిర్ణయించిన సచివాలయ ప్రారంభోత్సవ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో పనుల్లో వేగం పెంచి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులు, వర్క్ ఏజెన్సీని మంత్రి ఆదేశించారు. మంత్రితో పాటు ఎస్ఈ లింగారెడ్డి, సత్యనారాయణ, ఈఈ శశిధర్, సీఈ మోహన్ నాయక్, పలువురు అధికారులు, వర్క్ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## అంతరిస్తున్న కళలు, నాటకాలు ప్రోత్సహించడమే ప్రభుత్వ ధ్యేయం

### సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

### వైభవోపేతంగా గుమ్మడి గోపాలకృష్ణ ఫౌండేషన్ పద్యనాటకోత్సవాలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ అంతరించిపోతున్న మన కళలు, నాటకాలను రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా జాతీయ ప్రతిష్టాత్మక రవీంద్రభారతి వేదికగా ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని, కవులను, కళాకారులను, సాహితీవేత్తలను సత్కరించుకోవడం, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ద్వారా శాస్త్రీయ, సంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్రమే ఒక సాంస్కృతిక వారధిగా ప్రపంచ తెలుగు మహాసభలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని, అంతేకాక దేశంలోని



గుమ్మడి గోపాలకృష్ణ, రత్నశ్రీలను సత్కరిస్తున్న మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, డా. కె.వి.రమణాచారి తదితరులు

వివిధ రాష్ట్రాల సంస్కృతి, కళలు, సంప్రదాయాలను తెలంగాణ రాష్ట్రంలోనూ ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకుపోతున్నామని, వీటన్నింటికీ పూర్వ వైభవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు. పద్యనాటకాలు ప్రజలకు మంచి సందేశాలను అందించడానికి, ఆచరించడానికి అనాదిగా ఎంతగానో తోడ్పడుతున్నాయని గుర్తుచేశారు. డా. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యాసంలో గుమ్మడి గోపాలకృష్ణ ప్రదర్శించిన పద్యనాటకాలు ఉభయ తెలుగురాష్ట్రాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, ఆయన మన తెలుగుజాతి సొంతమైన పద్యనాటకాన్ని విశ్వవ్యాప్తం చేయడం హర్షదాయకమన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో గుమ్మడి గోపాలకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని నేటి నుండి 19వ తేదీవరకు 3రోజులపాటు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రతీరోజూ రాత్రి 6.15గంటల నుండి వైభవోపేతంగా నిర్వహిస్తున్న పద్యనాటకోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన మొదటిరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ విశిష్ట అతిథులు దీపికారెడ్డి, డా. మామిడి హరికృష్ణ, గుమ్మడి గోపాలకృష్ణ, రత్నశ్రీ, వంశీరామరాజు తదితర అతిథులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి 3రోజుల పద్యనాటకోత్సవాలను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించి చివరిగా ఈనాటి సత్యహరిశ్చంద్ర పద్యనాటక ప్రదర్శనలోని ప్రధాన హరిశ్చంద్రుడు, చంద్రమతి పాత్రధారులు గుమ్మడి గోపాలకృష్ణ, రత్నశ్రీలను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించి, ఈ పద్యనాటకోత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం బలిజేపల్లి లక్ష్మీకాంతకవి రచన, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ దర్శకత్వంలో శ్రీసత్యసాయి కళానికేతన్ హైదరాబాద్ సమర్పణలో, యడవల్లి గంగాధర్ సంగీత దర్శకత్వంలో అధునాతన డిజిటల్ టెక్నాలజీతో రూపొందిన సత్యహరిశ్చంద్ర పద్యనాటక ప్రదర్శన విచ్చేసిన అశేష పద్యనాటక ప్రియులను, ఔత్సాహిక ప్రేక్షకులకు సందేశంతోపాటు ఆహ్లాదాన్ని కలిగించి మంత్రముగ్ధులను చేసింది. పద్యనాటకోత్సవాల రెండవరోజు మంగళవారం శ్రీనాథుడు పద్యనాటకం ప్రదర్శింపబడుతుందని నిర్వాహకులు తెలిపారు. చివరిగా సత్యహరిశ్చంద్ర పద్యనాటక కళాకారులను ఘనంగా సత్కరించారు.

## దుబాయ్‌కని వెళ్లిన వ్యక్తి మధ్యప్రదేశ్‌లో మృతి

### ఫోన్ లొకేషన్‌తో కేసు ఛేదించిన ఎస్ఐ


బెస్త రమేష్ (ఫైల్)

**పాపన్నపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** దుబాయ్‌కు వెళుతున్నట్లు చెప్పి వెళ్లిన వ్యక్తి అనంత లోకాలకు చేరిన విషాద ఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో జరిగింది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బెస్త రమేష్ (30) గత నెల 10న దుబాయ్‌కు వెళుతున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడన్నారు. అప్పటి నుంచి రమేష్ జాడ తెలియక కుటుంబసభ్యులు ఆవేదన చెందుతూ మార్చి 17న పాపన్నపేట పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారు. దాంతో ఎస్ఐ రాష్ట్రంలోని అన్ని పోలీసు ఠాణాలకు సమాచారం కోసం వివరాలు పంపినా ఫలితం లేకపోయింది. అందుబాటులో ఉన్న టెక్నాలజీతో రమేష్ ఫోన్ లొకేషన్ ఆధారంగా రమేష్ మొదట చండీగఢ్ వెళ్లి అక్కడి నుంచి గ్వాలియర్, అక్కడ నుంచి మధ్య ప్రదేశ్‌లోని మొరీనాకు చేరుకున్నాడన్నారు. మొరీనాలో మూడురోజులు గడిపి మార్చి 14న మృతి చెందాడన్నారు. మొరీనా సిటీ సివిల్‌లైన్ పోలీసులు గుర్తుతెలియని శవంగా ఖననం చేశారన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు మొరినాకు చేరుకుని ఖననం చేసిన మృతదేహం తమకు అప్పగించాలని వేడుకోవడంతో అక్కడి పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పాపన్నపేటకు పంపే యత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. మృతుడు రమేష్‌కు భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

# టిఎస్‌పిఎస్‌సి పరీక్ష పేపర్ల లీకేజిపై సిబిఐతో విచారణ జరిపించాలి

## ● అఖిలపక్ష నేతల డిమాండ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పరీక్ష పేపర్ల లీకేజీపై సిపిఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. సోమవారం అఖిలపక్ష నేతల ఆధ్వర్యంలో ధర్నాచౌక్ వద్ద 18న నిర్వహించతలపెట్టినో నిరసన దీక్షకు సంబంధించి కరపత్రాల పంపిణీ చేసే కార్యక్రమంలో తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, న్యూడెమోక్రసీ నేత పోటు రంగారావు పాల్గొని నిరుద్యోగులను దీక్షలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయం, త్యాగరాయ గానసభ, వివిధ ఫంక్షన్ హాళ్లలో పోటీ పరీక్షల కోచింగ్ నిర్వహిస్తున్న కేంద్రాలకు చేరుకుని దీక్షకు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత 8 సంవత్సరాలకు ఉద్యోగ నోటిఫికేషన్‌లు విడుదల చేసిన ప్రభుత్వం ఏ ఒక్క పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించలేదని మండిపడ్డారు. దోషులను కఠినంగా శిక్షించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని, రాసిన ప్రతి నిరుద్యోగికి రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వేలాది మంది లక్షలాది రూపాయలు ఖర్చుచేసి ఏడు సంవత్సరాలు అమూల్యమైన సమయాన్ని వృదా చేసుకోగా పాలకులు ప్రశ్నాపత్రాలు అమ్ముకోవడం సిగ్గుచేటని విమర్శించారు. నిరుద్యోగుల కోసం వారి తల్లిదండ్రుల శాపం కచ్చితంగా పరీక్షా పేపర్లు లీక్ చేసిన వారికి తగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టిజెఎస్ గ్రేటర్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య, న్యూడెమోక్రసి నేత కె.గోవర్ధన్, చలపతిరావు, పరుశురామ్, సలీమ్‌పాషా, టిజెఎస్ ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్‌యాదవ్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, అజయ్‌గౌడ్, వెంకటయ్య, జైపాల్‌రెడ్డి, బట్టల రామ్‌చందర్, శివ, సురేశ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. నిరుద్యోగ అభ్యర్థుల భవితవ్యాన్ని ఆగమ్యగోచరంగా వదిలేసిన ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పెద్దసంఖ్యలో నిరుద్యోగులు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా తదితరులు పాల్గొన్నారు. ఈసందరనంగా వారు మాట్డాఉతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత 8 సంవత్సరాలకు ఉద్యోగ నిఒటిపకేసణన విడుదల చేసిన ప్రభఉత్వం ఏ ఒక్క పరీక్షను కకూడా సనరకమంగా సనిర్వహిచలేదని మండిపడానదరు. ఈ సందర్భంగా నిరుద్యోగ అభ్యర్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరామ్, ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తదితరులు

# ఎక్కడి ధాన్యం అక్కడే.. రైతులకు ఆంక్షలు

## నిబంధనలతో నష్టాలే: అన్నదాతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ధాన్యం అమ్ముకునేందుకు రైతాంగానికి కష్టాలు ప్రారంభమయ్యాయి. ధానం అమ్ముకోవాలంటే సవాలక్ష ఆంక్షలు అన్నదాతలకు అవరోధంగా నిలుస్తున్నాయి. తాజాగా అధికారులు ధాన్యం అమ్ముకునేందుకు కొత్తగా ఆంక్షలను ప్రవేశపెట్టారు. ఏ గ్రామంలోని ధాన్యం దాని పరిధిలని కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని నిబంధనలను విధించారు. ఇప్పటి వరకూ తాము పండించిన ధాన్యాన్ని రాష్ట్రంలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే వెసులుబాటు రైతులకు ఉంటేది. తమకు ఎక్కడ మంచి రేటు వస్తే అక్కడే అధిక ధరలకు అమ్ముకునేవారు. అలాగే నివాసం ఒక చోట ఉండి, పొలాలు మరో చోట ఉన్నట్లయితే అక్కడ పండిన ధాన్యాన్ని దగ్గరలోని కొనుగోలు కేంద్రంలో అమ్ముకునేవారు. అంతేకాకుండా కొన్న కేంద్రాల్లో తరుగు ఎక్కువగా తీయడం, తేమ, తాలు ఉందనే పేరుతో మద్దతు ధరల్లో భారీగా కోత పెట్టడం జరిగేది. దీంతో తక్కువ తరుకు, నిబంధనలు అంతంత మాత్రంగా అమలు చేసే కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకెళ్లి రైతులు అక్కడ అమ్ముకునేవారు. అయితే ఇప్పుడు ఏ గ్రామంలో పండించిన ధాన్యాన్ని ఆ గ్రామ పరిధిలోని కొనుగోలు కేంద్రంలోనే రైతులు అమ్ము కోవాల్సి ఉంటుంది. ఎక్కడి ధాన్యం అక్కడే కాంటా వేయాలని, పొరుగు గ్రామాలు, మండలాలు, జిల్లాల నుండి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయవద్దని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం వివాదాస్పదమవుతోంది. వాళ్ల ఎంత అంటే అంతకే అమ్ముకోవాల్సిన దుస్థితి రైతులకు ఎదురవుతోంది. ఇందువల్ల నష్టపోవాల్సి వస్తుందని అంటున్నారు. అలాగే తేమ, తాలు తదితర పేర్లతో ఎంత కోత పెట్టినా అందుకు సిద్ధపడి ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తుందని, దీంతో వారిదే ఇష్టారాజ్యమై తమకు ఆశించిన మేర ధరలు రావని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వరి కోత మిషన్లకు పెరిగిన గిరాకీ

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సాగుకు సంబంధించి వరి కోతలు క్రమేపీ ఊపందుకున్నాయి. ప్రధానంగా వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులు తరచూ పడుతుండటంతో లక్షలాది ఎకరాల్లో వరి చేలు నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మబ్బులు పడతే చాలు రైతుల గుండెల్లో గుబులు పుడుతోంది. ఈ నేపథ్యంలో వరి కోతలపైన రైతులు దృష్టిసారించారు.

ఫలితంగా వరి కోత మిషన్లకు డిమాండ్ పెరిగి సకాలంలో దొరకడం లేదు. దీంతో మిషన్ల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఇదే అవకాశంగా చేసుకుని వరి కోత మిషన్ల నిర్వాహకులు వాటి అద్దె రేటును పెంచేస్తున్నారు. సాధారణ రోజుల్లో వసూలు చేసే రేట్ల కంటే అదనంగా 600 నుండి 900 రూపాయల వరకూ రైతుల వద్ద వసూలు చేస్తున్నారు.

గత ఏడాది వరి కోసినందుకు గాను గంటకు 1,600 రూపాయల నుండి 1,800 రూపాయల వరకూ అద్దె వసూలు చేశారు. ఈ ఏడాది గంటకు 2,300 రూపాయల నుండి 2,700 రూపాయల వరకూ వీలును బట్టి వసూలు చేస్తున్నట్లు పలువురు రైతులు వాపోతున్నారు. అకాల వర్షాల సాకుతో అద్దె ధరలను అమాంతం పెంచి వసూలు చేస్తున్నారని చెబుతున్నారు.

# 'స్వప్నలోక్' పటిష్టతపై జెఎన్‌టియు నిపుణుల బృందం నివేదిక

**హైదరాబాద్ (బేగంపేట), ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** సికిందరాబాద్ స్వప్నలోక్ బిల్డింగ్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించి ఆరుగురు మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. అయితే భవనం పటిష్టతపై పలు అనుమానాలు వ్యక్తమైన నేపథ్యంలో స్వప్నలోక్ భవన పటిష్టతను జెఎన్‌టీయూ నిపుణుల బృందం పరిశీలించి వెళ్లింది. ఈ నేపథ్యంలో నిపుణులు 15పేజీలతో జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు నివేదికను అందజేసారు. మార్చి 16వ తేదీన స్వప్నలోక్ కాంప్లె క్సులో భారీ అగ్నిప్రమాదం సంభవించింది.

ఈ దుర్ఘటనలో ఆరుగురు మృతి చెందారు. అయితే భవనాన్ని పరిశీలించిన నిపుణులు బిల్డింగ్‌ను పూర్తిగా కూల్చాల్సిన పనిలేదని తేల్చారు. ప్రమాదం సంభవించిన 3,4,5,6ఫ్లోర్లను పటిష్టంగా ఉండేలా రినోవేట్ చేసిన తర్వాతే ప్రమాదం జరిగిన బిల్డింగ్ వెనుక బ్లాక్ ఓపెన్ చేయాలని నివేదికలో ప్రస్తావించారు. స్వప్నలోక్ ముందు బ్లాక్‌ను తెరిచేందుకు కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నివేదికపై జీహెచ్‌ఎంసీ కమీషనర్ నిర్ణయం తీసుకోనున్నారు. బల్దియా నిర్ణయం తర్వాతనే స్వప్నలోక్ ముందు బ్లాక్‌ను తెరిచేం దుకు కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బల్దియా నిర్ణయం తరువాతనే స్వప్నలోక్ భవనం ఫ్రంట్ బ్లాక్ తెరుచుకోనుంది. బిల్డింగ్ మొత్తం కొత్త విద్యుత్ వైర్లు వేసుకోవాలని జెఎన్‌టీయూ నిపు ణులు నివేదికలో సూచించారు.

**మెజారిటీ కాంప్లెక్సులదీ అదే దుస్థితి..**

సికిందరాబాద్‌తో పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నాలుగు దశాబ్దాల క్రితం నాటి భవనాలు నిర్వహణ లోపంతో పెచ్చులూడి ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. అయితే కొన్ని భవన సముదా యాలకు జీహెచ్‌ఎంసీ అధికారులు నోటీసులిచ్చినా అక్కడి యజమాన్యాలు పట్టించుకోలేదన్న విమర్శలున్నాయి.

# అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

## హైటెక్స్‌లో ప్రారంభమై సికిందరాబాద్‌కు చేరుకున్న ర్యాలీ

**హైదరాబాద్ (బేగంపేట), ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. దీనిలో భాగంగా సోమవారం హైటెక్స్ నుంచి సికింద్రాబాద్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారం భించారు. ఈ సందర్భంగా డిజి నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రమాదాల నియంత్రణకు అన్ని రకాల జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని, బహుళ అంతస్తుల భవనాల యాజమాన్యాలు ,సినిమా థియేటర్లు, షాపింగ్ కాంప్లెక్సుల నిర్వహకులు వేసవి కాలంలో మరింత అప్రమత్తంగా ఉండా లన్నారు. ఎండా కాలంలో పెరుగుతున్న గరిష్ట ఉష్ణోగ్రతలకు తోడు మంటలు వేగంగా విస్తరించే ప్రమాదం ఉండటంతో సకాలంలో మంటలను గుర్తించి ఆర్పేందుకు ప్రయత్నించాలని ఆయన అన్నారు. హైటెక్స్‌లో ప్రారంభమైన ఈ ర్యాలీ కూకట్‌పల్లి వై జంక్షన్, ఎర్రగడ్డ, ఎస్సార్‌నగర్, అమీర్‌పేట, బేగంపేట, ప్యారడైజ్‌ల మీదుగా సికింద్రాబాద్ చేరుకుంది. ఈ ర్యాలీలో ఆర్ఎఫ్ఓ పాపయ్య, డిఎఫ్ఓ మధుసూధన్‌రావు, ఏడిఎఫ్ఓలు ధనుంజయ్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, సికింద్రాబాద్ ఫైర్ ఆఫీసర్ మోహన్‌రావు, ఎస్ఎఫ్ఓ రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఇంపీరియల్ గార్డెన్‌లో ర్యాలీ ముగింపు ఉత్సవాలు నిర్వహించారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న అగ్నిమాపక శాఖ డిజి నాగిరెడ్డి

# నానో యూరియాకు మరిన్ని పరీక్షలు అవసరం

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదికలో వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** నానో యూరియాపై క్షేత్ర స్థాయిలో మరిన్ని పరీక్షలు అవసరమని ఎరువులు, రసాయనాలపై నియమించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్పష్టం చేసింది. నానో ఫెర్టిలైజర్స్ ఫర్ సస్టైనబుల్ క్రాప్ ప్రొడక్షన్ అండ్ మెయింటైనింగ్ సాయిల్ హెల్త్ పేరుతో తన నివేదికలో ఈ విషయాన్ని తెలిపింది. నానో ఎరువులను వర్తింప చేయడంలో క్షేత్ర పరీక్షలను క్షుణంగా తనిఖీ చేయాలని వెల్లడించింది. వైవిధ్యం, ప్రభావాలకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించాలని, వ్యత్యాస పరిధిని తగ్గించడానికి లేదా తీసివేయడానికి నానో యూరియాను సముచితంగా ఎలా వర్తింప చేయాలనేదానిపై పంట నిర్దిష్ట విధానాలు రూపొందించబడాలని కమిటీ సూచించింది. దేశంలోని అన్ని వ్యవసాయ వాతావరణ ప్రాంతాలు, నేల రకాల్లోని అన్ని ప్రధాన పంటలను కవర్ చేయడం ద్వారా సమగ్ర దీర్ఘకాలిక అంకితభావంతో కూడిన పరిశోధనను కూడా కమిటీ సిఫార్సు చేసింది. ఈ అధ్యయనాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (డిఎఆర్ఇ), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఏఆర్), అన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఎరువుల తయారీ కంపెనీలతో కలిసి నిర్వహించాలని పార్లమెంటరీ కమిటీ పేర్కొంది. కాగా నానో యూరియాను ఉపయోగించడం వల్ల కేంద్రాన్ని ఏటా సబ్సిడీ బిల్లులో సుమారు 24,687 కోట్ల రూపాయలు ఆదా అవుతుందని అంచనా.

# పశు సంపదపై శిక్షణ కేంద్రం ఏర్పాటు

## మంత్రి శ్రీనివాస్‌యాదవ్



**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** పశు సంపద, గొర్రెల అభివృద్ధి కోసం రైతులకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు 55 ఎకరాల్లో 18.50 కోట్ల రూపాయలతో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పశు సంవర్ధక శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా మామిడిపల్లిలో ఇది మంజూరైందని హైదరాబాద్‌లో సోమవారం జరిగిన సమావేశంలో వెల్లడించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇదే ప్రాంతంలో పశు వైద్యులకు శిక్షణ ఇచ్చేందుకు 4.50 కోట్ల రూపాయలతో మరో శిక్షణా కేంద్రాన్ని నిర్మిస్తామన్నారు. అలాగే ఏడాదికి 10 లక్షల డోసుల వీర్యం ఉత్పత్తి చేసేందుకు 37 ఎకరాల్లో 22 కోట్ల రూపాయలతో కంసానిపల్లిలో నూతనంగా నిర్మించిన పశు వీర్య ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, దీన్ని త్వరలో ప్రారంభించాలని సూచించారు. అంతేకాకుండా ఇందులో పశు గ్రాసం పెపకం కోసం అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. వేసవి దృష్ట్యా జీవాల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలని చెప్పారు. దాణా కొరత లేకుండా చూడాలన్నారు. జూన్ 7 నుండి మూడు రోజుల పాటు అన్ని జిల్లాల్లో ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తామన్నారు. చేపల వంటకాల నిమిత్తం 100 మొబైల్ అవుట్‌లెట్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలని సూచించారు. గొర్రెల పంపిణీ నిమిత్తం లబ్దిదారుల నుండి డీడీలు సేకరించాలని, ఎవరైనా చనిపోతే నామినీ పేరుతో యూనిటల్‌ను పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు బెయిల్

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** తీన్మార్ మల్లన్నకు మల్కాజ్‌గిరి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. తీన్మార్ మల్లన్నతో పాటు మరో నలుగురికి బెయిల్ మంజూరు చేసింది. ఒక్కొక్కరికి రూ.20వేలు ష్యూరిటీ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు న్యాయమూర్తి. రెండు కేసుల్లో రెగ్యూలర్ బెయిల్ ఇచ్చింది. తీన్మార్ మల్లన్న బెయిల్ పిటిషన్ పై తుది తీర్పును మల్కాజ్‌గిరి కోర్టు ఏప్రిల్ 17కు వాయిదా వేసిన విషయం తెలిసిందే. సెకండ్ కేసు బెయిల్ పిటిషన్‌పై పూర్తి వివరాలు కోర్టుకు సమర్పించిన మల్లన్న న్యాయవాది..ఆదే రోజే అంటే ఏప్రిల్ 12న ఆర్డర్స్ ఇవ్వాలని కోరారు. ఏప్రిల్ 13న ఒక్కరోజే వర్కింగ్ డే అని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలియజేశారు. ఈ క్రమంలో తీర్పును సోమవారానికి వాయిదా వేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# అంబేద్కర్ జయంతినాడు హిందూ సంఘాల జెండాకు అవమానం

**ఆదిలాబాద్ జిల్లాలో హిందూ సంఘాల బంద్ ఉద్రిక్తం**

**బిజెపి నాయకుల అక్రమ అరెస్టులు**

**పోలీసులకు, పార్టీ నాయకులకు మధ్య తోపులాట**



అక్రమ అరెస్టులకు నిరసన తెలుపుతున్న బిజెపి నేతలు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య ఉద్రిక్తతత పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ విగ్రహం ముందు హిందూ సంఘాల జెండాకు అవమానం జరిగిందంటూ జిల్లా బీజేపీ నేతలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజు బీజేపీ జిల్లా నేతలు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలుపుతున్న జిల్లా బీజేపీ అధ్యక్షులు పాయల్ శంకర్‌తోపాటు పలువురు నేతలను పోలీసులు అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో ఉద్రిక్తతత పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్ట్‌చేశారని, అంబేద్కర్ విగ్రహం ముందు హిందూ సంఘాల జెండాకు అవకానం జరిగిందంటూ జిల్లా బీజేపీ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన తెలిపారు. హిందూ సంఘాల జెండాకు అవమానించిన వారిని అరెస్ట్‌చేయకుండా పోలీసులు బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్ట్‌చేశారని వారు ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్ట్‌చేశారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ పేర్కొన్నారు. తమ హిందూ సంఘాల జెండాకు అవమానం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలువురు వ్యాపారస్థులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. జెండాను అవమానించిన వారిని అరెస్ట్‌చేయకుండా శాంతియుతంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసమని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ పోలీసులపై విరుచుకుపడ్డారు.

ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న ఒక వర్గానికి కొమ్ముకాసేవిధంగా వ్యవహరిస్తున్నాడని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ నేతలను అక్రమంగా అరెస్ట్‌చేయడం చూస్తుంటే టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం కావాలనే పెద్ద కుట్రపన్నుతుందని పాయల్ శంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకవైపు ఆందోళన జరుగుతుండగానే పోలీసులు బీజేపీ నాయకులను అరెస్ట్‌లు చేస్తునే ఉన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి బీజేపీ నేతలు పెద్ద ఎత్తున తరలిరావడంతో పోలీసులకు, బీజేపీ నేతలకు మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హిందూ సంఘాల జెండాకు అవమానం జరిగిందంటూ, జెండాను అవమానించిన వారిని అరెస్ట్‌చేయాలని బీజేపీ నేతలు తీవ్రంగా పట్టుబట్టారు. ఇదిలా ఉంటే బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ కుమారుడిది తప్పుందంటూ పోలీసులు అకారణంగా ఇంటి నుంచి పోలీసులు వాహనంపై ఎక్కించుకుని ఊరంతా తప్పడం, పోలీసుల వాహనాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు వెంబడించడంతో అతడిని పోలీసులు తన ఇంటివద్దే దింపేశారు. ఈ అవమాన్ని భరించలేక పాయల్‌శంకర్ కుమారుడు పెట్రోల్‌పోసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడగా పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసిందే.



మాజీ సిఎం చంద్రబాబుకు ఖర్జూరం తినిపిస్తున్న ముస్లిం నేతలు

## మత సామరస్యాన్ని కాపాడింది టిడిపియే

**ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు**

**ముస్లిం సోదరులను ఉద్దేశించి ప్రసంగించిన చంద్రబాబునాయుడు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 17:** ఎప్పుడు చూసినా మత ఘర్షణలతో కర్ఫ్యూ వాతావరణంతో ఉండే హైదరాబాద్‌లో మత సామరస్యాన్ని నిలిపిన ఖ్యాతి తెలుగుదేశానికి దక్కిందని తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. కర్ఫ్యూ సిటీని వ్యాక్సిన్ తయారు చేసే కేంద్రంగా హైదరాబాద్‌ను తయారు చేసిందని తెలుగుదేశమని ఆయన వెల్లడించారు. సోమవారం సాయంత్రం ఎన్టీర్ ట్రస్ట్ భవన్‌లోని తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇఫ్తార్ విందు జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై ముస్లిం సోదరలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ పాలనకు ముందు, తర్వాత హైదరాబాద్ చూడాలని చెప్పారు. తెలుగుదేశం హయాంలో 14 జిల్లాల్లో ఉర్దూను రెండో భాషగా అమలు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. అంతకు మునుపు హాజ్ యాత్రకు ముస్లింలు వెళ్లాలంటే ముంబాయి వెళ్లాల్సి వచ్చేదని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ అసెంబ్లీకి ఎదురుగా హాజ్ హౌజ్‌ని నిర్మించి ఇక్కడి నుంచి హాజ్‌కు వెళ్లడానికి నేరుగా విమానాలను ఏర్పాట్లు చేశామన్నారు.

## కంపా నిధులను సద్వినియోగం చేసుకోండి

**సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** అడవుల పెంపకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వార్షిక ప్రణాళిక ప్రకారం కాంపెన్‌సేటరీ అఫారెస్టేషన్ ఫండ్ కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం, వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించిన వివిధ కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా నిధులను విడుదల చేయాలంటూ సిఎం కెసిఆర్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ రాసారు. ప్రకృతి పరిరక్షించటం, భారతీయ సంస్కృతిలో ఒక భాగం, ఎన్నో రకాల వన్యప్రాణులకు, ప్రత్యేకమైన ఉత్పత్తులకు, ఔషదమూలికలకు, గిరిజన ప్రజలు ఆవాసాలుగా ఉన్న అడవులు ఈ ప్రకృతిలో భాగం అన్నారు. అడవులు పెంపకం కోసం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన వార్షిక ప్రణాళికలకు ఆమోదం తెలిపి, కాంపా ఫండ్ కింద గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు.

అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి రూ.3110 కోట్లు 2019-20 సంవత్సరంలో నుంచి 2021-22 వరకు మూడు సంవత్సరాల గణాంకాలను పరిశీలిస్తే, ఆమోదం పొందిన వార్షిక ప్రణాళికులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులను పూర్తిస్థాయిలో వినియోగించలేకపోతున్న విషయం స్పష్టమవుతుందన్నారు. దాదాపు రూ.610 కోట్ల రూపాయల వ్యత్యాసం ఉందన్నారు. కేంద్రం అందిస్తున్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోవడం మూలంగా వార్షిక ప్రణాళిక లక్ష్యాలను చేరుకోలేపోతుందన్నారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపించి కంపా ఫండ్ కింద కేంద్రం అందిస్తున్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ రాష్ట్రంలో కోల్పోయిన అడువుల విస్తీర్ణాన్ని తిరిగి పెంపొందించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

**కంపా నిధులు పెద్దఎత్తున వినియోగించుకున్న**

## ఏకైక రాష్ట్రం తెలంగాణ: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 17:** అడవుల విస్తరణలో తెలంగాణ రాష్ట్రం యావత్ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని వన్యప్రాణుల సంరక్షణలో తెలంగాణ రాష్ట్రమే ప్రథమ స్థానంలో ఉందని ఇదే విషయం కేంద్ర ప్రభుత్వ నీతి అయోగ్ నివేదికలో స్పష్టంగా ఉందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన కాంపా నిధులను కరోనా కాలంలోనూ (2019-20, 2020-21, 2021-22) పెద్ద ఎత్తున వినియోగించుకున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని వినోద్‌కుమార్ తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వినోద్‌కుమార్ సూచించారు. ఐఎస్ఎఫ్ఆర్ నివేదిక ప్రకారం 2015-2021 కాలంలో తెలంగాణ రాష్ట్రంలో 7.7శాతం అడవుల విస్తీర్ణం పెరిగిందని, 2019-21 కాలంలో 3.07 శాతం అడవుల విస్తీర్ణం పెరిగిందని వినోద్‌కుమార్ తెలిపారు. అటవీ ప్రాంతంలో నీటి లభ్యత పెరిగిందని, అటవీ ప్రాంతంలో గిరిజనులకు, మహిళలకు ఉపాధి అవకాశాలు పెరిగాయని వినోద్‌కుమార్ వివరించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు ఒకటికి నాలుగు సార్లు వాస్తవాలను తెలుసుకుంటే మంచిదని, మీరు చేసిన ప్రకటన సరి చూసుకోవాలని ఆయన కోరారు.

# ఆర్సీబిపై సిఎస్కే గెలుపు

**ఎనిమిది పరుగుల తేడాతో బెంగళూరుజట్టు ఓటమి**

**బెంగళూరు, ఏప్రిల్ 17:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 24వ మ్యాచ్ అత్యంత ఉత్కంఠ భరితంగా సాగింది. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఆర్సీబీ వర్సెస్ సిఎస్కే జట్లమధ్య పోరులో చెన్నై సూపర్‌కింగ్స్ 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. నిర్ణీత ఓవర్లలో ముందు బ్యాటింగ్‌చేసిన చెన్నై జట్టు ఆరువికెట్ల నష్టానికి 226పరుగులుచేసింది. తర్వాత లక్ష్యఛేదనలో తడబడిన రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుజట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 218 పరుగులే చేయగలిగింది. దీనితో సిఎస్కే 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. జట్టులో డెవోన్‌కాన్వే 45 బంతుల్లో 83 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు ఆరుసిక్స్‌లతో రెచ్చిపోయాడు. శివమ్‌దూబే 27 బంతుల్లో 52 పరుగులుచేసి రెండు ఫోర్లు, ఐదు సిక్స్‌లతో విధ్వంసంచేసాడు. అజింక్యా రహానె 20 బంతుల్లో 37 పరుగులుచేసి రాణించడంతో చెన్నై భారీ స్కోరు అందుకుంది. టాస్ ఓడిన చెన్నై సూపర్‌కింగ్స్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. రుతురాజ్ గైక్వాడ్ మూడు పరుగులకే ఔట్ అయ్యాడు. ఆపై డెవోన్‌కాన్వే, అజింక్యారహానే జట్టును ముందుకు నడిపించారు. ఇద్దరూ ఆర్సీబీ బౌలర్లను చీల్చి చెండాడారు. ఓవర్‌కు పది పరుగులకుపైనే రాబడుతూ స్కోరు బోర్డునురాకెట్‌వేగంతో ముందుకునడిపారు. ఇద్దరూ రెండో వికెట్‌కు 74 పరుగులుజోడించారు. హసరంగ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి రహానే క్లీన్‌బౌల్డ్ అయ్యాడు.



బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రమోషన్ పొందిన శివమ్‌దూబేరెచ్చిపోయాడు. వచ్చీరావడంతోనే సిక్సర్లను రాబట్టాడు. సిఎస్కేస్కోరుబోర్డు వేగం ఎక్కడా తగ్గలేదు. వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో బౌలర్లుకూడా ఏమీచేయలేకపోయారు. అయితే సెంచరీలు చేసేలా కనిపించిన కాన్వే హర్షల్‌పటేల్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు చివరిలో రాయుడు 14, మొయిన్ ఆలీ 19, జడేజా పది పరుగులుచేసి తలా ఒకటి రెండు సిక్సర్లు బాదడంతో చెన్నై భారీ స్కోరు అందుకుంది. చివరిలో ధోనీకి బ్యాటింగ్‌చేసే ఛాన్స్ వచ్చింది. 20వ ఓవర్ నాల్గవ బంతికి జడేజా ఔట్ అవడంతో దోనీ క్రీజులోకి వచ్చాడు. గత మ్యాచ్‌లోభారీ షాట్లతో విరుచుకుపడ్డ ధోనీకి ఈమ్యాచ్‌లో అంత అవసరం రాలేదు. ఎదుర్కొన్న తొలిబంతిని సింగిల్‌తీసిన ధోని నాన్‌స్ట్రైకింగ్ ఎండ్‌కే పరిమితం అయ్యాడు. మొత్తంగాచూస్తే ఆర్సీబీపై ఎనిమిది పరుగుల తేడాతో విజయం సాధించింది.

## మహోజ్వల చారిత్రక వారసత్వ సంపద తెలంగాణ నేలకు సొంతం

**వరల్డ్ హెరిటేజ్ డే సందర్భంగా రాష్ట్ర చారిత్రక ప్రాశస్త్యాన్ని స్మరించుకున్న సిఎం కెసిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 17:** నాటి ఆదిమానవుని కాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు, ప్రతీ చారిత్రక దశకు సంబంధించిన మహోజ్వల చారిత్ర వారసత్వ సంపద తెలంగాణ నేలకు స్వంతమని, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. వరల్డ్ హెరిటేజ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికున్న చారిత్రక ప్రాశస్త్యాన్ని సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. నాటి ప్రాచీన భారతదేశంలో ఆవిర్భవించిన షోడశ(16) మహాజన పథాల్లో, దక్షిణ భారతదేశంలో విలసిల్లిన ఒకే ఒక జనపథమైన ఆస్మక మహాజనపథం తెలంగాణ ప్రాంతంలో నేటి బోధన్ (నాటి పోధన్యపురం) కేంద్రంగా వెలుగొందడం తెలంగాణ గడ్డకున్న ప్రాచీనతను, ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటుతున్నది సిఎం అన్నారు. శాతావాహన వంశం నుంచి మొదలు అసఫ్ జాహీల వరకు సాగిన పాలన తెలంగాణను సుసంపన్నం చేశాయని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. ఇక్కడి వైవిధ్యభరితమైన నిర్మాణ శైలులు, శిల్పకళలు, ఆయుధాలు, ఆభరణాలు, గుహ చిత్ర లేఖనాలు, బొమ్మలు, కట్టడాలు, సంస్కృతి సంప్రదాయాలు, ఆచారాలు, భాష, యాసలు, సాహిత్యం, కళలు వారసత్వ సంపదకు ఆలవాలమని సిఎం అన్నారు. 45 వేల ఏండ్లక్రితమే తెలంగాణ నేల మీద మానవ సంచారం సాగిందనడానికి నేటి జయశంకరన భూపాల్‌పల్లి జిల్లాలోని పాండువుల గుట్టలో లభ్యమైన ప్రాచీన మానవుని పెయింటింగ్స్ నిదర్శనమని సిఎం అన్నారు. జైన బౌద్ద ఆరామాలు, రామప్ప దేవాలయం, వేయిస్తంభాల గుడి, ఓరుగల్లు కోట, భువనగిరి కోట, గోల్కొండ కోట, పాండవుల గుట్ట, పద్మాక్షి గుట్ట, మెదక్ చర్చి, మక్కా మసీదు, చార్మినార్ వంటి ఎన్నో గొప్ప గొప్ప కట్టడాలు, సహజ నిర్మాణాలు తెలంగాణ చారిత్రక, వారసత్వ వైభవాన్ని, వైవిధ్యతను, ప్రత్యేకతను చాటుతున్నాయని సిఎం పేర్కొన్నారు. కాకతీయుల కాలంలో నిర్మించిన ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని ప్రసిద్ద రామప్ప దేవాలయాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలో చేర్చడం తెలంగాణ ప్రజలకు, దేశానికి గర్వకారణమని సిఎం పేర్కొన్నారు. దీంతో పాటు దోమకొండ కోటకు యునెస్కో ఆసియా-పసిఫిక్ కల్చరల్ హెరిటేజ్ కన్జర్వేషన్ అవార్డు, కుతుబ్‌షాహీ టూంబ్స్ కాంప్లెక్స్‌లోని మెట్లబావికి యునెస్కో అవార్డు వంటి పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సాధిస్తూ ఘనమైన తెలంగాణ వారసత్వం, ప్రపంచ వారసత్వం సంపదగా వెలుగులోకి వస్తున్నదని సిఎం అన్నారు. నాటి ఉమ్మడి పాలనలో విస్మరించడానికి తెలంగాణ చారిత్రక సంపదను వారసత్వాన్ని, తెలంగాణ గత ప్రాశస్త్యాన్ని, వైభవాన్ని పునరుజ్జీవింపచేసి భావి తరాలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదని సిఎం కెసిఆర్ అన్నారు. ఈ దిశగా రాష్ట్ర పురావస్తు, సాంస్కృతిక పర్యాటక శాఖల కృషిని సిఎం అభినందించారు. ఈ దిశగా తెలంగాణ చరిత్రకారులు మేధావులు స్వచ్ఛందంగా కొనసాగిస్తున్న కృషి అభినందనీయమని సిఎం అన్నారు. తెలంగాణ చరిత్రను కాపాడుకోవడంలో తెలంగాణ పౌరులు చైతన్యవంతమైన యువత భాగస్వామ్యం మరింతగా పెరగాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు.

## మండుటెండలో బహిరంగ సభ

**20 మందికి వడదెబ్బ.. ఆస్పత్రిలో చేరిక.. 11 మంది మృతి**

**మహారాష్ట్ర ప్రభుత్వ అవార్డు కార్యక్రమానికి**

**అధిక సంఖ్యలో ప్రజలు హాజరు.. పాల్గొన్న కేంద్ర మంత్రి అమిత్‌షా**

**థాణె, ఏప్రిల్ 17:** మహారాష్ట్రలోని నవీముంబయిలో వడదెబ్బకు గురయి 20 మంది ఆసుపత్రుల్లో చేరారు. వేసవి వడగాడ్పులు తీవ్రతరం కావడంతో ఇప్పటివరకూ నవీముంబయిలో 13 మంద ఇచనిపోయినట్లు అధికారులే చెపుతున్నారు. ఆదివారం ఒక్కరోజే 13 మంది చనిపోయారు. రాయగడ్‌జిల్లాలోని ఖర్గర్ ప్రాంతంలో ఏర్పాటుచేసిన ఒక బహిరంగ సభ కార్యక్రమానికి వచ్చిన ప్రజల్లో 11 మంది సన్‌స్ట్రోక్‌కారణంగా మృతిచెందారు. మరో 44 మంది ఖర్గర్ పరిసర ఆసుపత్రుల్లో చేరారు. వారిలో 20 మంది ఇప్పటికీ చికిత్సపొందుతుంటే మిగిలినవారు డిశ్చార్జి అయ్యారు. 13 మర ణాలపై ఖర్గర్‌పోలీసులు ప్రమాదవశాత్తూ మృతి కింద కేసులు నమోదుచేసారు. చనిపోయినవారిలో ఎనిమిది మంది మహిళలు న్నారు. పది మృతదేహాలను వారి బంధువులకు అప్పగించామని అధికారులు తెలిపారు. 306ఎకరాల ఖర్గర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమానికి లక్షలాదిమంది హాజరుకావడం మరోపక్క వడగాడ్పులు విపరీతంగా వీచడంతో మరణాలు సంభవించినట్లు తేలింది. సమీపంలోని వాతావరణ ఏకంద్రంలో ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయింది. అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు అజిత్‌పవార్ ఎంజిఎం ఆసుపత్రిని సందర్శిం చారు. చికిత్సపొందుతున్న రోగుల ఆరోగ్యపరిస్థితిపై వైద్యుల నుంచి సమాచారం తీసుకున్నారు. ఇదొక దురదృష్టకర సంఘటన అని రోగులు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అధికారిక కార్యక్రమం కావడంతో ప్రభు త్వమే ఇందుకు బాధ్యత వహించాలని కోరారు. ఏప్రిల్ మేనెలల్లో ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయిలో ఉంటాయి. 40 డిగ్రీల సెల్సియస్‌కూడా ఉంటుందని అజిత్‌పవార్‌పేర్కొన్నారు. అందువల్ల మధ్యాహ్నం సమయంలో అవార్డుల ప్రధానం వేడుకలు నిర్వహించకూడదన్నారు. కేంద్ర మంత్రి అమిత్‌షా హాజరయిన ఈ వేడుకల్లో మహారాష్ట్ర భూషణ్ అవార్డును ప్రదానం చేసారు.

## అత్యధిక అవార్డులను సాధించిన తెలంగాణకు రాష్ట్రపతి ముర్ము అభినందన

**సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీశ్‌లకు మంత్రి ఎర్రబెల్లి కృతజ్ఞతలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** జాతీయ ఉత్తమ అవార్డుల కార్యక్రమం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఘనంగా జరిగింది. సోమవారం జరిగిన కార్య క్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ ఉత్తమ అవార్డులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, అధికారులు, ఎంపిపిలు, జిల్లా పరిషత్ చైర్మన్‌లు అందుకున్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డులను అందుకున్నారు. కేంద్రం ప్రకటించిన మొత్తం 46 అవార్డులలో 13అవార్డులను తెలంగాణ రాష్ట్రం గెలుచుకుంది. తొమ్మిది కేటగిరిలలో అవార్డులను ఎంపిక జరగగా, ఎనిమిది కేటగిరిలలో అవార్డులను తెలంగాణ రాష్ట్రం సాధించింది. ప్రతి అంశంలోనూ అగ్రగామిగా నిలిచి, అత్యధిక అవార్డులను రాష్ట్రం గెలుచుకుంది. ఈ సందర్భంగా అత్యధిక అవార్డులను సాధించిన తెలంగాణాను రాష్ట్రపతి అభినందించారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం పట్ల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డులు దక్కడానికి కారణమైన సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రక్షణ, పారా మిలటరీ బలగాల్లో కలవరపెడుతున్న జవాన్ల దుశ్చర్యలు

**ఓవైపు ఆత్మహత్యలు.. ఇంకోవైపు సహచరులను కాల్చి చంపుతున్న వైనం**

**కుటుంబాలు దూరంగా ఉండడం, విధి నిర్వహణలో తీవ్రమైన ఒత్తిడి, పైఅధికారుల వేధింపులు వగైరా**

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** దేశ రక్షణ, అంతర్గత భద్రతలో కీలక భూమిక వహిస్తున్న రక్షణ, పారా మిలటరీ బలగాల్లో కొందరి దుశ్చర్య వల్ల మొత్తం భ ద్రతా బలగాలకు చెడ్డపేరు వస్తోంది. రక్షణ, పారా మిలటరీ బలగాలల్లో ఇటీవల కాలంలో కొందరు ఆత్మహత్యలకు పాల్పడడం లేదా సహచర జవాన్లను కాల్చి చంప డం వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న ఘటనలు ఎక్కువవుతుండడం అన్ని వర్గాలను కలవర పరుస్తోంది. పంజాబ్‌లోని పాకిస్తాన్‌కు సరిహద్దులో గల అతిపెద్ద మిలటరీ కేంద్రం బటిండాలో మోహన్ దేశాయ్ అనే సైనికుడు తనను వేధించారనే సాకుతో నలుగురు సహచర సైనికులను ఇన్సాస్ తుపాకితో కాల్చి చంపి దీనిని ఉగ్రవాద కుట్రగా కట్టుకథ అల్లి దొరికిపోయిన వైనం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. గడచిన రెండేళ్లలో రక్షణ, పారా మిలటరీ బలగాలలో 200కి పైగా ఆత్మహత్య లకు పాల్పడగా 30 ఘటనలు సహచరులను కాల్చివేసిన ఉదంతాలున్నాయంటే పరిస్తితి తీవ్రతను ఊహించుకోవచ్చు. జవాన్ల ఆత్మహత్యలు, సహచరులను కాల్చి చం పుతున్న ఘటనలపై పరిశీలన జరిపిన రక్షణ శాఖ పరిశోధనా విభాగం సంచలన విషయాలను వెలికి తీసింది. కుటుంబాలకు దీర్ఘ కాలం పాటు దూరంగా వుండడం, సెలవులు దొరక్క పోవడం, విధి నిర్వహణలో తీవ్రమైన ఒత్తిళ్లను చవిచూస్తుండడంతో పాటు పై అధికారుల నుంచి అనేకసార్లు వేధింపులు ఎదురవుతుండడం వల్ల ఇ టువంటివి జరుగుతున్నాయని తేలింది.

పంజాబ్‌లోని పాకిస్తాన్‌కు సరిహద్దులో గల అతిపెద్ద మిలటరీ కేంద్రం బటిండాలో ఐదు రోజుల క్రితం తెల్లవారుజామున నలుగురు సైనికులను గుర్తు తెలియని వ్య క్తులు కాల్చిచంపారన్న వార్త దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ మిలటరీ కేంద్రం పాకిస్తాన్‌కు దగ్గరగా వుండడం, గతంలో ఉగ్రవాదుల దాడులు జరిగి వుండడం తో పాక్ ఉగ్రవాదులే ఈ ఘాతుకానికి పాల్పడి వుంటారని అందరు భావించారు. దీనిపై మిలటరీతో పాటు పంజాబ్ పోలీసులు విచారణ చేబట్టగా ఇదే కేంద్రంలో పని చేస్తున్న మోహన్ దేశాయ్ అనే సైనికుడే ఈ నేరానికి పాల్పడ్డాడని, తనను నలుగురు జవాన్లు వేధించినందునే తాను ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు అతను అంగీకరించా డు. దీంతో బటిండా ఘటన మిస్టరీ వీడింది.

ఒక్క బటిండానే కాదు, పంజాబ్‌లోని అతిపెద్ద సిఆర్‌పిఎఫ్ కేంద్రంలో రెండేళ్ల క్రితం ఓ జవాన్ తన సహచరులు ఐదుగు రిని ఇదే రకంగా కాల్చి చంపాడు. సిఆర్‌పిఎఫ్‌లో ఇటువంటి దారుణాలు అనేకం జరిగాయని చెప్పాలి. హైదరాబాద్‌లోని చాంద్రాయనగుట్టలో గల సిఆర్‌పిఎఫ్ కేంద్రం లో ఒక జవాన్ తనకు సెలవు ఇవ్వనందుకు ఏకంగా ఐజి స్థాయి అధకారిని ఇన్సాస్ తుపాకితో కాల్చి చంపిన గటన పదేళ్ల క్రితం జరిగింది. అప్పట్లో ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘాతుకానికి పాల్పడ్డ సిఆర్‌పిఎఫ్ జవాన్‌కు యావజ్జీవశిక్ష పడగా అత ను చర్లపల్లి జైల్లో శిక్షను అనుభవిస్తున్నాడు. దీని తరువాత సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆర్‌పిఎఫ్ సిఐని ఓ ఎస్ఐ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చాడు. ఈ ఘటనలో తొడకు గా యమైన ఇన్‌స్పెక్టర్ తృటిలో ప్రాణాపాయం నుం చి బయటపడ్డాడు. ఇక పంజాబ్ తరువాత జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పాకిస్తాన్‌కు సరిహ ద్దుగా వున్న ప్రాంతం అవడంతో పాటు నిత్యం ఉగ్రవాదుల దాడులతో అట్టుడు కుతున్న రాష్ట్రం అనేది అందరికి తెలిసిందే. ఇంతటి కీలకమైన ఈ రాష్ట్రంలో రెండేళ్ల క్రితం వారం రోజుల వ్యవధిలోన లుగురు జవాన్లు సర్వీస్ తుపాకులతో కాల్చుకుని ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సరిహద్దు రాష్ట్రం జమ్మూ కాశ్మీర్‌లో రక్షణ, పారా మిలటరీ బలగాలకు చెందిన యువ జ వాన్లు ప్రాణాలు తీసుకోవడం ఆయా విభాగాల లో వున్న వైఫల్యాలకు పరాకాష్టగా నిపుణులు చెబుతున్నారు. రక్షణ, పారా మిలటరీ బ లగాల్లో ఆత్మహత్యలు సహచ రులపై కాల్పులు జరిపి వారిని హత్య చేయడం ఈనాటివి కాకున్నా మారుతున్న కాలంలో, టెక్నాలజి అందుబాటులో వచ్చిన తరువాత కూడా ఈ జాడ్యం కొనసాగు తుండడం ఆయా విభాగాలకు పెద్ద వెలితిగా చెప్పాలి. సాధారణంగా రక్షణ, పారా మిలటరీ బలగాల సిబ్బంది కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహించడం పరిపా టి. కొన్ని ప్రాంతాలలో భద్రతా బలగాలు వు ఒడేందుకు ఆవాసాలు వున్నా సిబ్బంది మాత్రం కుటుంబాలతో గడిపేది చాలా అరుదుగానే వుండడం గమనార్హం. ఇక కు టుంబాలకు దూరంగా వుంటూ విధులు ని ర్వహిస్తున్న జవాన్లు, యువ అధికారులు ఏ పరిస్థితుల్లో వుంటున్నారే దానిపై క్షేత్రస్థాయిలో పై అధికారులు పరిశీలించడం లేదని చాలా కాలంగా విమర్శలు వున్నాయి.

కుటుంబాలకు దూరంగా వుంటున్న రక్షణ, పారా మిలటరీ సిబ్బందికి నిబంధనల ప్రకారం సెలవులు మంజూరు కావడ ం లేదని కూడా విమర్శలున్నాయి. ఇక విధి నిర్వహణలో జవాన్లు, యువ అధికారులు తీవ్రమైన ఒత్తిళ్లను ఎదుర్కొంటుడడంతో పాటు పై అధికారుల వేధింపులను ని త్యం చవిచూస్తున్న ఉదంతాలు కూడా అనేకం వున్నాయి. ఐదేళ్ల క్రితం బిఎస్ఎఫ్‌కు చెందిన ఓ జవాన్ తమకు లభిస్తున్న ఆహారం నాసిరకంగా వుందంటూ సామాజిక మాధ్యమాలను వేదికగా చేసిన ప్రచారం దేశ వ్యాప్తంగా పెను దుమారం రేపింది. ఇదంతా అబద్దమని బిఎస్ఎఫ్ అధికారులు కొట్టివేసినా, ఇందులో చాలా వరకు నిజం వుందని ఇంకొందరు జవాన్లు చెప్పడంతో ఈ అంశంపై కేంద్ర హోం శాఖ విచారణను ఆదేశించినా దీనికి సంబంధించిన పూర్తి నివేదిక ఇంతవరకు బయటకు రాలేదు. ఈ క్రమంలోనే చాలా సందర్భాలలో ర క్షణ, పారా మిలటరీ జవాన్లు తమ పై అధికారులను కాల్చి చంపడం లేదా సహచరులపైనే కాల్పులకు దిగుతున్న ఉదంతాలు పెరిగి పోతున్నాయి. రెండేళ్ల క్రితం జ మ్మూ కాశ్మీర్‌లో ఓ జవాన్ తన భార్యతో పాటు ఇంకో జవాన్‌ను కాల్చి చంపడం సంచలనం రేపింది. నాలుగేళ్ల క్రితం పశ్చిమ బెంగాల్‌లో సరిహద్దు ప్రాంతంలో ఓ సిఆర్‌పిఎఫ్ జవాన్ తన పై అధికారితో పాటు నలుగురు జవాన్లను కాల్చి చంపాడు.

**క్షేత్ర స్థాయిలో సరైన అజమాయిషీ లేకపోవడం కారణమంటున్న నిపుణులు**

రక్షణ, పారా మిలటరీ బలగాల్లో జాడ్యంగా మారుతున్న ఆత్మహత్యలు, పై అధికారులను, సహచరులను కాల్చి చంపడం వంటి ఘటనలకు క్షేత్ర స్థాయిలో పై అధి కారుల అజమాయిషీ లేకపోవడమే ప్రధాన కారణమని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు. రక్షణ, పారా మిలటరీ బలగాల్లో విధులంటేనే కత్తిమీద సాములా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో వారికి కావాల్సి న అంశాలపై ఎవరూ దృష్టి సారించడం లేదని నిపుణులంటున్నారు. సరిహద్దు ప్రాంతాలతో పాటు ముఖ్యమైన చోట్ల విధులు నిర్వ హిస్తున్న రక్షణ, పారా మిలటరీ బలగాల ఆరోగ్యం ఏ విధంగా వుందనే దానిపై ఎవరూ పట్టించు కోవడం లేదని వారంటున్నారు. ఇదే సమయంలో వారి మానసిక ప రిస్థితుల గురించి కూడా ఎవరూ చూడడం లేదని నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ఆయా విభాగాల ఉన్నతాధికారులు తరచూ క్షేత్ర స్థా యిలో పర్యటించి వారితో కొన్ని రోజులు గడపాలని, ఇదే సమయంలో వారితో ప్రత్యేకంగా సమావేశమై బాగోగులను స్వయంగా తెలుసుకోవాలని నిపుణులు చెబుతు న్నారు. ఉగ్రవాదులతో పోరాటం వుండే ప్రాంతాలలో విధులు నిర్వహించే వారిని తరచూ మార్చాలని ఒకే బెటాలియన్ లేదా ఒకే గ్రూప్‌ను విధులకు పంపే పద్ధతికి ముగింపు పలకాలని వారు సూచిస్తున్నారు. ఇదే సమయంలో పారా మిలటరీ, రక్షణ బలగాల కుటుంబాలతో ఉన్నతాధికారులు తరచూ భేటీ అవుతూ వారి సమస్య లను తెలుసుకుని పరిష్కరించాలని నిపుణులు చెబుతున్నారు.

## గురుకులాల్లోని జెఎల్, డిఎల్ పోస్టులకు దరఖాస్తులు

≫ సొసైటీల్లో ఖాళీగా ఉన్న 9231 బోధన, బోధనేతర సిబ్బంది భర్తీ కోసం తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఈ నెల 6న 9 నోటిఫికేషన్లను జారీ చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల్లోని లెక్చరర్లు, లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల భర్తీకి సంబంధించిన దరఖాస్తులను సోమవారం నుంచే ఆన్‌లైన్‌లో స్వీకరణను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. అయితే రిక్రూట్‌మెంట్‌లో భాగంగా కామన్‌గా ఉండే పేపర్-1ను గతంలో మాదిరిగా ఇంగ్లీష్‌లోనే కాకుండా.. తెలుగు, ఇంగ్లీష్ రెండు భాషల్లోనూ ఇస్తున్నట్టు ప్రకటించింది. పేపర్-2, పేపర్-3 మాత్రం కేవలం ఇంగ్లీష్‌లోనే ఇవ్వనున్నట్టు బోర్డు స్పష్టం చేసింది. రిక్రూట్‌మెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వారికి మాత్రమే రిజర్వేషన్లను అమలు చేస్తున్నట్టు పేర్కొన్న బోర్డు.. ఇతర రాష్ట్రాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులకు రిజర్వేషన్లను అమలు చేయడం లేదని పేర్కొంది. దరఖాస్తు దారులు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉన్నవారికి అవకాశం కల్పించారు. ఏప్రిల్ 17 నుంచి మే 17 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. జనరల్ వారికి ఫీజు రూ. 1200గా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులకు రూ. 600గా ఫీజును నిర్ణయించారు. లెక్చరర్లతోపాటు.. లైబ్రేరియన్, పీడీలకు కూడా 25 మార్కులను డెమానిస్ట్రేషన్(ఇంటర్వ్యూ)కు కేటాయించారు.

**పోస్టుల వివరాలు..**

పోస్టుల రిక్రూట్‌మెంట్‌లో ఎక్కువ శాతం బీసీ గురుకులాలకే ఉన్నాయి. డిగ్రీ కాలేజీల్ లెక్చరర్స్, ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ పోస్టులు 868 ఉన్నాయి. వీటిలో బీసీ గురుకులాల్లో లెక్చరర్ పోస్టులు 383 ఉండగా.. పీడీ పోస్టులు 12, లైబ్రేరియన్ పోస్టులు 12 ఉన్నాయి. ఇక జూనియర్ కాలేజీల్లో 2,008 లెక్చరర్లు, ఫిజికల్ డైరెక్టర్స్, లైబ్రేరియన్స్ పోస్టులున్నాయి. వాటిలో బీసీ గురుకులాల్లో 1045 పోస్టులు లెక్చరర్ పోస్టులు ఉండగా.. పీడీ పోస్టులు 23, లైబ్రేరియన్ పోస్టులు 2 ఉన్నాయి. రెసిడెన్షియల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పడిన తరువాత 2018లో రిక్రూట్‌బోర్డు 4వేల పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

# 'విడుదల పార్ట్ 1' సక్సెస్ ఆనందం



విలక్షణ దర్శకుడు వెట్రీ మారన్ దర్శకత్వం వహించిన తమిళ చిత్రం 'విడుతలై' మొదటి భాగం మార్చి 31న థియేటర్లలో తెలుగులో 'విడుదల' పేరుతో రిలీజైంది.. ఈసినిమా ప్రేక్షకులు, విమర్శకుల నుంచి అద్భుతమైన టాక్‌ను అందుకుని విజయవంతంగా నడుస్తోంది. ఈ చిత్రం ఏప్రిల్ 15న తెలుగులో ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల చేశారు. విజయ్ సేతుపతి, సూరి ప్రధానపాత్రలో నటించిన ఈచిత్రానికి అందరి నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది.. .తెలుగులో ఈసినిమాకు వచ్చిన స్పందన చూసిన తర్వాత తమిళ చిత్ర నిర్మాత ఎల్రెడ్‌కుమార్ తెలుగు వెర్షన్ నిర్మాత అల్లు అరవింద్‌ను కలిశారు.. ఈసినిమా రెండు భాషల్లో ఘన విజయం సాధించినందుకు వారిద్దరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. ప్రేక్షకుల నుంచి పాజిటివ్ స్పందన రావటంతో మేకర్స్ సంతోషంగా ఉన్నారు. తెలుగు ప్రేక్షకులు ఈచిత్రాన్ని తమ సినిమాగా ఆదరించటం పట్ల ఎల్రెడ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.. ఈచిత్రానికి ఇళయరాజా సంగీతం అందించారు.

## ముత్తయ్య మురళీధరన్ బర్త్‌డే స్పెషల్

# '800' ఫస్ట్‌లుక్

16 అరుదైన ప్రపంచ రికార్డులతో, వరల్డ్ క్రికెట్‌లో తనకంటూ ఒక ప్రత్యేస్థానాన్ని సంపాదించుకున్న లెజెండరీ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్.. ఈస్పిన్ మాంత్రికుడు 2002లో విస్డెన్స్ క్రికెటర్స్ అల్మా నాక్ చేత అత్యుత్తమ టెస్ట్ మ్యాచ్ బౌలర్‌గా పేరొందారు. 2017లో ఐసిసి క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి ప్రవేశించిన మొదటి శ్రీలంక క్రికెటర్ మురళీధరన్.. 800 లెజెండరీ స్పిన్నర్‌పై రూపొందుతున్న బయోపిక్ మూవీ.. ఈచిత్రానికి రచన, దర్శ కత్వం ఎంఎస్ శ్రీపతి, స్లమ్‌డాగ్ మిలియనీర్ మధుర్ మిట్టల్ స్పిన్ మాంత్రికుడి పాత్ర పోషిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు. కెరీర్‌లో 800 టెస్ట్ వికెట్లు తీసిన ఏకైక ఆఫ్ స్పిన్నర్ బౌలర్‌గా అరుదైన రికార్డు మురళీధరన్ ఖాతాలో ఉంది.. అందుకే ఈచిత్రానికి '800' అనే టైటిల్‌ను పెట్టారు. ఏప్రిల్ 17న మురళీకి 51 ఏళ్లు నిండాయి.. ప్రత్యేక పుట్టినరోజు



కానుకగా, మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. మధుర్ మిట్టల్ మురళీ పాత్ర కోసం ప్రత్యేకంగా మేకోవర్ అయ్యారు. . పొట్టి జుట్టు, ఫ్రెంచ్ గడ్డంతో మధుర్ మురళి లాగా కన్పిస్తున్నారు.. అతని ముఖంపై బెయిల్స్‌తో వికెట్ల ప్రతిబింభాన్ని మనం చూడవచ్చు... తాజాగా సోమవారం మోషన్ పోస్టర్‌ను కూడ ఆవిష్కరించారు.. ఈ స్పోర్ట్స్ డ్రామా సివిల్ వార్ నడుమ మురళీ చేసిన ప్రమాణం, అత్యంత విజయవంతమైన బౌలర్‌గా ఎదిగి, టెస్ట్ మ్యాచ్‌కు సగటున ఆరు వికెట్లు తీసిన అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా జర్నీని ప్రజెంట్ చేయనుంది.. ఆసక్తికర విషయం ఏంటంటే.. మురళీకి తమిళనాడులో మూలాలు ఉన్నాయి.. అతని తాతలు భారతీయులు, బ్రిటీషువారు అక్కడ టీ తోటల్లో పనిచేయటానికి వారిని శ్రీలంకకు తీసుకెళ్లారు. శ్రీపతి ఈ చిత్రం గురించి చెబుతూ, 800 అనేది మురళీ క్రికెట్ కెరీర్ చుట్టూ ఉన్న కథ మాత్రమే కాదని, మానవ ధైర్య సాహసాల కథ అన్నారు. ఈ చిత్రం తన పట్టుదల, సంకల్పం ద్వారా అసమానతులకు వ్యతిరేకంగా నిలబడిన ఒక సాధారణ వ్యక్తి లెజెండ్‌గా మారిన స్ఫూర్తిదాయకమైన కథ అన్నారు. ఆస్కార్ విన్నింగ్ స్లమ్‌డాగ్ మిలియనీర్‌లో సలీమ్ మాలిక్ పాత్రలో తన నటనకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్న మధుర్ మిట్టల్ ఈ అవకాశం రావటంపై ఆనందం వ్యక్తం చేశారు. మురళీధరన్ లాంటి లెజెండ్ కథను తెరపైకి తీసుకురావటం గౌవరంగా భావిస్తున్నానని అన్నారు. అతను క్రికెటర్‌గా మనందరికీ తెలుసు కానీ, జీవితంలో విజయం సాధించటానికి అసమానతలను అధిగమించిన వ్యక్తిగా అతని గుఇరంచి సినిమాలో చాలా ఉన్నాయన్నారు.. ఇది దశాబ్దాలుగా తరతరాలుగా యువకులకు స్ఫూర్తిస్తుందని అన్నారు. మూవీ ట్రైన్ మోషన్ పిక్చర్స్, వివేక్ రంగాచారి నిర్మిస్తున్న ఈచిత్రం ఈఏడాదిలో విడుదల కానుంది.

**లక్ష్యం, లౌక్యం వంటి సూపర్‌హిట్ సినిమాల తర్వాత గోపీచంద్ , డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'రామబాణం'.. వరుస విజయాలతో దూసుకుపోతున్న అగ్రనిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. డింపుల్ హాయతి హీరోయిన్‌గా నటిస్తోంది.. జగపతిబాబు, ఖుష్బూ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మే 5న థియేటర్లలో విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మీడియాతో మాట్లాడారు.**



**ఈ సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయి?**
ఒక మంచి సినిమా తీయాలనే ఆలోచనలతోనే ముందుకు వెళ్తున్నాం.. రామబాణం మూవీ అలాగే తీశాం.. శ్రీవాస్ గారు ఈ కథ చెప్పినపుడు ఇదొక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అవుతుందని అన్పించింది.

## మంచి విజయాలతో సక్సెస్‌ఫుల్ సంస్థగా ఎదిగాం.

**లక్ష్యం, లౌక్యం తర్వాత గోపీచంద్-శ్రీఇవాస్ కాంబినేషన్‌లో వస్తున్నమూవీ కదా.. ఎలాంటి కృషి చేశారు?**
ప్రొడక్షన్ సైడ్ మేం చేయాల్సింది చేశాం.. మా పూర్తి సహకారం అందించాం.. శ్రీవాస్‌గారు దీన్ని ఒక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించాలి అనుకున్నారు.. బ్రదర్ సెంటిమెంట్ మీద రన్ అవుతుంది.. ఈసినిమా లక్ష్యం, లౌక్యం సినిమాల తరహాలోనే యాక్షన్‌తోపాటు ఫ్యామిలీ సెంటిమెంట్ కూడ ఉంటుంది.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో ఒకేసారి ఎక్కువ సంఖ్యలో సినిమాలు చేయటం ఎలా సాధ్యమవుతోంది?**
మేం ప్రొడక్షన్ స్టార్ట్ చేయటమే ఫ్యాక్టరీ మోడల్‌లో ప్రారంభించాం.. నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టటానికి ముందే ఫిల్మ్ ఇండస్ట్రీ గురించి చాలా రీసెర్చ్ చేశాం. మిగతా కొత్త నిర్మాతల్లాగా ఒకట్రెండు సినిమాలుకాకుండా, ఒకేసారి ఎక్కువ సినిమాలు తీస్తూ, ఒకటి కాకపోతే మరొకటి విజయం సాధిస్తుందనే నమ్మకంతో ముందుకు వెళ్తున్నాం.. మాకు ఇతర వ్యాపారాలు కూడ ఉన్నాయి. సినిమా రంగంలోకి కేవలం వ్యాపారం కోణంలో కాకుండా సినిమామీద ఉన్న ఇష్టంతో అడుగుపెట్టాం.. మంచి విజయాలతో విజయవంతమైన సంస్థగా ఎదిగాం.

**'రామబాణం' టైటిల్‌ను బాలకృష్ణ సూచించారని పెట్టారా?**
ఈసినిమా కోసం చాలా టైటిల్స్ పరిశీలించాం.. బాలకృష్ణగారు రామబాణం టైటిల్ సూచించారు. ఇది అన్నదమ్ముల కథ కావటంతో టైటిల్ సరిగ్గా సరిపోతుందన్న ఉద్దేశ్యంతో రామబాణం ఖరారు చేశాం.

**మీ వారసులను కూడ సినిమా రంగంలోకి తీసుకొస్తున్నారా?**
మా అబ్బాయి వ్యాపారం చూసుకుంటున్నాడు. మా అమ్మాయికి మాత్రం సినిమాపై ఆసక్తి ఉంది.. ప్రస్తుతం శర్వానంద్ గారితో చేస్తున్న ఒక సినిమా విషయంలో తన ప్రమేయం ఉంది..

**సినిమాల్లో రావటానికి మీకు స్ఫూర్తి ఎవరు?**
సినిమానే నాకు స్ఫూర్తి అండి..నేను సినిమా రంగంలోకి అడుగుపెట్టే సమయానికి చాలా నిర్మాణ సంస్థలున్నాయి.. వాటిలో మా ప్రత్యేకతను చాటుకోవటానికి ముందునుంచే పక్కా ప్రణాళికతో అడుగుపెట్టాం.



చెన్నై అన్నా వర్సిటీలో పొన్నియిన్ సెల్వన్ 2 వేడుకలో సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్, నటీనటులు

# 'విరూపాక్ష' కచ్ఛితంగా హిట్ అవుతుంది: సాయిధరమ్ తేజ్

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా థ్రిల్లర్ 'విరూపాక్ష'.. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కార్తీక్ దండు దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు బి. సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందించారు. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఏలూరులోని సిఆర్‌రెడ్డి కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, అమ్మా ఐ లవ్యూ.. ఈసినిమాను నీ కోసం వైష్ణవ్ కోసం చేశాను అమ్మా అంటూ పేర్కొన్నారు. 2009లో సినిమా జర్నీ స్టార్టయ్యిందని, ఐదేళ్ల తర్వాత నా తొలి సినిమా రిలీజ్ అయిందన్నారు. 2016 వరకు వెనక్కి చూసుకోవాల్సిన పనిలేదన్నారు. నన్ను యాక్సెప్ట్ చేసి, హిట్లు ఇచ్చారని, ఆ తర్వాత వరుసగా ఆరు ఫ్లాపులు వచ్చాయన్నారు. నన్ను నను రీ కనెక్ట చేసుకున్నానని, 2019 ఏప్రిల్ వరకు నేర్చుకుంటూనే ఉన్నానని అన్నారు. చిత్రలహరి మూవీతో బయటకు వచ్చానన్నారు. ఆసినిమాకు సుకుమార్‌గారు గెస్ట్‌గా వచ్చారని గుర్తుచేసు కున్నారు.. నేను ఎంత కష్టపడ్డా మీప్రేమను పొందుతూనే ఉన్నానని అన్నారు. మీరంతా కూడ కష్టపడి గొప్పవాళ్లు కావాలని కోరుకుంటున్నానని అన్నారు.. కాలర్ ఎగరేసేలా ఈసినిమా ఉండబోతోందని అన్నారు. మా ముగ్గురు మామయ్యల వలనే నేను ఈ రోజు స్టేజ్ మీద ఉన్నానని సాయిధరమ్‌తేజ్ పేర్కొన్నారు. సుకుమార్ మాట్లాడుతూ, ఈచిత్రం గురించి చెప్పాలంటే చాలా



మాట్లాడాలని, ఓ మంచి కథతో వచ్చాడని అన్నారు. దర్శకుడు ఈచిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడని అన్నారు. ఈచిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని చెప్పారు.. సాయిధరమ్‌తేజ్ సెట్‌లో ఒక్కొక్క అక్షరాన్ని పట్టిపట్టి నేర్చుకుంటున్నాడని, ఇది అయనకు నటుడిగానూ పునర్జన్మ లాంటిదన్నారు. ఆ ప్రమాదం జరిగిన తర్వాత సాయి నటించిన మొదటి సినిమా అన్నారు. ఇది పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో బివిఎస్ఎన్‌ప్రసాద్ మాట్లాడుతూ, ఇదే గ్రౌండ్‌లో ఆటలు ఆడా మని, తాను ఇక్కడే చదువుకున్నానని అన్నారు. సుకుమార్‌గారితో ఈసినిమాను నిర్మించటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా కోసం ప్రతిఒక్కరూ అద్భుతంగా నటించారని అన్నారు. ఇది మంచి చ్రిరం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు కార్తీక్ దండు, సంయుక్త మీనన్, సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్, లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్, ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర, సాయిచంద్, అంబికా కృష్ణ, బాలకృష్ణరావు, కెమెరామెన్ శ్యాందత్, మహిబాబు, మాగంటి బాబు, చంటి తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటో లుక్: ప్రగ్యానయన్

# 'టక్కర్' కోసం సిద్ధార్ధ్ సరికొత్త అవతార్

చార్మింగ్ హీరో సిద్ధార్ద్ తాజాగా టక్కర్ అనే సినిమాతో సరికొత్తగా అలరించటానికి రాబోతున్నారు. ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ తెలుగులో



విడుదల చేస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మే 26న ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో విఉడదల కానుంది.. కాగా ఏప్రిల్ 17న సిద్ధార్ధ్ పుట్టినరోజు సందర్భంగా టక్కర్ మూవీ టీజర్‌ను విడుదల చేశారు.. రొమాన్స్, యాక్షన్ మేళవింపుతో రూపొందిన టక్కర్ టీజర్ ఆకట్టుకుంటోంది.. ఈ టీజర్‌లో సిద్ధార్ధ్ సరికొత్త మేకోవర్‌లోకన్పిస్తున్నారు. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను అలరించటం ఖాయమని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. ఈచిత్రంలో అభిమన్యుసింఘ్, యోగిబాబు, మునీశ్ కాంత్, ఆర్జే విజేశ్ కాంత్ తదితరులు నటిస్తున్నారు.


# 'భారతీయులందరూ చూడాల్సిన సినిమా'

నీరోజ్ పుచ్చా, సోనమ్ టెండప్, సుభా రంజన్, మహేందర్ బర్గాస్ హీరోలుగా, సమైరా నందు, రాజేశ్వరి చక్రవర్తి, పెడెన్ నాంగ్యాల్ హీరోయిన్లుగా నటించిన ఇసినమా భారతీయన్స్.. భారత్-అమెరికన్ క్రియేషన్స్ పతాంకపై డాక్టర్ శంకర్ నాయుడు అడుసుమిల్లి నిర్మించారు. ప్రముఖ రచయిత, ప్రేమ కథా చిత్రాల స్పెషలిస్టు దీన్‌రాజ్ ఈ దేశభక్తి చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తాజాగా ప్రసాద్




ల్యాబ్స్‌లో వీక్షించారు.. ప్రీమియర్ అనంతరం చాలా మంచి సినిమా తీశారని యూనిట్‌ను ఆయన అభినందించారు. ప్రేక్షకులు తప్పకుండా చూడాల్సిన చిత్రాన్ని ప్రోత్సహించాలన్నారు. దేశ సమైక్యత, భారతీయ సైనికుల వీరగాథ గురించి ఇటువంటి మంచి దేశభక్తి సినిమా తీయంటం అభినందనీయమని అన్నారు. దర్శక, నిర్మాతలు యువతకు చక్కటి సినిమా అందిస్తున్నారని అన్నారు. చాలా సంతోషం అన్నారు. దేశభక్తి చిత్రాలను యువత, ప్రేక్షకులు చూడాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమలో తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షుడు ప్రముఖ దర్శకుడు, నటుడు కాశీ విశ్వనాధ్, నిర్మాత డాక్టర్ శంకర్‌నాయుడు అడుసుమిల్లి, దర్శకుడు దీనరాజ్, హీరోల్లో ఒకరైన నీరోజ్, హీరోయిన్లలో ఒకరైన సమైరా నందు తదితరులు మాట్లాడారు.

# 'హను-మాన్' షూటింగ్ కంప్లీట్



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న తొలి చిత్రం 'హను- మాన్'. టాలెంటెడ్ హీరో తేజ సజ్జా హీరోగా నటించిన ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈచిత్రం షూటింగ్ పూర్తయిందని మేకర్స్ ప్రకటించారు. షూటింగ్ చివరి రోజు అద్భుతమైన లొకేషన్‌ను చూపించే వీడియోను మేకర్స్ షేర్ చేశారు. ప్రొడక్షన్ పనులు పూర్తిచేయటానికి 130 వర్కింగ్ డేస్ పట్టిందని తెలిపారు. ఈచిత్రం భారతదేశం అంతటా చిత్రీకరించబడిందని అన్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగు తున్నాయని తెలిపారు. దర్శకుడు ప్రశాంత్ వర్మ తన చిత్రాలన్నింటి కంటే బెస్ట్ క్వాలిటీతో పాటు ప్రేక్షకుల అంచాలను అందుకోవటం కోసం ఈ సినిమా పై ఎక్కువ సమయం కేటాయించారు. తెలుగు, హిందీ, మరాఠీ, కన్నడ, మల యాళం, ఇంగ్లీషు, స్పానిష్, కొరియన్, చైనీస్.జపనీస్ సహా పలు భారతీయ భాషల్లో పాన్‌వరల్డ్ మూవీగా విడుదల కానుంది.. త్వరలో విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.. ఈచిత్రంలో తేజ సజ్జ సరసన అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వినయ్ రాయ్ విలన్‌గా, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలక పాత్రలో కన్పించనున్నారు. శ్రీమతి చైతన్య సమర్పణలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పై కె.నిరంజన్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు..

# రెడ్డి మల్టీప్లెక్స్ మూవీస్ చిత్రాలు ప్రారంభం



ప్రతిరోజు సినిమా ఇండస్ట్రీకి కోటి కలలతో వచ్చేవారు ఎంతో మంది ఉంటారు. ఆ కలలను సాకారం చేయటం కోసం రెడ్డీస్ మల్టీప్లెక్స్ మూవీస్ ప్రై.లి. ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించినట్టు యువ నిర్మాత విజయ్‌రెడ్డి తెలిపారు. లాంగ్ టర్మ్ ప్లానింగ్‌తో వరుస చిత్రాలు నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.సోమవారం రామానాయుడు స్టూడియోస్ లో మూడు సినిమాలను పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు.. రెడ్డీస్ మల్టీప్లెక్స్ మూవీస్ ప్రై.లి. సంస్థలోప్రొడక్షన్ నెంబర్1గా తెరకెక్కిస్తున్న సినిమా సోషల్ వర్కర్స్, ప్రసాద్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమాలో 8మంది హీరోయిన్లు ప్రధానపాత్రల్లో కన్పించనున్నారు. మహేందర్‌రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ మిత్ర మూవీస్ భాగస్వామ్యంతో రెడ్డీస్ మల్టీప్లెక్స్ సంస్థ నిర్మిస్తున్న సినిమా 'కోబలి'. ఇందులో మిత్ర ప్రధాన పాత్రధారి మరియు సహనిర్మాత.. ఈరెండు చిత్రాల పూజా కార్యక్రమాలకు ప్రముఖ నటుడు బాబూమోహన్, పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. తొలి సన్నివేశానికి బాబూ మోహన్ క్లాప్ ఇచ్చారు. ఈ రెండు సినిమాలతోపాటు హ్యాపీ విమెన్స్‌డే సినిమాను రెడ్డీస్ సంస్థ ప్రకటించింది..

# చర్మానికి నిత్యం మెరుపు..



మాయిశ్చరైజర్లు, క్రీంలెన్ని రాసినా కొందరు చర్మం మెరవదు. కొన్ని పద్ధతులను పాటిస్తే చర్మాన్ని నిత్యం తాజాగా ఉంచుకోవచ్చు.

4-2-7 పద్ధతి.. క్లెన్సింగ్ చేసేటప్పుడు ముఖానికి నాలుగు నిమిషాలు ఆలివ్ లేదా కొబ్బరి నూనెతో మృదువుగా మర్దనా చేయాలి. ఆ తర్వాత ఆపిల్ సిడార్, వెనిగర్ ఉన్న ఫోమింగ్ క్లెన్సర్‌తో రెండు నిమిషాలు రుద్దాలి. ఇవర్లో నాలుగు నిమిషాలు నీటితో ముఖాన్ని మసాజ్ చేస్తూ శుభ్రపరచాలి. మేకప్‌ను తొలగించాలన్నా లేదా మేకప్ ముందు ముఖాన్ని మురికి లేకుండా శుభ్రపరచాలన్నా ఈ పద్ధతి పాటించాలి. అప్పుడే రక్తప్రసరణ బాగా జరిగి ముఖం తాజాగా ఉంటుంది. ఫౌండేషన్ వంటివి చర్మంలో కలిసి మరింత మృదువుగా మారుతుంది.

**ఎలా చేయాలంటే..** ముఖాన్ని క్లెన్సింగ్ చేసేటప్పుడు జిడ్డు ఎక్కువగా చేరే నుదురు, ముక్కు రెండువైపులా ఉండే ప్రాంతాన్ని మర్దన చేయాలి. ఆ తర్వాత పొడిగా ఉండే చెక్కిళ్ల ప్రాంతమైన యూ జోన్‌ను ఎంచుకోవాలి.

**మూడు సెకన్లు..** ముఖాన్ని క్లెన్సింగ్ చేసిన మూడు సెకన్లకు చర్మం పొడిబారుతుంది. ఇలా జరిగేలోపే జెల్లీ ప్యాక్ లేదాక్రీం తప్పనిసరి. అప్పుడే చర్మానికి తేమ అందుతుంది. ఫేషియల్ మిస్ట్ స్ప్రే చేసినా చాలు. చర్మం పొడారకుండా తేమగా మారుతుంది. అలాగే రోజులో నాలుగు లీటర్ల నీటిని తీసుకుంటే చర్మంలోని వ్యర్థాలు బయటకుపోతాయి. చర్మం హైడ్రేట్ అయ్యి తేమగా మారుతుంది.

**సహజంగా..** రసాయనాల్లేకుండా ఇంట్లో తయారుచేసే మాస్క్ వినియోగించాలి. కోడిగుడ్డు తెల్లసొనకు చెంచా తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసి, ఆరాక చల్లని నీటితో శుభ్రపరచాలి. చర్మం మృదువుగా మారుతుంది. చెంచా తేనె, రెండు చెంచాల నీటిని కలిపిన మిశ్రమాన్ని రాసి అరనిచ్చి కడిగినా ఫలితం ఉంటుంది. నిద్రపోయే ముందు రెండుమూడు రోజులకొకసారి అలా చేస్తే చర్మం తాజాగా మారుతుంది.

**రోజూ వద్దు...** వారానికి రెండుసార్లు మాత్రమే మాస్కు వేయడం మంచిది. మొదటిసారి హోంమేడ్ వినియోగించినప్పుడు చర్మానికి బూస్టర్‌గా పనిచేస్తుంది రెండు మూడు రోజుల తర్వాత సీరంలో ముంచిన షీట్ మాస్క్‌ను వేసి అరనివ్వాలి. ఆ తర్వాత తొలగిస్తే చాలు. చర్మానికి పోషకాలు అంది మృదువుగా మెరుపులీనుతుంది. ❑

# విభిన్న వృత్తిలో లక్షలు సంపాదిస్తూ..

**చిన్న వయసులోనే పెళ్లి.. పెద్ద చదువులూ చదవలేదు. భర్త, కొడుకే లోకంగా బతుకుతున్న ఆమెకు బయటి ప్రపంచమూ పెద్దగా తెలియదు. అయితేనేం విభిన్నమైన వృత్తిని ఎంచుకున్నారు. ఆన్‌లైన్ గేమింగ్‌తో రూ.లక్షలు సంపాదిస్తున్నారు. ప్రొఫెషనల్ గేమర్‌గా రాణిస్తూ.. ఆసక్తి ఉంటే ఏ రంగులోనైనా పట్టు సాధించొచ్చు అంటున్న 44 ఏళ్ల దీతూ స్లాథియా ప్రయాణమిది..**

మా రోజుల్లో అమ్మాయిలు పై చదువులు చదవట అంత తేలిక కాదు. బయటకు పంపడానికి అమ్మానాన్న భయపడేవారు. దాంతో చదువును ఇంటర్‌తోనే ఆపేయాల్సి వచ్చింది. ఇరవై ఏళ్లకే పాతికేళ్లు గడిచిపోయాయి. సొంతంగా డబ్బు సంపాదించి నా కళ్లమీద నేను నిలబడదామనే ఆలోచన కూడా నాకు ఎప్పుడూ రాలేదు' అంటారీమె.



**కొడుకే గురువు..** 'మా అబ్బాయి రోజూ ఫోన్లో ఆటలు ఆడుతూ ఉండటాన్ని గమనించేదాన్ని వాడిని చూసి నాకూ ఆడాలనిపించేది. కాకపోతే అడగటానికి బిడియపడేదాన్ని మేమిద్దరం స్నేహితుల్లా ఉంటాం. చివరికి నేనూ ఆడతానని అడిగాను. వెంటనే వాడు 'తప్పకుండా నేర్పిస్తానమ్మా' అన్నాడు. అలా 2019లో గేమింగ్ నేర్చుకోవటం మొదలు పెట్టా. మొదట్లో బిజీఎమ్ఐ (బ్యాటిల్ గ్రౌండ్ మొబైల్ ఇండియా) ఆడేదాన్ని ప్రారంభంలో ఆటను అర్థం చేసుకోడానికి కొంత సమయం పట్టింది. కానీ నేను ఏదైనా ఇట్టే నేర్చేసుకుంటా. అలా ఆటపై నాకున్న ఉత్సుకతే మరిన్ని ఆటలు నేర్చుకునేలా చేసింది. ఆడుతున్నప్పుడు ఎంతో ఆనందంగా అనిపించేది. అప్పటి వరకూ ఉదయాన్నే వంట చేసుకోవటం, పూజ, ఇంటిపని ఇవే నా లోకం. ఇప్పుడు ఉదయం 8 గంటలకే ఇంటిపని ముగించుకుని కంప్యూటర్ ముందు కూర్చుంటున్నా ఏడాది కిందట లైవ్ స్ట్రీమింగ్, గేమ్ ప్లే స్ట్రీమింగ్‌ల గురించి తెలుసుకున్నాను. నా కొడుకు వయసు వాల్లు, అంతకంటే చిన్న వాళ్లతో పోటీపడుతోంటే నాకు గేమింగ్‌పై ఆసక్తి పెరిగింది. ఇప్పుడు వాళ్లంతా గేమ్‌లో నన్ను ఫాలో అవుతుంటే చాలా సంతోషంగా అనిపిస్తుంది. ఏళ్ల తరబడి ఇంటికే పరిమితమైన నాకు ఇదంతా మంచి అనుభవం మన చుట్టూ ఎన్ని అవకాశాలు ఉన్నాయో తెలుసుకున్నాను. మొదట్లో స్నేహితులకు చెప్పినప్పుడు నవ్వుకున్నారు. తర్వాత దీని ద్వారా ఆదాయం పొందుతున్నాని తెలిసి మెచ్చుకున్నారు. వెన్ను తట్టే ప్రోత్సహించారు. ఇప్పుడు వాళ్లు కూడా గేమింగ్ నేర్చుకుంటున్నారు' అని సంబరపడతారు.

**వాళ్లు ఊరుకోరు...** నా కొడుకు, భర్త ఇంటిపనుల్లో సాయం చేస్తారు. ఎవరైనా నిరుత్సాహ పరిచినా, వాల్లు నాకు అండగా నిలబడతారు. నేను నా కొడుకుని అడగటానికి మొహమాట పడితే నేను ఈ రోజు ఇక్కడ ఉండే దాన్ని కాదు. ఆర్థిక స్వేచ్ఛ సాధించి ఉండేదాన్ని కాదు. ఇదే విషయం చాలా మంది మహిళలకు చెప్తుంటాను. అయితే వాళ్లలో ఎంతమంది ధైర్యంగా ముందడుగు వేస్తారన్నది ప్రశ్నార్థకమే. నా ఫాలోయర్లంతా నన్ను 'మమ్మా బ్లాక్‌బర్డ్' అని పిలుస్తారు. ఈ నేరుతో రూటర్ అనే



గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లో 3.5 లక్షలకు పైగా నాకు ఫాలోయర్లు ఉన్నారు. ఏడాదికి రూ.1.2 లక్షల ఆదాయం పొందుతున్నా. ఇది తక్కువే కావొచ్చు కానీ నాలో చాలా ఆత్మస్థైర్యాన్ని నింపింది. వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులతో స్ట్రీమింగ్‌లో మాట్లాడటం ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఆడవాళ్లకు ఎన్నో అవరోధాలు. చదువు లేనివాళ్లకైతే ఇంకా కష్టతరమౌతుంది. ప్రొఫెషనల్ గేమింగ్‌తో ఆడవాళ్లు ఇల్లు చూసుకుంటూనే ఆదాయమూ పొందవచ్చు. ప్రతి గృహిణీ దీన్ని ఉపాధి మార్గంగా ఎంచుకోవచ్చని చెప్పగలను. ❑

## చెలి చిట్కా



పసిపిల్లలు న్యాపీరాష్‌తో బాధపడుతుంటే.. ఆ ప్రాంతంలో కొద్ది ఆలివ్‌నూనె రాస్తే క్రమంగా సమస్య తగ్గుతుంది. ❑

# వేసవిలో సెంటు వాడుతున్నారా?

**వేసవిలో చెమట, దుర్వాసన నుంచి తప్పించుకోవడానికి పరిమళద్రవ్యాల్ని ఎక్కువగా వాడేస్తుంటారు. దీర్ఘకాలం ఉపయోగించినా, సరైన దిశలో వినియోగించకపోయినా ఇబ్బందులు తప్పవంటున్నారు సౌందర్య నిపుణులు. అవేంటంటే..**

- డియోడరెంట్‌లు ఒంటి దుర్వాసనకు కారణమయ్యే చెడు బ్యాక్టీరియాను అడ్డుకుని కొన్ని గంటలపాటు శరీరం నుంచి సువాసనల్ని వెదజల్లుతాయి. అయితే, పరిమళాల తయారీలో రకరకాల రసాయనాలను వాడటం వల్ల దీర్ఘకాలంలో అలర్జీలతో పాటూ క్యాన్సర్ ముప్పు ఎక్కువేనని హెచ్చరిస్తున్నారు నిపుణులు. బదులుగా సహజంగా పూలూ, పండ్లతో చేసిన పరిమళాల్ని వినియోగించమని సూచిస్తున్నారు.
- డియోడరెంట్‌ల్లోని రసాయనాల వల్ల చర్మం త్వరగా తేమను కోల్పోతుంది. అలంకరణ పూర్తయ్యాక మాత్రమే వాడాలి. అదీ ఒంటిపై చల్లుకునేవి కాకుండా దుస్తులపై స్ప్రే చేసేవి అయితే మరీ మంచిది.
- స్నానం చేసిన వెంటనేనో, చెమటలు పట్టినప్పుడో పరిమళాల్ని చల్లుకోవడం వల్ల ఎటువంటి ప్రయోజనామూ ఉండదు. తేమతో కలిసి.. ఆ వాసనలు మరోలా అనిపిస్తాయి. శరీరం పూర్తిగా తడారక, అలంకరణ అంతా పూర్తయ్యాక మాత్రమే వాడాలి. ❑



# పెరుగు తింటున్నారా ?



**కాలం ఏదైనా పెరుగు తింటే చలవే చేస్తుంది. జలుబు చేస్తుందనో, లావైపోతామనో పెరుగుని పూర్తిగా దూరం పెడతారు కొందరు. దీన్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకునే వారి జీవితకాలం పెరిగిందని అధ్యయనాల్లో తేలింది. అంతేకాదు యవ్వనంగా కూడా ఉండొచ్చంటున్నారు నిపుణులు.**

- పెరుగులో మెగ్నీషియం, క్యాల్షియం, విటమిన్లు ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియకాని వృద్ధి చేస్తాయి. జీర్ణవ్యవస్థని మెరుగుపరచి మలబద్ధకాన్ని అదుపులోకి తెస్తాయి.
- పెరుగు రోజూ తీసుకుంటే ఇందులోని ప్రోబయోటిక్స్ మూత్రపిండాల వ్యాధులను అదుపులో ఉంచుతాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయులను తగ్గించి, రక్త సరఫరాను సమన్వయం చేస్తాయి.
- శరీరాకృతిని చక్కగా ఉంచేందుకు వ్యాయామాలు చేసేవారు పెరుగు రోజూ తీసుకోండి. దీనిలో ఉండే ప్రోటీన్లు మంచి ఫలితాన్నిస్తాయి.
- కడుపునొప్పితో సహా ఇతర ఏ అనారోగ్య సమస్యలు ఉన్నా పెరుగుని చికిత్స కోసం ఉపయోగిస్తారు. డయేరియాని కూడా నయం చేస్తుంది నెలసరి సమయంలో పెరుగు తప్పనిసరిగా తీసుకోవటం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. ❑

# హేళన చేయకండి..

**ఆలుమగల మధ్య గొడవ ఏదైనా సరే.. ఇరువైపులా ఎవరి వాదనలు వారికి ఉంటాయి. అలాగని వాటిని తెగేదాకా లాగితే ఇబ్బందే. సమస్య ఎదురైనప్పుడు.. గొడవకు కారణాలు వెతక్కుండా సర్దుకుపోవడానికి దారులేమున్నాయో గమనించండి. మీ కాపురం సంతోషంగా సాగిపోతుంది.**


- కలకాలం సంతోషంగా సాగాల్సిన దాంపత్యంలో కొన్నిసార్లు చిన్న విషయాలే ఎక్కువ చికాకు పెడుతుంటాయి. ముఖ్యంగా దాపరికాలు.. అనుమానాల్నీ, అపార్థాల్నీ తెచ్చిపెడతాయి. అలాంటి పరిస్థితి ఎదురైతే.. ఇంకా ఆ విషయానికి ముసుగేయొద్దు. కప్పిపుచ్చుకోవడానికి మరిన్ని అబద్ధాలూ చెపొద్దు. అలాచేస్తే పరిస్థితి మరింత జటిలం అవుతుంది. ఒక ప్రతి చిన్న విషయమూ నా కనుసన్నల్లోనే జరగాలి అనుకునే తత్వమూ సరికాదు. చేసే పనిలో కొంత స్వేచ్ఛ ఉన్నప్పుడు ఇలాంటి సమస్యలు దరిచేరవు.
- మీ ఇద్దరి మధ్య ఎన్ని గొడవలు అయినా ఉండొచ్చు. అయితే వాటిని పదిమందిలోనూ చర్చించాలనుకోవడం పొరబాటు. అలానే భాగస్వామిని తక్కువ చేస్తూ, హేళన చేస్తూ ఇతరుల ముందు మాట్లాడం కూడా తప్పే, మొదట సరదాగా మొదలయ్యే ఈ అలవాటుతో కాపురాలే కూలిపోవచ్చు. ఒకరినొకరు తక్కువగా చేపించాలను కోవడం వల్ల ఇద్దరూ చులకన అవుతారు. మీరు ఒకరి నొకరు గౌరవించు కుంటేనే.. ఇతరులూ మీ విషయంలో అలానే ఉంటారు.
- మీ ఇద్దరి మధ్య గొడవల్లో ప్రతి విషయానికీ ఇతరులను మధ్యవర్తిత్వం చేయమనడం, సాక్ష్యాలు చెప్పమనడం సరికాదు. దీనివల్ల సమస్యలు మరింత పెరిగిపోతాయి. ముందు మీ ఇద్దరూ కూర్చుని మాట్లాడుకోండి. దీనివల్ల వాదనలు పెరిగిపోతున్నాయి అనుకుంటే.. మీ సమస్యని ఓ కాగితం మీద రాసి షేర్ చేసుకోండి. అప్పుడు పదును తగ్గుతుంది. సమస్య పరిష్కారం దిశగా సాగుతుంది. ❑



# పిల్లల గదిలో బొమ్మల గడియారాలు !



**పిల్లలున్న ఇంట్లో ప్రత్యేకంగా వారికీ ఓ గది ఉండటం** అనేది ఇప్పుడు చాలా మామూలు విషయం. ఆ గది ఇంటీరియరే కాదు, మంచం దగ్గర్నుంచి కుర్చీల వరకూ అందులోని వస్తువుల న్నింటినీ కూడా చిన్నారులకు నచ్చేట్లే అమర్చుతున్నారు. అది గమనించే ఆకట్టుకునే రంగుల్లో, బొమ్మలతో ఉండే వస్తువులెన్నో పిల్లల కోసం మార్కెట్లో దొరుకుతున్నాయి. ఇక్కడున్న గోడ గడియా రాలూ అలా వచ్చినవే. సింహం, రాకాసి బల్లి, పెంగ్విన్, పియర్, యాపిల్.. ఇలా జంతువులూ, పండ్ల బొమ్మ లతో పాటూ రకరకాల కార్టూన్లతో ఈ చిల్డ్రన్ క్లాక్స్ అందుబాటులో ఉన్నాయి. మిగతావాటితో పాటూ గడియారమూ బొమ్మలదే అయితే ఆ చిన్నారుల గది మరింత అదిరిపోదూ ! ❑



# దురాత్ముడు



ఆధ్యాత్మికం

ఒక భవనముంది. ఆ ఇంటి యజమాని చాలా దయార్ద్ర హృదయుడు. ప్రేమ, జ్ఞానం, పరోపకారగుణం కలవాడు. కానీ పక్షవాతంతో మంచంపట్టి పడకగదికే పరిమితమయ్యాడు. ఇక ఆ ఇంట్లో ఉన్నది నౌకరొక్కడే వాడూ అతి తెలివిఉన్నవాడు. ఆ పేద విద్యార్థికి ఒక వెయ్యి రూపాయలిచ్చిరా, వాని చదువు ఉపయోగపడుతుంది. ఆ పిల్లవాడు బాగా చదివి పెద్ద ఉద్యోగియైతే వారి కుటుంబమంతా బాగుపడుతుంది. అని యజమాని చెబుతాడు. కానీ ఆ నౌకరు, వారు బాగుపడుతుంది అని యజమాని చెబుతాడు. కానీ ఆ నౌకరు, వారు బాగుపడితే మనకేం, నాశనమైతే మనకేం, అని డబ్బు ఇచ్చిరాడు. మరొక్క రోజు యజమాని, వీధి చివర్లో నున్న గుడిసెలో ముసలవ్వరోగంతో బాధపడుతున్నది. ఒక వెయ్యి రూపాయలు ఆమెకు ఇచ్చిరా. ఆమె మందులు తెచ్చుకొని, వాడి, బ్రతికి బట్టకడు తుంది, అని నౌకరుకు చెబుతాడు. వాడు, ఆ ముసల్ది చస్తే ఏం, ఉంటే ఏం? అని ఆ డబ్బును ఇచ్చిరాడు. మంచివాడైన ఇంటి యజమానిని మరుగు పరిచి ఇంటి పెత్తనమంతా తనే చూసు కొంటుంటాడు నౌకరు. అంతా వాని ఇష్టా రాజ్యమే. అలా ఉంటే ఎంత శోచనీయం. నిజానికి మన అందరి జీవితాలు అలాగే ఉన్నాయి. మన శరీరమనే ఈ ఇంట్లో దైవం కొలువై ఉన్న హృదయం, ప్రేమతో దయతో నిండివున్న హృదయం, అసలైన యజమాని. అయితే ఆ యజమాని అణగదొక్కబడి ఉన్నాది. అది ఎలా చెబితే అలా నడుచుకోవాల్సిన మనసు, (యజమాని) హృదయం గొంతునొక్కి తనే పెత్తనం చలాయిస్తున్నది. పరోపకారం చేయాలని చెప్పినట్టు చేస్తే మన జీవితం బాగుంటుంది. స్వార్థం, క్రోధం, పగ, ద్వేషం లాంటి దుర్గుణాలతో నిండిన మనసు చెప్పినట్టు జీవిస్తే జీవితాతే అస్తవ్యస్తం అవుతాయి. యోగ వాసిష్ఠంలో మనసును పిశాచంతో, భేతాళుడితో పోల్చారు. హృదమం యజమానిగా ఉంటే ఆ వ్యక్తి మహాత్ముడవుతాడు. మనసు యజమానిగా ఉంటే ఆ వ్యక్తి దురాత్ముడువు తాడు. యోగవాసిష్ఠంలో మనసును పిశాచంతో, భేతాళుడితో పోల్చారు. చిత్ర పిశాచం, చిత్త భేతాళుడు అన్నారు. (పుట 30: శ్రీరామకృష్ణప్రభ )

-రాచమడుగు శ్రీనివాసులు

# ధైర్యంగా సాధన చేస్తే..

**నేటికీ మనలో కొంత మంది కొత్తవాళ్లతో, ఇంటర్వ్యూలో పై అధికారులతో మాట్లాడాలంటేనే వణికిపోతారు. జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే ఇలాంటి భయాలన్నీ పక్కన పెట్టి మనదైన శైలిలో పై స్థాయి ఉద్యోగుల దగ్గర ఎటువంటి జంకూ లేకుండా మాట్లాడగలగాలం టున్నారు నిపుణులు. అదెలాగో చూద్దామా..**

**అది సహజమే..** ప్రతి ఒక్కరూ ఏదైనా పని మొదలు పెట్టేటప్పుడు భయపడటం సహజమే. ఎవరి ముందైనా మాట్లాడాలంటే గుండె వేగంగా కొట్టుకోవటం, చేతులు, కాళ్లకు చెమటలు పట్టడం జరుగుతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే ఒంటరిగా అద్దం ముందు కూర్చొని ఎవరో ఉన్నట్టు ఊహించుకోవాలి. ముఖ్యమైన విషయాలన్నీ ముందే నోట్స్‌లో రాసుకోవాలి. పదే పదే వాటిని నెమరేసుకుంటూ ఉండాలి. ఇలా తరచూ చేస్తే ఎవరిముందైనా మాట్లాడే ధైర్యం వచ్చేస్తుంది.



**నోట్ చేసుకోండి...** ఏదైనా కార్యక్రమం, ఇంటర్వ్యూలో మాట్లాడే టప్పుడు ఏమేం తప్పులు చేశామో అవన్నీ రాసుకోవాలి. వాటిని ఎలా అధిగమించాలో ఆలోచించండి. మళ్లీ అలాంటివి చేయకుండా ఉండేందుకు ఏం చేయాలో పరిష్కారం వెతకండి.


**సౌకర్యంగా..** ఎక్కడికి వెళ్లినా ముందు సౌకర్యంగా ఉండే దుస్తులు, అలంకరణకు ప్రాధాన్యమివ్వాలి. లేదంటే అసౌకర్యానికి గురవుతారు. ధ్యాస మొత్తం వాటి మీదకు మళ్లి ప్రజెంటేషన్ దెబ్బ తినే అవకాశాలు ఎక్కువ.

**కట్టిపడేసేలా...** ఎదుటివారిని ఆకట్టుకోవడంలో బాడీ లాంగ్వేజ్‌దీ ప్రధాన పాత్రే! ముఖ కవళికలతో, చేతులను అటూ ఇటూ తిప్పుతూ విషయాన్ని వివరించే తీరుతో ఎదుటివారిని ఆకట్టుకోవచ్చు.

**సాధనతోనే...** ఇవన్నీ కేవలం చదవడం వల్లో, గుర్తుంచుకోవడం వల్లో ఒంట పట్టవు. సాధనతోనే పట్టు సాధించడం సాధ్యం. వీటితోపాటు మన మీద మనకు పూర్తి నమ్మకం ఉండాలి. ఆత్మవిశ్వాసంతో ప్రయత్నిస్తే ఎంత పెద్ద పని అయినా సులభంగా చేసే యొచ్చంటున్నారు నిపుణులు. ఈ సూత్రాలను పాటించేయండి మరి! ❑

# ఇడ్లీ బజ్జీ

ఉదయం అల్పాహారంలో చాలామంది ఇడ్లీ తింటారు. సాయంకాలంపూట స్నాక్స్‌లా బజ్జీ ల్లాంటివి ఇష్టపడుతుం టారు. అయితే ఈ రెండింటినీ కలిపి తింటే ఎలా ఉంటుంది? ఇడ్లీ బజ్జీలా చాలా రుచిగా ఉంటుంది. ఇడ్లీతో కూడా బజ్జీలు వేసుకోవచ్చు. ఒక్కోసారి ఇడ్లీలు మిగిలిపోతుంటాయి. అలాంటి సమయంలో ఇలా ట్రై చేసి చూడండి.



**కావాల్సినవి :** ఇడ్లీలు-నాలుగు (నిలువుగా ముక్కలుగా కోసి పెట్టుకోవాలి) , శనగపిండి-అయిదు చెంచాలు, బియ్యప్పిండి-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, కారం-జీలకర్రపొడి, వాము-అరచెంచా చొప్పున, వంటసోడా చిటికెడు, నూనె-వేయించడానిక సరిపడా.

**తయారీ:** గిన్నెలో శనగపిండి, బియ్యప్పిండి, ఉప్పు, కారం, వాము జీలకర్ర పొడి, వంటసోడా వేసి, తగినన్ని నీళ్లు పోసి బజ్జీ పిండిలా కలిపి పక్కన పెట్టుకోవాలి. స్టవ్ వెలిగించి కడాయి పెట్టి నూనె పోయాలి. ఇది వేడయ్యాక ఇడ్లీ ముక్కలను బజ్జీ పిండిలో ముంచి కాగుతున్న నూనెలో వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. టేస్టీ ఇడ్లీ బజ్జీలురెడీ. వీటిని టోమాటో సాస్‌తో తింటే చాలా బాగుంటాయి. ❑

ఆట



# ఈ కెప్టెన్ల జిడ్డు బ్యాటింగ్ జట్టుపై ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ:** ఏఫార్మాట్ అయినా క్రికెట్‌లో కెప్టెన్ పాత్ర కీలకంగా ఉంటుంది. కొందరుకెప్టెన్లుతమ చెత్త ఆటతీరుతో జట్టు మొత్తాన్ని ప్రభావితంచేస్తున్నారు. ఈ ఐపిఎల్‌లోకూడా కొందరు కెప్టెన్లు ఇలాగే తమ జట్టుకు భారంగా మారారు. వారివల్లనే జట్లు తడబడుతున్నాయని కామెంటేటర్లుసైతం వ్యాఖ్యలుచేస్తున్నారు. ఐపిఎల్‌లో ఆరెంజ్‌క్యాప్‌కోసం పోటీపడుతున్నవారిలో డేవిడ్ వార్నర్ ఒకడు. ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌లు ఆడిన ఆతడు 234 పరుగులతో ఉన్నాడు. అయితే ఈ పరుగులకు 116 స్ట్రైక్‌రేట్‌తో చేసాడు. ఎంతభారీ స్కోరు ఛేజ్‌చేయాలన్నా ప్రత్యర్థిముందు భారీ స్కోరు పెట్టాలన్నా ఓపెనర్‌గా వచ్చే వార్నర్ కీలకం. కానీ ఆతడు మాత్రం జిడ్డుబ్యాటింగ్‌తో ఢిల్లీకేపిటల్స్‌కు తలనొప్పిగా మారాడు. ఇక లక్నోసూపర్ జెయింట్స్ కెప్టెన్ కెఎల్‌రాహుల్‌సైతం ఈ ఏడాదిజట్టు భారంగా ఉన్నాడు. టి20 వరల్డ్‌కప్‌లో చెత్తబ్యాటింగ్‌పై విమర్శలు ఎదుర్కొన్న ఆతడు భారత్ తరపున ఒక్క టి20 మ్యాచ్‌కూడా ఆడలేదు. ఈ ఐపిఎల్‌లోరాణించి మళ్లీ భారత టి20 జట్టులోకి పునరాగమనం చేయడం ఆతని లక్ష్యంగా ఉండాలి. కానీ ఐపిఎల్‌లో ఐదు మ్యాచ్‌ల్లో 155పరుగులేచేసాడు.

దానికితోడు ఈ రన్స్‌ను 113 స్ట్రైక్‌రేట్‌తో చేసాడు. మరీ ఇంత తక్కువ రేట్‌తో ఎవ్వరూలేరు. మిలిగిన బ్యాటర్ల రాణింపుతోనే లక్నోజట్టు బయటపడుతోంది. ఇక గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యాకూడా పెద్దగా ఫామ్‌లోకి రాలేకపోతున్నాడు. గత ఏడాది ట్రోఫీ నెగ్గిన జట్టు ఇపుడు ఐదు మ్యాచ్‌ల్లోకలిపి 49 పరుగులే పాండ్యాచేసాడు. పది ఓవర్లుబౌలింగ్‌చేసినా ఒకే ఒక్క వికెట్ తీసాడు. గత ఏడాది ఆసియాకప్‌నుంచి హార్ధిక్ పెర్ఫార్మెన్స్ క్షీణించింది. గతంలోలా ఆతడు భారీ షాట్లతో ఇన్నింగ్స్ షురూచేయడంలేదు. దీనితో ఆతని ఆటపై ప్రతికూల ప్రభావంచూపిస్తోంది.

## ముంబయి ఆడ్‌హాక్ కెప్టెన్‌కు 12 లక్షల జరిమానా



**ముంబయి:** వాంఖడే స్టేడియంలో కోల్‌కత్తా, ముంబయిజట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో ముంబయి జట్టు ఐదు వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌లో కొన్ని ప్రత్యేకతలు కూడా ఉన్నాయి. తాత్కాలిక కెప్టెన్‌గా సూర్యకుమార్‌యాదవ్ వ్యవహరించాడు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా కెప్టెన్ రోహిత్ రావడం అందరినీ విస్తుపోయేలాచేసింది. అలాగే స్లో ఓవర్‌రేట్‌కారణంగా కెప్టెన్ సూర్యకు 12 లక్షల జరిమానా పడింది. ఈ సీజన్‌లో ముంబయి కెప్టెన్‌కు స్లోఓవర్‌రేట్‌కారణంగా పెనాల్టి పడటం ఇదే తొలిసారి. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా రావడంవల్ల ఫీల్డింగ్‌చేయకుండా విశ్రాంతి అవకాశం రోహిత్‌కు దక్కితే సూర్యకుమార్‌కు కెప్టెన్సీ ఛాన్స్ తొలిసారి లభించింది. తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించిన తొలిమ్యాచ్‌లోనే సూర్య మ్యాచ్‌ను గెలిపించాడు. అయితే స్లో ఓవర్‌రేట్‌కారణంగా 12 లక్షల జరిమానాను భరించాల్సి వచ్చింది. ఇప్పటికేఐపిఎల్ సీజన్‌లో పలువురు కెప్టెన్లకు స్లో ఓవర్‌రేట్‌కారణంగానే జరిమానాలు విధించారు. ఇపుడు ఆజాబితాలో సూర్యకూడా చేరాడు. మ్యాచ్‌విజయంపై కెప్టెన్ మాట్లాడాడు. 180 పరుగుల లక్ష్యం ఛేదన పెద్ద కష్టం కాదని మొదటి ఆరేడుబంతులకు టైమ్ తీసుకున్నానని, తర్వాత తన సహజశైలిలో ఆడినట్లు చెప్పాడు.తొలి ఏడు పది ఓవర్లలో స్మార్ట్‌గా ఆడటమే ముఖ్యమన్నాడు. బిసిసిఐ తీసుకొచ్చిన ఇంపాక్ట్‌ప్లేయర్‌రూల్‌ప్రకారం ప్రత్యామ్నాయ ఆటగాడు బ్యాటింగ్, బౌలింగ్, పీల్డింగ్‌చేయగలడు. కానీ జట్టుకు కెప్టెన్‌గాఉండలేడు. రోహిత్‌ముంబయి ఇండియన్స్‌కు రెగ్యులర్ కెప్టెన్ అయినా ఇంపాక్ట్‌ప్లేయర్‌గా కోల్‌కత్తాపై ఆడటంతో ఈమ్యాచ్ సెకండాఫ్‌లోకూడా సూర్యకుమార్ కెప్టెన్‌గా ఉండాల్సి వచ్చింది. రెండు మ్యాచ్‌ల్లో ఓడిన ముంబయి తర్వాత రెండు విజయాలతో ట్రాక్‌లోకి వచ్చింది.

## ముంబయి ఇండియన్స్‌తో ఆరెంజ్ ఆర్మీ అమీతుమీ!

### నేడు ఉప్పల్‌లో 25వ ఐపిఎల్ మ్యాచ్

కోల్‌కత్తా: ఐపిఎల్ 2023 సీజన్‌లో రెండు విజయాలతో జోరుమీదున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆసక్తికరపోరుకు సిద్ధం అయింది. ఉప్పల్ స్టేడియంలోముంబయి ఇండియన్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. రెండు వరుస ఓటములతో టోర్నీని ప్రారంభించిన ఆరెంజ్ ఆర్మీ తర్వాత పంజాబ్‌కింగ్స్, కెకెఆర్‌జట్లను ఓడించింది. హ్యారీబ్రూక్ వంటివారు ఫామ్‌లోకి రావడంతో సన్‌రైజర్స్ పటిష్టం అయింది. ముంబై సైతం సన్‌రైజర్స్ తరహాలోనే తొలిరెండు మ్యాచ్‌లు ఓడి తర్వాత మ్యాచ్‌ల్లో వరుస విజయాలుతో జోరుమీద ఉంది. ఇరుజట్లమధ్య ఇపుడు హోరాహోరీపోరు అనివార్యం అవుతోంది. సన్‌రైజర్స్ జట్టులో ఆటగాళ్లంతా ఫామ్‌లోకి రావడం కలిసొచ్చే అంశం. చెత్తఫీల్డింగ్ ఫ్యాన్స్‌ను కలవరపరుస్తోంది. కెకెఆర్‌తో మ్యాచ్లఓ ఐదు క్యాచ్‌లను ఆటగాళ్ల వదిలేసారు.



స్టార్ ఓపెనర్ మయాంక్ అగర్వాల్ ఫామ్ కూడా జట్టును కలవరపెడుతోంది. నాలుగు ఇన్నింగ్స్‌లో ఆతడు 30 పరుగులుకూడా చేయలేదు. ఈక్రమంలోనే ఉప్పల్‌మ్యాచ్‌కు ఆతడిపై వేటుపడే అవకాశం ఉంది. 8.5 కోట్లభారీ ధరకు కొనుగోలుచేసిన మయాంక్ అగర్వాల్‌కు టీమ్‌మేనేజ్‌మెంట్ అండ ఉంది. హ్యారీబ్రూక్‌తరహాలోనే ఆతడికి మద్దతు ఇస్తుంది. పక్కనపెట్టాలనుకుంటే అభిషేక్‌శర్మ ఓపెనర్‌గా బరిలోకి వస్తాడు. అబ్దుల్‌సమద్ తుదిజట్టులోకి వస్తాడు. వాషింగ్టన్ సుందర్‌ను ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడతారు. హ్యారీబ్రూక్‌తోపాటు రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్ కూడాఫుల్‌జోష్‌లో ఉన్నారు. మయాంక్ తచ్‌లోకి వస్తే సన్‌రైజర్స్ బ్యాటింగ్‌కు తిరుగుండదు. బౌలింగ్‌లో మార్కో జాన్సెన్, భువనేశ్వర్‌కుమార్, మయాంక్ మార్కండే చెలరేగుతున్నారు. నటంరాజన్; ఉమ్రాన్‌మాలిక్ తమ మార్క్ చూపించుకోవాలి. ఇక జట్టుపరంగా మయాంక్ అగర్వాల్, హ్యారీబ్రూక్, రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్‌మార్‌క్రమ్, అభిషేక్‌శర్మ, హెన్రిచ్‌క్లాసెన్, మార్కోజాన్సెన్, మయాంక్ మార్కండే, భువ నేశ్వర్‌కుమార్; ఉమ్రాన్‌మాలిక్, టి నటరాజన్‌లు ఉంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అబ్దుల్‌సమద్, వాషింగ్టన్‌సుందర్‌లుంటారని అంచనా.

## 2జట్లలో ఇద్దరికి మ్యాచ్ ఫీజులో కోత

**ముంబయి:** ఐపిఎల్ సీజన్‌లో క్రమశిక్షణ తప్పిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ కెప్టెన్ నితీష్‌రాణా,ముంబయి ఇండియన్స్ స్పిన్నర్ హృతిక్ షూకెన్‌కు శిక్షపడింది. వాంఖడే వేదికగా ముంబయి, కోల్‌కత్తామధ్య జరిగినమ్యాచ్‌లో నితీష్‌రాణా వికెట్‌తీసిన హృతిక్ తొలుత నోరుజారాడు.దాంతో పెవిలియన్‌కు వెళుతున్న రాణా వెనక్కివచ్చి మరీ గొడవకు దిగాడు. ఇద్దరికి ముంబయి ఇండియన్స్ కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్, సీనియర్ స్పిన్నర్ పియూష్ చావ్లా సర్దిచెప్పిపంపించారు. రాణా, హృతిక్ దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీజట్టుకు ఆడుతున్నారు. నియమావళి ఉల్లంగించి స్టేడియంలో బూతులు తిట్టుకున్న నితీష్‌రాణా,హృతిక్‌షూకెన్‌కి మ్యాచ ఫీజులో కోతపడింది. తొలుత నోరుజారిన హృతిక్‌కు పదిశాతం కోతపడితే గొడవని పెద్దదిచేసిన నితీష్‌రాణా మ్యాచ్‌పీజులో 25%కోతప డింది. చివరకుఈమ్యాచ్‌లో ముంబయిఇండియన్స్ 5వికెట్లతేడాతో గెలిచింది.



## పాండ్యా చెత్తకెప్టెన్సీవల్లనే గుజరాత్ ఓటమి: సెహ్వాగ్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ మరో ఓటమికి హార్ధిక్ పాండ్యా చెత్తకెప్టెన్సీయే కారణమని మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్రసెహ్వాగ్ అన్నారు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ మూడు వికెట్లు తేడాతో ఓటమి పాలయింది. చివరి ఓవర్‌వరకూ ఉత్కంఠగా సాగిన ఈమ్యాచ్‌లో షిమ్రాన్ హెట్‌మెయిర్ విధ్వసకర బ్యాటింగ్‌తో రాయల్స్ గెలిచింది. ఓటమిపై స్పందించిన సెహ్వాగ్ హార్ధిక్ పాండ్యా బౌలింగ్ నిర్ణయాలు తప్పు అన్నాడు. కట్టడిగా బౌలింగ్‌చేసిన సీనియర్ బౌలర్, గత మ్యాచ్ విన్నర్ మోహిత్‌శర్మకు మరో ఓవర్ ఇవ్వకపోవడమే గుజరాత్ టైటాన్స్ విజయావకాశాలను దెబ్బతీసిందన్నాడు. మోహిత్‌శర్మకు మరో ఓవర్ ఇవ్వకప ఓవడం గుజరాత్ టైటాన్స్ ఓటమిని శాసించింది. పేసర్లకంటే స్పిన్నర్లు రాజస్థాన్ బ్యాటర్లను కట్టడిచేయగలరని గుజరాత్ టీమ్ నమ్మింది. మోహిత్‌శర్మకంటే స్పిన్నర్లు రషీద్‌ఖాన్, నూర్ అహ్మద్ వికెట్లు తీస్తారన్న అంచనాలు తప్పు అయ్యాయి. గుజరాత్ తనకు ఉన్న సీనియర్‌బౌలర్‌మోహిత్‌శర్మను నమ్మలేదని, రెండు ఓవర్లలో ఏడుపరుగులే ఇచ్చిన మోహిత్‌కు కనీసం మరో ఓవర్ అయినా ఇవ్వాలని, పైగా గతమ్యాచ్‌ల్లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా కూడా వచ్చిన అంశాన్ని సెహ్వాగ్ గుర్తుచేసాడు. రెండు ఓవర్లే ఇచ్చిన పాండ్యా మళ్లీ ఛాన్స్ ఇవ్వలేదని, నూర్ అహ్మద్‌ను ఇంపాక్ట్‌గా బరిలోకి దించి ఛాన్స్ ఇస్తే కీలక వికెట్‌తో బేక్‌త్రూ అందించాడని, కనీ మరో ఎండ్‌నుంచి పేసర్లు విపరీతంగాపరుగులు ఇచ్చారని అందువల్లనే గుజరాత్‌కు ఓటమితప్పలేదని సెహ్వాగ్ అన్నాడు. ఐదు మ్యాచ్‌ల్లో గుజరాత్ మూడు గెలిచి రెండు ఓడింది. ఈ రెండుమ్యాచ్‌ల్లోకూడా గుజరాత్ తనలక్ష్యాలు కాపాడుకోలేకపోయింది.

## పాయింట్ల పట్టికలో రాజస్థాన్ రాయల్స్ టాప్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌లో పాల్గొంటున్న పదిజట్ల బలాబలాలు మారుతున్నాయి. గెలుపు ఓటముల ఆధారంగా పాయింట్ల పట్టిక కూడా మారిపోతోంది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగినమ్యాచ్‌లోమూడు వికెట్ల తేడాతో గెలిచిన రాజస్థాన్ రాయల్స్ ఐపిఎల్ పాయింట్ల పట్టికలో టాప్ వన్‌స్థానంలో ఉంది. ఈమ్యాచ్‌లో ముందు బ్యాటింగ్‌చేసిన గుజరాత్ ఏడు వికెట్ల నష్టానికి 177 పరుగులుచేసింది. కెప్టెన్ సంజూశాంసన్ 32 బంతుల్లో 60 పరుగులు షిమ్రాన్ హెడ్‌మేయర్ 26 బంతుల్లో 56 పరుగులు చేయడంతో రాజస్థాన్ 19.2 ఓవర్లలో లక్ష్యంఛేఉదించింది. ఈసీజన్‌లో ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌లు ఆడిన రాజస్థాన్ నాలుగు విజయాలుసాధించింది. 8పాయింట్లతో జట్టుఐపిఎల్ పట్టికలో అగ్రస్థానంలో ఉంది. లక్నోసూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్‌కింగ్స్ జట్లు ఐదేసి మ్యాచ్‌లు ఆడి తలోమూడు విక్టరీలు సాధించాయి. ఈ 3జట్ల ఖాతాలో ఆరుచొప్పున పాయింట్లు ఉన్నప్పటికీ నెట్‌రన్‌రేట్ ఉన్న లక్నో రెండో ప్లేస్‌లోకి వచ్చింది.గుజరాత్‌మూడు, పంజాబ్ నాలుగోస్థానంలో నిలిచాయి. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్లఓ ఐదు వికెట్లు తేడాతో విజయం సాధించిన ముంబయి ఇండియనన్స ఒకస్థానం పెంచుకుని 8వ స్థానానికి చేరింది. సన్‌రైజర్స్ తొమ్మిదో స్థానంలో ఉంటే ఢిల్లీకేపిటల్స్ చివరిస్థానంలో ఉంది.ముంబయితో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కత్తా జట్టు బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్‌సెంచరీసాధించాడు. 51 బంతుల్లో 104 పరుగులుచేసిన అయ్యర్ ఆరెంజ్‌క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. శిఖర్‌ధవాన్ నాలుగు న్నింగ్స్‌లో 233పరుగులుచేయగా ఐదు ఇన్నింగ్స్‌లో 234 పరుగులుచేసిన అయ్యర్ అరెంజ్‌క్యాప్‌ను సాధించాడు. శుభమన్‌గిల్ 228 పరుగులతో మూడోస్థానంలో ఉంటే డేవిడ్ వార్నర్‌కూడా 228 పరుగులతో నాలుగోస్థానంలో ఉన్నాడు. విరాట్‌కోహ్లీ 214 పరుగులతో ఐదోస్థానంలో ఉన్నాడు.



## స్టార్టప్ కంపెనీల్లో కోకాకోలా పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** దేశంలోని స్టార్టప్ కంపెనీలు గత కొంత కాలంగా నిధుల కొరతతో సత మతమవుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ శీతలపానీ యాల దిగ్గజం కోకాకోలా ఫుడ్ డెలివరీ రంగంలోని స్టార్టప్ కంపెనీలో తొలిసారిగా పెట్టుబడులు పెట్టింది. ఫుడ్ డెలివరీ రంగంలో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ప్లాట్‌ఫామ్ థ్రైవ్‌లో మైనార్టీ వాటాను శీతలపానీ యాల దిగ్గజం కోకాకోలా కైవ సం చేసుకుంది. ఈ కంపెనీ దేశంలో మొదటి స్టార్టప్ ఇన్వెస్ట్‌మెంట్ కావడం విశేషం. ఇప్పటి వరకు మెక్ డొనాల్డ్స్ వంటి ఫ్లాంచైజ్‌లతో ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీ, ఉత్పత్తులను వినియోగ దారులకు చేర్చే వ్యూహంలో భారంగా ఆహారంతో జత చేయడాన్ని ముందుకు తెచ్చింది. కోకాకోలా సెప్టెం బరు 2021లో భారత దేశంలో తన గ్లోబల్ మీల్స్ ప్లాట్ ఫారమ్ 'కోక్ ఈజ్ కుకింగ్'ని కూడా ప్రారంభించింది. రెస్టా రెంట్ల నుంచి ఆహారంతో పాటు తన శీతలపానీయాలను కూడా ఆర్డర్ చేసేలా కస్టమర్లను ప్రోత్సహించడమే దీని లక్ష్యం. ఈ క్రమంలో జొమాటో, స్విగ్గీ వంటి దిగ్గజాలకు పోటీగా అదే రంగంలో న్న థ్రైవ్‌కు మద్దతు ఇచ్చి, వారి ఫుడ్ డెలివరీ ఛానెల్‌ద్వారా వినియోగదారులతో సన్నిహితంగా ఉండడానికి కంపెనీ ఇప్పుడు కొత్తపుష్‌ను రూపొందించడానికి సిద్ధంగా ఉంది. తాజాపెట్టుబడి ద్వారా కస్టమర్లు థ్రైవ్ యాప్‌లో ఆహారాన్ని ఆర్డర్‌చేసే సమయంలో కేవలంకోకాకోలా బ్రాండ్ కూల్ డ్రింక్స్ మాత్రమే కొనేందుకు వీలు ఉంటుంది. పైగా ప్యాకేజీ డీల్స్,మీల్ కాంబినేషన్లను కంపెనీడిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పరోక్షంగా రెస్టారెంట్లకు కోకాకోలాను దగ్గర చేస్తుంది.

## 29 నెలల కనిష్టానికి టోకు ద్రవ్యోల్బణం!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యో ల్బణం మార్చిలో 1.34 శాతానికి దిగివచ్చింది. ఇది 29 నెలల కనిష్టస్థాయి. ఇంధనం, తయారీ ఉత్పత్తుల ధరలు తగ్గడం ఇందుకు కారణం. వరుసగా పదోనెలా డబ్ల్యూపిఐ దిగిరావడం విశేషం. ఈ యేడాది ఫిబ్రవరిలో 3.85 శాతం గా, 2022 మార్చిలో 14.63 శాతంగా నమోదైంది. మార్చిలో ఆహార వస్తువులు మాత్రం మరింత ఖరీద య్యాయి. ఈ విభాగంలో ద్రవ్యోల్బణం 5.48 శాతంగా నమోదైంది. ఫిబ్రవరిలో ఇది 3.81 శాతంగా ఉంది. 'బేసిక్ మెటల్స్, వస్త్రాలు, ఆహారేతర వస్తువులు, ఖనిజా లు, రబ్బర్-ప్లాస్టిక్ ఉత్పత్తులు, ముడి పెట్రోలియం, సహజ వాయువు, పేపర్, పేపర్ ఉత్పత్తుల ధరలు తగ్గడం వల్ల మార్చిలో ద్రవ్యోల్బణం దిగొచ్చింది' అని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. గోధుమల ద్రవ్యోల్బణం 9.16 శాతం, పప్పు దినుసుల ద్రవ్యోల్బణం 3.03 శాతంగా నమోదైంది. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్యణ రేటు 8.96 శాతానికి, తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణ రేటు 0.77శాతానికి దిగివచ్చింది. కూరగాయల ద్రవ్యోల్బణ రేటు 2.22 శాతంగా, నూనె గింజల ద్రవ్యో ల్బణం 15.05శాతంగా నమోదైంది. మార్చిలో వినియోగ దారుల ధరల సూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం కూడా 5.66శాతం వద్ద 15 నెలల కనిష్టానికి చేరిన విషయం విదితమే. ఫిబ్రవరిలో ఇది 6.44 శాతంగా ఉంది. ప్రతి కూల వాతావరణ పరిస్థితులు ద్రవ్యోల్బణానికి రానున్న రోజుల్లో సవాల్ విసిరే అవకాశం ఉందని ఆర్‌బిఐ ఇటీవలి సమీక్షలో పేర్కొంది.

## ఇన్ఫోసిస్ షేర్ల పతనంతో ఎల్ఐసికి భారీ నష్టం..

ముంబై, ఏప్రిల్ 17: ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వ్యాపార, ఆర్థిక పరిస్థితులు ఎవ్వరూ ఊహించని స్థాయిలో దిగజారాయి. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ సిఇఒ సలీల్ పరేఖ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వ్యాపార వాతావరణంలో కంపెనీల విలీనా లు, అక్విజిషన్ల గురించి మాట్లా డారు. తమ దగ్గర మంచి డేటా కూడా ఉందని అన్నారు. బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న ఇన్ఫోసిస్ మంచి కొనుగోళ్ల కోసం అన్ని వేళలా చూడడంలో ఉందని, దీనికి సరైన వ్యాపార వాతావరణం ప్రస్తుతం ఉందంటూ పరేఖ్ అన్నారు. ప్రస్తుతం కంపెనీ బల మైన బ్యాలెన్స్ షీట్‌కలిగి ఉందని స్పష్టం చేశారు. వ్యూహాత్మ కంగా, సాంస్కృతికంగా కూడా సరిపోయే కంపెనీ లేదా ఎంటిటిని కనుగొంటే దానిని కొనుగోలు చేసే మార్గాన్ని పరిశీ లిస్తామంటూ వెల్లడిం చారు. ఇన్ఫోసిస్ సిఇఒ పరేఖ్ చేసిన ఈ వ్యాఖ్యలతో సోమ వారం మార్కెట్ల ప్రారంభం నుంచి షేర్లు భారీగా పతనమయ్యాయి. ప్రసుత్తం గందరగోళ ఆర్థిక అస్థిరతలు కొనసాగుతున్న వేళ చేసిన వ్యాఖ్యలు షేర్లపై ప్రతి కూలంగా ప్రభావితం చేశాయి. ఈ క్రమంలో అమ్మకాల విధ్వంసాన్ని సృష్టించిన ఇన్ఫోసిస్ స్టాక్ ఏకంగా 12శాతం వరకు క్షీణించింది. వేల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. అమెరికా లో బలహీనమైన స్థూల ఆర్థిక వాతావరణం, ప్రపంచ అస్థిరత విలీనాలు కొనుగోళ్లకు లాభదాయకమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయా అనే ప్రశ్నకు పరేఖ్ బదులి స్తూ పై కామెంట్స్ చేశారు. దీనికి ముందు గతవారాంతం లో ఇన్ఫోసిస్ నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. అయితే ఊహించిన దానికంటే తక్కువ లాభాలను నివేదించడంతో మార్కెట్ వర్గాలు నిరాశకు గురయ్యాయి.

అనేక మంది పాలసీదారుల నుంచి సేకరించిన సొమ్మును ఎల్ఐసి పెట్టుబడుల రూపంలో పెడుతుందని మనందరికీ తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వ యాజమాన్యంలోని దిగ్గజ ఇన్సూరెన్స్ సంస్థ ఎల్ఐసి భారీ నష్టాలను చవిచూసింది. సోమవారం మార్కెట్లలో ఐటి షేర్ల పతనం కల్లోలాన్ని నిం పింది.ఈ సెగ సామాన్య రిటైల్ ఇన్వెస్టర్లకు మాత్రమే కాకుం డా, అతిపెద్ద పెట్టుబడిదారైన ఎల్ఐసిని కూడా తాకింది. టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కంపెనీ షేర్లు మార్కెట్లో దాదాపు 12 శాతం మేర పతనం కావడంతో వేల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. ఈ క్రమంలో ట్రేడింగ్ ప్రారంభమైన కొన్ని సెకన్ల లోనే ఎల్ఐసి భారీ నష్టాన్ని చవిచూసింది. అందుబాటులో ఉన్న సమాచారంప్రకారం డిసెంబర్ త్రైమాసికం చివరి నాటికి ఎల్ఐసి ఇన్ఫోసిస్ సంస్థలో 7.71 శాతం వాటా అంటే 28,13,85,267 షేర్లను కలిగి ఉంది. గురువారం మార్కె ట్లు ముగిసే సమయానికి వీటి విలువ రూ.39,073 కోట్లు గా ఉంది. అయితే ఇన్ఫోసిస్ షేరు 10శాతం మేర పతనం కారణంగా సెకన్లలోనే రూ.3,907కోట్ల సంపద ఆవిరైంది. ఇన్ఫోసిస్ షేర్ల పతనం కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుటుంబంపై కూడా భారీగానే పడింది. కంపెనీలో ఆయన కుమారుడు రోహన్ మూర్తి వాటా రూ.8,444.47 కోట్లుగా ఉంది. అలాగే సంస్థలో కుమార్తె అక్షతా మూర్తికి రూ.5,409.58 కోట్ల పెట్టుబడులున్నాయి. ఇక సుధా మూర్తికి కంపెనీలో రూ.4,797.69 కోట్ల విలువైన వాటాలున్నాయి.




# కీబో కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు




KXCHANGE

కీబో క్రిప్టో మైనింగ్ 15 ఏప్రిల్ 2023 తో ముగిసింది. ఇందుకు సహకరించిన కీబో కుటుంబ సభ్యులు అందరికీ కీబో యాజమాన్యం తరపున ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

ఇప్పటి వరకు మైనింగ్ అయిన కీబో కాయిన్స్ అన్నిటినీ ఎక్స్చేంజ్ స్టేక్డ్‌లోకి పంపిస్తున్నామని తెలియజేస్తున్నాము. ప్రతి సంవత్సరం తద అనుకూలతను బట్టి ప్రతి సంవత్సరం మీకు సెలబుల్ కాయిన్స్‌గా విడుదల అవుతాయి. దానికి ముందుగా కంపెనీ వారు నియమించిన విధంగా ప్రతి ఒక్కరూ KYC పూర్తి చేసుకోవలసి ఉంటుంది. ఇప్పుడు K ఎక్స్చేంజ్‌తో పాటు ఇతర PANCAKE SWAP మరియు COIN BRAIN డిసెంట్రలైజ్ ఎక్స్చేంజ్‌లలో కూడా ట్రేడ్ అవుతుంది. డైరెక్ట్ కాయిన్స్ అక్కడ కూడా మీరు కొనుక్కోవచ్చు.అందులో ట్రేడ్ కూడా చేసుకోవచ్చు. K ఎక్స్చేంజ్‌లో కాయిన్ కొన్న వారికి మాత్రం 20% కాయిన్స్ అదనంగా లభిస్తాయి. ఈ ఆఫర్ కేవలం ఏప్రిల్ 21 నుండి ఏప్రిల్ 27, 2023 వరకు మాత్రమే షరతులు వర్తిస్తాయి.ఇప్పటి వరకు సహకరించిన కీబో కుటుంబ సభ్యులు అందరికీ కీబో యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

– మీ కీబో యాజమాన్యం



**Desclaimer :** Crypto Products and NFT's are unregulated and can be highly risky.
There may be no regulatory resource for any loss from such transactions.

Publisher is not Responsible for Advertisement Content


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.